www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

గురువారం 09-01-2025

సంపుటి : 01 | సంచిక : 248 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




## మద్యం ధరల పెంపుపై విశ్రాంత హైకోర్టు జడ్జితో కమిటీ

కమిటీ నివేదిక వచ్చిన తర్వాతే మద్యం ధరల పెంపుపై నిర్ణయం: మంత్రి జూపల్లి కృష్ణారావు



2

## తెలంగాణకు బీర్ల సరఫరా నిలిపివేత

- ఎక్సైజ్‌శాఖ కమిషనర్‌కు లేఖ అందించిన యూనైటెడ్ బ్రూవరీస్
- ఐదేళ్లుగా ధరలు పెంచకపోవడంతో భారీగా నష్టాలు
- ధరలు పెంచాలని పలు మార్లు కోరినప్పటికీ ప్రభుత్వం స్పందింలేదన్న యూబీఎల్
- ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం

2

## ఐనవోలు మల్లన్న బ్రహ్మోత్సవాలకు రావాలి

- సీఎం రేవంత్‌ను ఆహ్వానించిన దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ
- ఆహ్వాన పత్రిక అందజేత.. సీఎంకు వేదాశీర్వచనం చేసిన అర్చకులు
- ఆలయ చరిత్రను వివరించిన ఆలయ సిబ్బంది
- జాతరను విజయవంతంచేయాలి
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలిః మంత్రి సురేఖ
- జాతర ఏర్పాట్లను ఏర్పాట్లను మంత్రికి వివరించిన ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వరరావు

2






వైకుంఠ ద్వార దర్శనం

# టోకెన్ల జారీలో విషాదం

## ఆరుగురు భక్తులు మృతి

- ఊహించని రీతిలో భక్తులు రావడంతో తీవ్ర తోపులాట
- మృతిచెందిన వారిలో ముగ్గురు మహిళలున్నట్లు గుర్తింపు
- ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి.. సహాయక చర్యలపై ఆరా..
- ప్రభుత్వం అండగా ఉంటుందిః నారా లోకేష్
- ప్రాణాలు కోల్పోవడం విచారకరంః వైఎస్ జగన్


**విశ్వంభర, తిరుపతి:** వైకుంఠ ద్వార సర్వదర్శనం టోకెన్ల జారీ నేపథ్యంలో తిరుపతిలో అపశ్రుతి చోటు చేసుకుంది. టోకెన్ల కోసం ఊహించని రీతిలో భక్తులు రావడంతో తీవ్ర తోపులాట జరిగింది. ఈ ఘటనలో ఆరుగురు భక్తులు మృతి చెందారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఘటనలో మరికొంతమంది అస్వస్థతకు గురికావడంతో రుయా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. రుయా ఆస్పత్రికి కలెక్టర్ వెంకటేశ్వర్, టీటీడీ ఈవో శ్యామలరావు చేరుకొని వైద్య సేవలను పర్యవేక్షిస్తున్నారు.

మిగతా2లో...

## చంద్రబాబు లక్ష్యాలకు అండగా ఉంటాం

### రాష్ట్రానికి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నాం

- ఏపీతో భుజం భుజం కలిపి నడుస్తాం
- ఈ ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయి
- రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తాం
- విశాఖ ఏయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రధాని మోడీ వ్యాఖ్యలు
- ఏపీలో రూ.2.08లక్షల కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనచేసిన ప్రధాని



**విశ్వంభర, విశాఖపట్నం:** ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుకున్న లక్ష్యాలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భరోసా ఇచ్చారు. ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా విశాఖ ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తామని మోడీ హామీ ఇచ్చారు. ''ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు.

మిగతా2లో...

## గ్రూప్-3 ప్రిలిమినరీ కీ విడుదల

- ఈనెల 12వ అభ్యంతరాల స్వీకరణ
- ఆధారాల కాపీలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయాలి
- ఈ-మెయిల్, వ్యక్తిగతంగా వెళ్లి సమర్పించడాన్ని అనుమతించబోం
- మే 1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు..
- టీజీపీఎస్సీ వెల్లడి
- షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పనిచేస్తున్నాంః బుర్రా వెంకటేశం



2



## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలతో ముందుకెళ్తోంది
- స్వయం సహాయక సంఘాల ద్వారా 1000 మెగావాట్ల ఉత్పత్తి
- త్వరలో టెండర్లు ఖరారు చేస్తాం
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

2

## 1,045 మంది ఖైదీలకు ఉచిత న్యాయసలహా సేవలు



- చట్ట ప్రకారమే అల్లు అర్జున్‌ను విడుదల చేశాం
- తెలంగాణ జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా
- జైళ్లశాఖ వార్షిక నివేదిక విడుదల

2

## కేటీఆర్ వెంట న్యాయవాదిని తీసుకెళ్లొచ్చు

### అనుమతించిన హైకోర్టు

- ఆడియో, వీడియో రికార్డుకు హైకోర్టు నిరాకరణ
- లంచ్ మోషన్ పిటిషన్‌పై రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం విచారణ
- జస్టిస్ కె.లక్ష్మణ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ
- కేటీఆర్ వెంట విచారణకు హాజరుకానున్న న్యాయవాది రామచంద్రరావు



**విశ్వంభర, హైదరాబాద్:** ఏసీబీ విచారణకు మాజీ మంత్రి కేటీఆర్ వెంట న్యాయవాదిని తీసుకెళ్లేందుకు తెలంగాణ హైకోర్టు అనుమతించింది. విచారణ ఆడియో, వీడియో రికార్డు చేసేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఏసీబీ విచారణకు వెళ్లే సమయంలో తన వెంట న్యాయవాదిని అనుమతించేలా ఆదేశాలు ఇవ్వాలంటూ కేటీఆర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టు విచారణ చేపట్టింది.

మిగతా2లో...

మరిన్ని తాజా వార్తల కోసం **స్కాన్** చేయండి



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
| --- | --- |
| ₹ 114 | ₹ 136 |
| స్కిన్ | స్కిన్ లెస్ |
| ₹ 197 | ₹ 224 |



## తెలుగు రాష్ట్రాల్లో పాలన తెలుగులోనే జరగాలి

### ఉత్తర్వులు మాతృభాషలోనే ఉండాలి

- తెలుగులో మాట్లాడని వారు.. తెలుగు నాయకుడు కాదు
- అమ్మ భాషను మరిస్తే అమ్మను మరిచినట్టే
- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



**రాజానగరం:** తెలుగు రాష్ట్రాల్లో పాలన తెలుగులోనే జరగాలని.. ఉత్తర్వులు మాతృభాషలోనే ఉండాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలోని గోదావరి గ్లోబల్ విశ్వవిద్యాలయం (జీజీయూ) ప్రాంగణంలో జరుగుతున్న ప్రపంచ తెలుగు మహాసభల్లో ఆయన మాట్లాడారు. అమ్మ భాషను మరిస్తే అమ్మను మరిచినట్టేనన్నారు. తెలుగులో మాట్లాడని వారు.. తెలుగు నాయకుడు కాదన్నారు. మాతృభాషలో మాట్లాడని వారికి ఓటు వేయొద్దని సూచించారు. ''రాష్ట్రం బయట వున్న వారంతా తెలుగు బాగా మాట్లాడుతున్నారు. ఇతర రాష్ట్రాల

మిగతా2లో...

## ఇది పాలన కాదు.. మహిళలపై వ్యవస్థీకృత క్రూరత్వం

- తెలంగాణ మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా లబ్ధి పొందలేదు
- సాధికారత కల్పించడానికి బదులుగా వారిపై దాడుల చేశారు
- ఏఐసీసీ ఫేక్ న్యూస్ పెడ్లర్లతో నిండిపోయింది
- కేంద్ర మంత్రి బండి సంజయ్



2

# చంద్రబాబు లక్ష్యాలకు అండగా ఉంటాం

**మొదటిపేజీ తరువాయి**

మీ ఆశీర్వాదంతో 60 ఏళ్ల తర్వాత తొలిసారి మేం మూడోసారి అధికారంలోకి వచ్చాం. రాష్ట్రానికి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నాం. 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రాష్ట్రంతో భుజం భుజం కలిపి నడుస్తాం. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయి. ఐటీ, టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కేంద్రం కానుంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయి. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మా లక్ష్యం. దేశంలో 2 గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. దానిలో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుంది''. ''నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేశాం. కేవలం 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వేస్టేషన్లు ఆధునికీకరణ చేపట్టాం'' అని ప్రధాని వివరించారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అనిత, టీజీ భరత్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రూప్-3 ప్రిలిమినరీ కీ విడుదల

**విశ్వంభర, హైదరాబాద్:** రాష్ట్రంలో 1,365 ఉద్యోగ ఖాళీలకు నిర్వహించిన గ్రూప్ -3 పరీక్ష ప్రిలిమినరీ కీని టీజీపీఎస్సీ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం మూడు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 5.36లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. గ్రూప్ 3 ప్రిలిమినరీ కీపై జనవరి 12 సాయంత్రం 5గంటల వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. ఇంగ్లిష్‌లోనే అభ్యంతరాలను తెలపాలని, అభ్యర్థులు లేవనెత్తిన అంశాలకు సంబంధించిన ఆధారాల కాపీలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయాలని సూచించారు. ఈ-మెయిల్, వ్యక్తిగతంగా వెళ్లి సమర్పించడాన్ని ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టంచేశారు.

**మే 1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు..**

మే 1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. మార్చి 31లోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొంది. ఖాళీల ప్రకారం నోటిఫికేషన్ల జారీపై ఏప్రిల్‌లో కసరత్తు చేస్తామని తెలిపింది. కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి 6-8 నెలల్లో భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని కమిషన్ ప్రకటించింది.

**షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పనిచేస్తున్నాం: బుర్రా వెంకటేశం**

షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పనిచేస్తున్నామని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఈనెల 11, 12 తేదీల్లో బెంగళూరులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సదస్సు ఉంటుందని, ఉద్యోగ పరీక్షల విధానాలపై సదస్సులో చర్చించనున్నట్టు చెప్పారు.

# 1,045 మంది ఖైదీలకు ఉచిత న్యాయసలహా సేవలు

**విశ్వంభర, హైదరాబాద్:** గతేడాది 41,138 మంది ఖైదీలు జైలులో ఉన్నారని తెలంగాణ జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా అన్నారు. జైళ్ల శాఖ వార్షిక నివేదికను ఆమె విడుదల చేశారు. హత్య కేసుల్లో 2,754 మంది శిక్ష అనుభవిస్తున్నారని చెప్పారు. 1,045 మంది ఖైదీలకు ఉచిత న్యాయ సలహా సేవలు అందించినట్లు చెప్పారు. పోక్సో కేసుల్లో 3,655 మంది పురుషులు, 94 మంది మహిళలు జైళ్లలో ఉన్నట్లు పేర్కొన్నారు. నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్(ఎన్‌డీపీఎస్) కేసుల్లో 5,999 మంది పురుషులు, 312 మంది మహిళలు జైళ్లలో ఉన్నారని వివరించారు.

**చట్ట ప్రకారమే అల్లు అర్జున్‌ను విడుదల చేశాం**

''2024లో కోర్టు విచారణలో 30,153 కేసులున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 483 మందిని జైలు నుంచి విడుదల చేశాం. 303 మందికి పెరోల్ ఇచ్చాం. ఈ-ములాఖత్ ద్వారా ఖైదీల కుటుంబ సభ్యులతో వీడియో కాల్ మాట్లాడే అవకాశం కల్పించాం. 2,650 మంది ఖైదీలకు నైపుణ్య శిక్షణ ఇప్పిచ్చాం. 12,650 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాం. సినీనటుడు అల్లు అర్జున్విడుదల విషయంలో జైళ్ల శాఖలో ఎలాంటి లోపం లేదు. చట్ట ప్రకారమే ఆయన్ను విడుదల చేశాం'' అని డీజీ సౌమ్యా మిశ్రా అన్నారు.

# తెలంగాణకు బీర్ల సరఫరా నిలిపివేత

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణకు ఏడు రకాల బీర్ల సరఫరా నిలిచిపోనుంది. ఐదేళ్లుగా ధరలు పెంచకపోవడంతో భారీగా నష్టాలు వస్తున్నాయని పేర్కొంటూ యూనైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ (యూబీఎల్) ఈమేరకు నిర్ణయం తీసుకుంది. యూబీఎల్ ప్రతినిధులు బుధవారం ఎక్సైజ్‌శాఖ కమిషనర్‌ను కలిసి.. తెలంగాణకు పూర్తిగా బీర్ల సరఫరా నిలిపివేస్తున్నట్టు లేఖ అందజేశారు. ధరలు పెంచాలని పలు మార్లు కోరినప్పటికీ ప్రభుత్వం స్పందించలేదని, దీంతో తమకు భారీగా నష్టాలు వస్తున్నాయని లేఖలో పేర్కొన్నారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు.

# కేటీఆర్ వెంట న్యాయవాదిని తీసుకెళ్లొచ్చు

**మొదటిపేజీ తరువాయి**

విచారణకు వెళ్లే సమయంలో న్యాయవాదిని అనుమతిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను కేటీఆర్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. న్యాయవాది రామచంద్రరావు కేటీఆర్ వెంట విచారణకు హాజరవుతారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. కేటీఆర్ విచారణను ఆడియో, వీడియో రికార్డు చేయాలని న్యాయవాది కోరగా.. అందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. న్యాయవాది లైబ్రరీలో కూర్చుంటే కేటీఆర్ విచారణ కనిపిస్తుందని ఈ సందర్భంగా ఏఏజీ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. న్యాయవాదితో కలిసి గురువారం ఏసీబీ విచారణకు వెళ్లాలని న్యాయస్థానం కేటీఆర్‌కు సూచించింది. గురువారం విచారణ తర్వాత ఏవైనా అనుమానాలుంటే మళ్లీ న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చని హైకోర్టు తెలిపింది. ఏసీబీ విచారణకు కేటీఆర్‌తో పాటు వెళ్లేందుకు ముగ్గురు న్యాయవాదుల పేర్లను సూచించాలని.. అందులో ఒకరికి అనుమతిస్తామని హైకోర్టు పేర్కొంది. దర్యాప్తు అధికారి, కేటీఆర్ ఓ గదిలో ఉంటే.. వాళ్లిద్దరూ కనిపించేంత దూరంలో న్యాయవాది ఉండేలా అనుమతి ఇస్తామని హైకోర్టు తెలిపింది. ఈ మేరకు ఏసీబీ కార్యాలయంలో ఏర్పాట్లు ఉన్నాయో లేవో తెలుసుకొని చెప్పాలని అదనపు అడ్వొకేట్ జనరల్‌ను ఆదేశించింది. ఎంపీ అవినాష్ రెడ్డి సీబీఐ విచారణను ఎదుర్కొనే సమయంలో న్యాయవాదిని అనుమతిస్తూ ఇదే హైకోర్టు సైతం తీర్పు ఇచ్చిందని జస్టిస్ కె. లక్ష్మణ్ అన్నారు. న్యాయవాదిని అనుమతించొద్దని ఏసీబీ తరఫున వాదించిన అదనపు అడ్వకేట్ జనరల్ తేరా రజినీకాంత్ రెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు. న్యాయవాదిని అనుమతిస్తే అభ్యంతరమెందుకని.. విచారణ గదిలోకి న్యాయవాది వెళ్లడం లేదు కదా అని హైకోర్టు వ్యాఖ్యానించింది. కేటీఆర్, దర్యాప్తు అధికారి ఓ గదిలో ఉంటే... వాళ్లిద్దరూ కనిపించేలా మరో గదిలో న్యాయవాది కూర్చుంటారని హైకోర్టు తెలిపింది. ఏసీబీ కార్యాలయంలో తగిన ఏర్పాట్లు ఉన్నాయా లేవా అని ఏఏజీని ప్రశ్నించగా.. వివరాలు సేకరించి చెబుతానని ఏఏజీ సమాధానమిచ్చారు. విచారణకు సంబంధించి ఏసీబీ కార్యాలయంలో ఏర్పాట్లపై సమాచారం తెలుసుకున్న తర్వాత జస్టిస్ కె.లక్ష్మణ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

**విశ్వంభర, హైదరాబాద్:**



మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాలతో ముందుకెళ్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా సోలార్ పవర్ ప్లాంట్లు నెలకొల్పి వేయి మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే ఇంధన శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖల మధ్య పరస్పర ఒప్పందం ఖరారయ్యిందని తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం ప్రజాభవన్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్, ట్రాన్స్కో సీఎండి కృష్ణ భాస్కర్ తదితరులతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, కొండ సురేఖలు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సోలార్ ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియపై ప్రగతిని సమీక్షించారు. ఐదు సంవత్సరాల వ్యవధిలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించిందని, ఈ దిశగా మహిళలకు పెద్ద ఎత్తున వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని గుర్తు చేశారు. ఈ ఆర్థిక చేయూతను మహిళా సంఘాలు సద్వినియోగం చేసుకుంటూ సమర్థవంతమైన వ్యాపార లావాదేవీలతో ఆర్థిక పరిపుష్టి సాధించేలా అధికారులు తోడ్పాటును అందించాలని సూచించారు.

మహిళా సంఘాలు సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు కోసం వారికి అందుబాటులో ఉన్న స్థలాన్ని, ప్రభుత్వ భూములను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు కోసం బ్యాంకుల ద్వారా మహిళా సంఘాలకు ఆర్థిక సహాయం ఇప్పించేలా చొరవ చూపాలన్నారు. మహిళా సంఘాల భూముల్లో ప్లాంట్ల ఏర్పాటుకు విద్యుత్ శాఖ రెడ్ కో ద్వారా టెండర్లు ఆహ్వానించిందని, త్వరలోనే వాటిని ఖరారు చేస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ నేపథ్యంలో ఆసక్తి, అర్హత కలిగిన మహిళా సంఘాలను గుర్తించి, భూసేకరణ, బ్యాంకుల నుంచి ఆర్థిక సాయం అందించే ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు. సోలార్ ప్లాంట్ల ద్వారా ఒక మెగావాటు విద్యుత్ ఉత్పత్తికి నాలుగు ఎకరాల స్థలం అవసరం అవుతుందని, ఈ లెక్కన ప్రతి జిల్లాలో 150 ఎకరాలకు తగ్గకుండా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు నాలుగు వేల ఎకరాలు సేకరించాల్సి ఉంటుందని అన్నారు. దేవాదాయ, ఇరిగేషన్ శాఖల పరిధిలోని భూములను గుర్తించాలని, ఆర్.ఓ.ఎఫ్.ఆర్ కింద గిరిజనులకు అందించిన భూములను సైతం అభివృద్ధి చేసుకునేందుకు వెసులుబాటు లభించిందని అన్నారు. గిరిజనులకు అందించిన భూముల్లో సోలార్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తే ఎవరికి ఇబ్బంది ఉండదని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు.

తద్వారా సోలార్ విద్యుత్తు అందుబాటులోకి వస్తే అటవీ ప్రాంతాల్లోని రైతులు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పెద్ద ఎత్తున పంటలు సాగు చేసుకునే అవకాశం ఏర్పడుతుందని, గిరిజనులు ఆత్మగౌరవంతో బతికే అవకాశం కల్పించినట్లవుతుందని అన్నారు.

ప్రధానమంత్రి పీ.ఎం కుసుమ్ పథకంలో భాగంగా రైతులు రెండు మెగావాట్ల వరకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉన్నందున, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తెలంగాణ రెడ్ కో పోర్టల్ ద్వారా రైతులు సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ దిశగా రైతులను ప్రోత్సహిస్తే తక్కువ ధరకు విద్యుత్తు అందుబాటులోకి రావడమే కాకుండా కాలుష్య రహిత విద్యుత్ ఉత్పత్తికి ఆస్కారం ఉంటుందన్నారు.

అలాగే, ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు నాలుగు నుంచి ఐదు ఎకరాలు భూమి అవసరం అవుతుందని, ఈ మేరకు మినీ ఇండస్ట్రియల్ ఏరియాల ఏర్పాటు కోసం స్థల సేకరణపై దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం కలెక్టర్లకు సూచించారు. దీని ద్వారా స్వయం సహాయక సంఘాల మహిళలు వ్యాపారం చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. అటవీ హక్కుల ద్వారా లభించిన భూముల్లో అవకాడో వంటి పంటలు సాగు చేస్తే అటవీ సంపద పెరగడంతో పాటు గిరిజనులు ఆర్థికంగా బలోపేతం అవుతారని అన్నారు. రాష్ట్రంలో 6.67 లక్షల ఎకరాలను ఇప్పటివరకు ప్రభుత్వం గిరిజనులకు పంపిణీ చేయగా, ఆ భూముల్లో లాభసాటి పంటల సాగు జరిగేలా ఉపాధి హామీ, గిరిజన శాఖ, స్వయం సహాయక సంఘాల ద్వారా వచ్చే పథకాలు అన్నిటిని సమన్వయం చేసుకొని సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గిరిజనులకు ఆదాయం తక్కువగా ఉంటుందని, భూమి లభ్యత ఎక్కువగా ఉంటుందని మంత్రి సీతక్క అన్నారు. ఈ నేపథ్యంలో అచ్చంపేట నుంచి ఆదిలాబాద్ వరకు గోదావరి పరీవాహక ప్రాంతంలోని భూములపై అధికారులు దృష్టిపెడితే గిరిజనులకు ప్రయోజనం జరుగుతుందని సూచించారు.

# ఐనవోలు మల్లన్న బ్రహ్మోత్సవాలకు రావాలి

**విశ్వంభర, హైదరాబాద్:**



జనవరి 13 నుంచి జరిగే ఐనవోలు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హైదరాబాద్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి, దేవాదాయశాఖ తరఫున ఆహ్వానపత్రికను అందించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో, సిబ్బంది స్వామి వారి తీర్థప్రసాదాలను అందించి, శేష వస్త్రాలతో సత్కరించగా, ఆలయ అర్చకులు సీఎం రేవంత్ రెడ్డికి వేదాశీర్వచనం అందించారు. జానపదుల జాతరగా ఖ్యాతికెక్కిన ఐనవోలు మల్లన్న బ్రహ్మోత్సవాల వైభవాన్ని, దేవాలయ చారిత్రక నేపథ్యాన్ని, ఆలయ ప్రాశస్త్యాన్ని ఆలయ సిబ్బంది, అర్చకులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు. అంతకుముందు వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు, అర్చకులు హైదరాబాద్ లోని జూబ్లిహిల్స్ లో మంత్రి కొండా సురేఖ ని వారి నివాసంలో కలిసి మల్లన్న బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఆలయ సిబ్బంది మంత్రి కి మల్లికార్జున స్వామి వారి తీర్థప్రసాదాలను అందించి, శాలువాతో సత్కరించారు. అర్చకులు వేదాశీర్వచనం అందించారు. అనంతరం జాతర ఏర్పాట్లపై ఆలయ ఈవో మంత్రి సురేఖ కి వివరించారు. జనవరి 13 నుంచి ఉగాది పర్వదినం వరకు వైభవోపేతంగా నిర్వహించే మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలకు దేవాదాయ, పోలీస్, విద్యుత్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, అగ్నిమాపక, ఆర్టీసి తదితర శాఖలు చేపడుతున్న పనుల వివరాలను మంత్రి కి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ జాతరను విజయవంతం చేయాలని సూచించారు. భక్తులకు సౌకర్యాల కల్పనలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఈవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో కిరణ్ కుమార్, ప్రధానార్చకులు రవీందర్ శర్మ, అర్చకులు నరేష్ శర్మ, భాను ప్రసాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


# వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీలో విషాదం

**మొదటిపేజీ తరువాయి**

తిరుపతిలోని శ్రీనివాసం, సత్యనారాయణపురం బైరాగిపట్టెడ రామానాయుడు స్కూల్ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాల్లో భక్తుల మధ్య తోపులాట జరిగింది. గురువారం ఉదయం 5 గంటల నుంచి తిరుపతిలోని తొమ్మిది కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 94 కౌంటర్ల ద్వారా వైకుంఠ ద్వార దర్శనం టోకెన్లు జారీ చేయాలని టీటీడీ నిర్ణయించింది. అయితే, టోకెన్ల కోసం బుధవారం సాయంత్రమే భక్తులు భారీగా తరలివచ్చారు. తోపులాట జరిగిన ప్రాంతాలకు విజిలెన్స్, అదనపు పోలీసు బలగాలు భారీగా చేరుకున్నాయి. మరోవైపు, ఘటనా స్థలం వద్ద పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు నగర పాలక కమిషనర్ తెలిపారు.

**తొక్కిసలాటకు కారణమిదే..**

టోకెన్ల కోసం వచ్చిన భక్తులు రోడ్లపై గుమిగూడకుండా బైరాగిపట్టెడ వద్ద ఉన్న పద్మావతి పార్కులో ఉంచారు. అయితే, టోకెన్ల జారీ కేంద్రంలో సిబ్బంది ఒకరు అస్వస్థతగురి కావడంతో అతన్ని ఆసుపత్రికి తరలించేందుకు క్యూలైన్ తెరిచారు. టోకెన్ల జారీ చేసేందుకు క్యూలైన్ ఓపెన్ చేశారని భావించిన భక్తులు ఒక్కసారిగా దూసుకొచ్చారు. ఈక్రమంలోనే తొక్కిసలాట జరిగిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. క్యూలైన్ల వద్ద సరైన భద్రత ఏర్పాటు చేయలేదని మరి కొందరు ఆరోపిస్తున్నారు. టోకెన్ల కోసం ఎంత మంది భక్తులు వచ్చారు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై స్థానిక సిబ్బంది ఉన్నతాధికారులకు సమాచారం అందించలేదని తెలుస్తోంది. ఈ నెల 10, 11, 12 తేదీల్లో వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి



మొదటి మూడు రోజులకు 1.20 లక్షల టోకెన్లను గురువారం ఉదయం జారీ చేయాల్సి ఉంది. మిగిలిన రోజులకు సంబంధించి ఆయా తేదీల్లో తిరుపతిలోని విష్ణునివాసం, శ్రీనివాసం, భూదేవి కాంప్లెక్స్‌లలో ఇవ్వనున్నట్టు తితిదే తెలిపింది. అయితే, భక్తుల రద్దీ కారణంగా ఇవాళ రాత్రి నుంచే టోకెన్లు జారీ చేస్తున్నట్టు ఈవో శ్యామలరావు తెలిపారు.

**తిరుపతి ఘటనపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి.. సహాయక చర్యలపై ఆరా..**

వైకుంఠ ద్వార సర్వదర్శనం టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో జరిగిన తొక్కిసలాటలో భక్తులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటన తనను ఎంతో కలచివేసిందన్నారు. అస్వస్థతకు గురైన బాధితులకు అందుతున్న వైద్య చికిత్సపై అధికారులతో సీఎం మాట్లాడారు. జిల్లా కలెక్టర్, తితిదే అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఉన్నతాధికారులు ఘటనా స్థలానికి వెళ్లి సహాయక చర్యలు పర్యవేక్షించాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

**ప్రభుత్వం అండగా ఉంటుంది: నారా లోకేష్**

తిరుపతి తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర మంత్రి నారా లోకేష్ స్పందించారు. నలుగురు భక్తులు మృతి చెందడం తీవ్ర మనోవేదనకు గురిచేసిందన్నారు. ఇటువంటి అవాంఛనీయ ఘటనలకు తావీయకుండా టీటీడీ మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. మృతి చెందిన భక్తుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి నారా లోకేష్ భరోసా ఇచ్చారు.

**ప్రాణాలు కోల్పోవడం విచారకరం: వైఎస్ జగన్**

తొక్కిసలాటలో భక్తులు మరణించడంపై మాజీ సీఎం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. గాయపడ్డవారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వైకుంఠ ఏకాదశి దర్శనం కోసం వచ్చిన భక్తులు ఇలా ప్రాణాలు కోల్పోవడం అత్యంత విచారకరమన్నారు. తక్షణం అక్కడ పరిస్థితులను చక్కదిద్దడానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నవారు కోలుకోవాలని ఆకాంక్షించారు.

# తెలుగు రాష్ట్రాల్లో పాలన తెలుగులోనే జరగాలి

**మొదటిపేజీ తరువాయి**

నుంచి వచ్చిన వాళ్లూ నేర్చుకుంటున్నారు. కానీ.. తెలుగు రాష్ట్రాల్లో కొందరు తెలుగు వారు అమ్మ భాష మాట్లాడటం లేదు. న్యాయస్థానాల్లో మాతృభాష వాడకం పెరగాలి. సినిమాల్లో మాటలు, పాటల్లో తెలుగుదనం ఉండాలి. తెలుగు కోసం పత్రికలు, ప్రసార మాధ్యమాలు కృషి చేస్తున్నాయి. ఎన్టీఆర్, నార్ల వెంకటేశ్వరరావు, రామోజీరావు భాషాభివృద్ధికి ఎంతో కృషి చేశారు. మన భాషను ఎవరో కాకుండా మనమే కాపాడుకోవాలి. భాషను ప్రేమించు.. ప్రోత్సహించు.. ఇతరులతో పలికించు నినాదంతో ముందుకెళ్లాలి'' అని వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు.

**ఎల్‌కేజీ, యూకేజీ మూసివేయాలి: గరికపాటి**

పాఠశాలల్లో ఎల్‌కేజీ, యూకేజీ వ్యవస్థలను మూసివేయాలని ప్రముఖ ప్రవచన కర్త గరికపాటి నరసింహారావు అన్నారు. ఒకటి నుంచి ఐదో తరగతి వరకు తెలుగు మాధ్యమమే ఉండాలని చెప్పారు. డిగ్రీ వరకు ప్రథమ భాషగా తెలుగు ఉండాలన్నారు. రెండు నెలల క్రితం సీఎం చంద్రబాబు ఫోన్ చేసి అధికార భాషా సంఘం అధ్యక్ష పదవి స్వీకరించాలని కోరారని గరికపాటి తెలిపారు. వ్యవస్థలో కొన్ని మార్పులు చేస్తే ఆ పదవిలో ఎవరూ అవసరం లేదని ఆయనకు చెప్పానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం ధరల పెంపుపై విశ్రాంత హైకోర్టు జడ్జితో కమిటీ

విశ్వంభర, హైదరాబాద్: మద్యం ధరల పెంపుపై విశ్రాంత హైకోర్టు జడ్జితో కమిటీ ఏర్పాటు చేసి నివేదిక కోరామని, నివేదిక వచ్చిన తర్వాతే ధరల పెంపుపై నిర్ణయం తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. తెలంగాణలో బీర్ల విక్రయాలు నిలిపివేస్తామని యూబీఎల్ ప్రకటించిన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు.''వివిధ బ్రాండ్ల బీర్ల ధరలు పెంచాలని కోరుతున్నారు. బీర్ల ధరలు 33.1 శాతం పెంచాలని యునైటెడ్ బ్రూవరీస్ (యూబీ) కంపెనీ కోరుతోంది. ధరలు పెంచితే మద్యం ప్రియులపై భారం పడుతుంది. ముడి సరకుల ధరలు పెరిగితే మద్యం ధరలు పెరుగుతాయి. యూబీఎల్ కంపెనీ మార్కెట్ షేరు 69 శాతంగా ఉంది. గత ప్రభుత్వం మొత్తంగా దాదాపు రూ.8 లక్షల కోట్ల వరకు అప్పులు, బకాయిలు పెట్టింది. వాటికి నెలకు రూ.6వేల కోట్ల వరకు వడ్డీ చెల్లిస్తున్నాం. మరో రూ.40వేల కోట్ల వరకు బిల్లులు పెండింగ్ పెట్టారు. ఇందులో ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి రూ.2,500 కోట్ల వరకు ఉన్నాయి. ఇందులో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రూ.1,139 కోట్ల బకాయిలు చెల్లించాం. బుధవారం వరకు మొత్తం రూ.658 కోట్లు పెండింగ్ ఉంది.యూబీ బీర్లకు సంబంధించి ఇంకా 14లక్షల కేసుల స్టాక్ ఉంది. ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు మన రాష్ట్రంలోనే మద్యం ధరలు తక్కువగా ఉన్నాయి. కర్ణాటకలో బీరు 190, ఏపీలో 180, తెలంగాణలో 150, తమిళనాడులో 150గా ఉంది. యూబీ కంపెనీ ఒత్తిడికి లొంగం. భవిష్యత్తులోనూ మిగతా రాష్ట్రాలకన్నా తెలంగాణలోనే తక్కువ ధరలు ఉండేలా చూస్తాం'' అని జూపల్లి తెలిపారు.

# ఇది పాలన కాదు.. మహిళలపై వ్యవస్థీకృత క్రూరత్వం



**విశ్వంభర, హైదరాబాద్:** ఏఐసీసీ ఫేక్ న్యూస్ పెడ్లర్లతో నిండిపోయిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా లబ్ధి పొందలేదన్నారు. సాధికారత కల్పించడానికి బదులుగా వారిపై దాడుల చేశారని, ఇళ్లను పడగొట్టారని ఆరోపించారు. ఇది పాలన కాదు.. మహిళలపై వ్యవస్థీకృత క్రూరత్వం అని మండిపడ్డారు.''తెలంగాణలో ఏడాది వినాశకరమైన కాంగ్రెస్ పాలనలో అత్యాచార కేసులు 28.94 శాతం, మహిళల హత్యలు 13 శాతం, కిడ్నాప్‌లు 26 శాతం పెరిగాయి. ఆ పార్టీ వాగ్దానం చేసిన భద్రత ఎక్కడ ఉంది? మహిళల ప్రాథమిక గౌరవం కూడా దాడికి గురవుతోంది. కాంగ్రెస్ హయాంలో 10 వేల మంది బహిరంగ ప్రదేశాల్లో వేధింపులకు గురయ్యారు. కాంగ్రెస్.. దోపిడీదారులు, విధ్వంసకారులు, అబద్ధాల పార్టీగా మారింది'' అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# ప్రజల సాంస్కృతిక మేల్కొలుపులో ఇప్టా మూలాలు



- మతోన్మాదానికి వ్యతరేకంగా కళారూపాలను రూపొందించాలి
- సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు
- ఘనంగా ఇండియన్ ప్యూపిల్స్ థియేటర్ అసోసియేషన్ 90 వసంతాల వేడుకలు

**విశ్వంభర, హైదరాబాద్:** నాటి నుండి నేటివరకు దేశంలో ప్రజల సాంస్కృతిక మేల్కొలుపులో ఇప్టా మూలాలు ఉన్నాయని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు తెలిపారు. ఇండియన్ ప్యూపిల్స్ థియేటర్ అసోసియేషన్ (ఇప్టా) 90 వసంతాల వేడుకలు హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. ఇప్టా, తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈ వేడుకల కార్యక్రమానికి అరసం జాతీయ నాయకులూ ఆర్.వి. రామరావు అధ్యక్షత వహించారు. అభ్యుదయ సాంస్కృతికోద్యమ కృషీవలులు నటుడు, ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులూ నల్లూరి వెంకటేశ్వర్ రావు, నటుడు, ప్రముఖ అభ్యుదయ రచయిత కందిమళ్ల ప్రతాప్ రెడ్డి, ప్రముఖ కవి, అభ్యుదయ రచయిత డా.ఏటుకూరి ప్రసాద్ లను శాలువాలు, పూలమాలలతో కూనంనేని సాంబశివ రావు తోపాటు పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ సామాజిక బాధ్యత మరియు జాతీయ సమైక్యతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో దేశంలోని అభ్యుదయ కవులు, రచయితలు మరియు కళాకారులలో జన్మించిన ఇప్టా, కైఫీ అజ్మీ, మజ్రూహ్ సుల్తాన్‌పురి, సాహిర్ లుధియాన్వీ, బల్‌రాజ్ సాహ్ని, మోహన్ సెగల్, ముల్‌క్‌రాజ్, షబానా అజ్మీ, ఫరూక్ షేక్, కాదర్ ఖాన్, నాగభూషణం, రాజనాల, అల్లురామ లింగయ్య వంటి ఎందరో రచయితలను, నటీనటులను చిత్రపరిశ్రమకు అందించిన ఘనత ఇప్టా దే అన్నారు. సామాజిక బాధ్యత మరియు జాతీయ సమైక్యతపై అవగాహన పెంపొందించే క్ష్యంతో నాటకం, పాటలు మరియు నృత్యాల రూపకాలు రూపొందించి భారత సాంస్కృతిక వారసత్వాన్ని పునరుద్ధరించాలని అయన కోరారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల నుండి ఉద్భవించిన ప్రసిద్ధ పాటలు మరియు ప్రసిద్ధ నాటకాల గొప్ప సంప్రదాయాన్ని కూడా మనం గుర్తుంచుకోవాలని, పార్టీ సాంస్కృతిక కార్యకర్తలు జైలులో ఉన్నప్పుడు లేదా పరారీలో ఉన్నప్పుడు వ్రాసి, రూపొందించారని, వారు శక్తివంతమైన సాంస్కృతిక వారసత్వంగా మిగిలిపోయారని గుర్తు చేసారు. భారత రాజ్యాంగం రక్షణకై, రోజురోజుకు పెరుగుతున్న మతోన్మాదానికి వ్యతరేకంగా పాటలు, దృశ్య కళలు రూపొందించి ప్రజలను చైతన్య పరచాలన్నారు. ప్రగతిశీల సాంస్కృతిక ఉద్యమాలలో ఇప్టా, అరసం ముఖ్యమైన పాత్ర పోషించాయని, సామ్యవాద మరియు జాతీయవాద ఉత్సాహంతో స్వేచ్ఛ, ఆర్థిక, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య సంస్కృతి, నాటకం, పాటలు మరియు నృత్యాల రూపంలో కోసం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇప్టా, అరసం పని చేయాలనీ కూనంనేని సాంబశివ రావు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు మాదాల రవి, సినీ నిర్మాత మద్దినేని రమేష్, తెలుగు విశ్వవిద్యాలయం మాజీ ఉప కులపతి డా. ఎస్.వి. సత్యనారాయణ, ఇప్టా రాష్ట్ర నాయకులూ రాజేశ్వర్ రావు, జానకిరామ్, తెలంగాణ ప్రజానాట్య మండలి వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలయ్య , అరసం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పల్లేరు వీరాస్వామి, కార్యనిర్వాహక కార్యదర్శి కేవీఎల్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జి. చంద్రమోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ జంట బలవన్మరణం కేసులో
# నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు




**విశ్వంభర, హైదరాబాద్:** ప్రేమ జంట బలవన్మరణానికి కారణమైన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. రెండ్రోజుల క్రితం ఘట్‌కేసర్ ఠాణా పరిధి ఘన్‌పూర్‌లోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు పక్కన శ్రీరాములు(25), బాలిక (17) పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. వీరి మరణానికి కారణమైన మహేశ్‌ను పోలీసులు బుధవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

**ఏం జరిగిందంటే?**

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం పిల్లాయిపల్లికి చెందిన పర్వతం ఆంజనేయులు కుటుంబం 20 ఏళ్ల క్రితం అదే జిల్లా బీబీనగర్ మండలం జమిలాపేట్‌కు వచ్చి నివాసముంటోంది. ఆంజనేయులు కుమారుడు శ్రీరాములు (25) ఘట్‌కేసర్ మండలం నారపల్లిలో హోల్‌సేల్ సైకిల్ విక్రయ దుకాణం నిర్వహిస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన బాలిక (17), శ్రీరాములు కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఇద్దరివీ వేర్వేరు కులాలు. వీరి ప్రేమ వ్యవహారం గురించి బాలిక కుటుంబ సభ్యులకు తెలియడంతో పలుమార్లు మందలించి ఆమెపై చేయిచేసుకున్నారు. ఇలా గొడవలు జరుగుతున్నా.. ప్రేమజంట అప్పుడప్పుడూ మాట్లాడుకునేవారు. ఈ క్రమంలో బాలిక సమీప బంధువు మహేశ్ .. వీరి ప్రేమ గురించి తెలుసుకుని బ్లాక్ మెయిల్ చేసేవాడు. తనకు డబ్బులివ్వాలని.. లేకపోతే తల్లిదండ్రులకు చెబుతానంటూ బెదిరించేవాడు. భయపడ్డ శ్రీరాములు పలుదఫాలుగా రూ.1.35 లక్షలు ఇచ్చాడు. మరింత డబ్బు ఇవ్వాలంటూ ఒత్తిడి పెరిగిపోవడం.. పెళ్లికి పెద్దలు అంగీకరించరనే ఆందోళనతో ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడింది.

**కారు అద్దెకు తీసుకుని..**

శ్రీరాములు సోమవారం మేడిపల్లిలోని ఓ సెల్ఫ్‌డ్రైవ్ సంస్థ నుంచి కారు అద్దెకు తీసుకున్నాడు. వారు అనుకున్న ప్రకారం.. బాలిక ఓ ప్రదేశానికి రాగా అక్కడి నుంచి ఇద్దరూ కలిసి కారులో ఘట్‌కేసర్ ఠాణా పరిధి ఘన్‌పూర్‌లోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డు పక్కన కారు ఆపారు. వెంట తెచ్చుకున్న పెట్రోలు మీద పోసుకొని ఒంటికి నిప్పంటించుకున్నారు. కారులో మంటలు భరించలేక శ్రీరాములు బయటకొచ్చి గట్టిగా హాహాకారాలు చేస్తూ ఫుట్‌పాత్ మీద పడి మృతి చెందాడు. బాలిక కారులోనే చిక్కుకుపోవడంతో శరీరం మొత్తం ఏ మాత్రం గుర్తించలేనంతగా కాలిపోయింది.




## బీర్ల అమ్మకాలపై యూబీ ప్రకటన..
### సందేహాలకు తావిస్తోంది: హరీశ్‌రావు



**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో బీర్ల అమ్మకాలు నిలిపివేయాలని యునైటెడ్ బ్రూవరీస్ తీసుకున్న నిర్ణయం పలు ప్రశ్నలు లేవనెత్తుతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. బీర్లకు సంబంధించి యునైటెడ్ బ్రూవరీస్ ప్రకటనపై ఆయన 'ఎక్స్'వేదికగా స్పందించారు.బీర్లకు సంబంధించిన బకాయిలను బెవరేజెస్ కార్పొరేషన్ చెల్లించలేదని యునైటెడ్ బ్రూవరీస్ పేర్కొందన్నారు. దీంతో రాష్ట్రంలో కింగ్ ఫిషర్, హీనెకెన్ వంటి ప్రీమియం బ్రాండ్ల లభ్యతకు అంతరాయం కలుగుతుందని భావిస్తున్నారని పేర్కొన్నారు. బూంబూం, బిర్యానీ వంటి స్థానిక బ్రాండ్ల బీర్లను ప్రోత్సహించేందుకు ఇది ఉద్దేశపూర్వకంగా చేస్తున్న ప్రయత్నమా? అని అనుమానం వ్యక్తం చేశారు. బిల్లుల చెల్లింపులో వరుస క్రమాన్ని కాకుండా ప్రత్యేక ప్రాధాన్యతల కారణంగా ఈ పరిస్థితి తలెత్తిందా అని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

## ఎన్ని కేసులు పెట్టినా..
### భయపడే ప్రసక్తే లేదు : ఎమ్మెల్యే గంగుల



**విశ్వంభర, కొత్తపల్లి:** రాజకీయ కక్షసాధింపులో భాగంగానే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు నమోదు చేస్తోందని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ విమర్శించారు. బుధవారం ఆయన కరీంనగర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన తర్వాత మాట్లాడారు. అధికారం ఉందని.. బీఆర్ఎస్ నాయకులపై అక్రమంగా కేసులు బనాయిస్తూ కాంగ్రెస్ భయాందోళనలకు గురి చేస్తున్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమపై ఎన్ని కేసులు పెట్టిన భయపడే ప్రసక్తే లేదన్నారు.న్యాయస్థానాలపై తమకు అపారమైన నమ్మకం ఉందన్నారు. ఈ కార్ రేసులో కేసులో కేటీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఫార్ములా రేస్ ద్వారా తెలంగాణ బ్రాండ్ ఇమేజ్‌ని పెంచే విధంగా కేటీఆర్ కృషి చేశారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు బీఆర్ఎస్‌ను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు పన్నుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో మేయర్ సునీల్‌రావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కార్పొరేటర్లు తోట రాములు, బోనాల శ్రీకాంత్, నాంపల్లి శ్రీనివాస్, దిండిగాల మహేశ్, కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ తిరుపతినాయక్ పాల్గొన్నారు.

## ఓయూ పరిధిలో వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

**విశ్వంభర, హైదరాబాద్:** ఉస్మానియా యూనివర్సిటీ : ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (సీబీసీఎస్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్), ఎంబీఏ (టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్) తదితర కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈ నెల 21వ తేదీ నుంచి, మాస్టర్ ఆఫ్ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ (ఎండీహెచ్ఎం) మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈ నెల 24వ తేదీ నుంచి, ఎంబీఏ (ఈవినింగ్) అయిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈ నెల 25వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

## హామీలు నెరవేర్చలేకనే అక్రమ కేసులు : ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**విశ్వంభర, నల్లగొండ :** కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను పక్కన పెట్టి నిత్యం రాజకీయ కక్షతోనే బీఆర్ఎస్ నేతలపై కేసులు పెట్టిస్తూ కక్ష పూరితంగా ప్రవర్తిస్తున్నదని ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు. నల్లగొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏడాది దాటినా ఇంకా రుణమాఫీ పూర్తి చేయలేదని, ఆరు గ్యారెంటీల అమలు ఏమైందని ఆయన ప్రశ్నించారు. ప్రజలు అధికారం ఇచ్చినప్పుడు ఆ ప్రజల కోసం ఇచ్చిన హామీలు నెరవేర్చాలేగానీ నిత్యం కుట్రపూరితంగా బీఆర్ఎస్ వారిపై కేసులు పెట్టాలనే ఆలోచనతో ముందుకెళ్లడం సరికాదని హితవు పలికారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లాడు. తాను జైలుకు వెళ్లినట్లుగానే కక్షతో అందరినీ జైలుకు పంపాలని కుట్ర పూరితంగా ఆలోచిస్తున్నాడని విమర్శించారు.అలాంటి క్రిమినల్‌కు అధికారం ఇవ్వడమే సిగ్గుచేటని మండిపడ్డారు. కాంగ్రెస్ హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజల నుంచి వచ్చే వ్యతిరేకతను ఎదుర్కోలేక వారి దృష్టి మళ్లించటానికి ఈ కేసుల కుట్రలు జరుగుతున్నట్లు తెలిపారు. ఎన్ని కుట్రలు చేసి కేసులు పెట్టినా వాటిని ఎదుర్కొనే శక్తి బీఆర్ఎస్‌కు ఉందని, ఉద్యమంలోనే జైలుకు వెళ్లి వచ్చిన తమ నేతలకు కేసులు కొత్త కాదని చెప్పారు. ఇంకా కాంగ్రెస్ పద్ధతి మారకపోతే ప్రజా కోర్టులో శిక్ష తప్పదని హెచ్చరించారు.

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలి
### - ఎంవీఐ ఏం. సురేష్ రెడ్డి

**విశ్వంభర, హైదరాబాద్:** ట్రాఫిక్ నిబంధనలే శ్రీరామ రక్షా అని ఖైరతాబాద్ ఎంబీఐఎం సురేష్ రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా ఖైరతాబాద్ లోని ఆర్టీఏ కార్యాలయంలో ప్రజలకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు పాటించాల్సిన నియమ నిబంధనల గురించి తెలియజేయడంతో పాటు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రమాదానికి గురైన కుటుంబం ఇబ్బందుల పాల్పడుతుందని తెలియజేశారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అని అన్నారు. సెల్ మాట్లాడుతూ వాహనాన్ని నడపరాదని కోరారు. ఆయా రహదారుల్లో నిర్ధారించిన వేగం పరిమితిలో మాత్రమే నడపాలని తద్వారా క్షేమంగా గమ్యం చేరడం, రోడ్డు ప్రమాదాలలో మరణాలు తగ్గుతాయని అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా విధానాలను పాటిస్తూ, నియమిత వేగం లో వాహనాలను నడపడం, ఖచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని కోరారు. తద్వారా మీ కుటుంబానికి ఆధారమైన మీరు క్షేమంగా ఉండడం వల్ల కుటుంబ సభ్యులు ఆనందంగా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా హాజరైన వారితో రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తామని "ప్రతిజ్ఞ" చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐ లు, సిబ్బంది తోపాటు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి కోడుమూరు దయాకర్ రావు, సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్రమాధ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా నాటక సమాజాల కమిటీ ఆవిర్భావం



**విశ్వంభర, కరీంనగర్:** తెలంగాణ రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య ఆధ్వర్యంలో ఈరోజు కరీంనగర్ జిల్లా నూతన కమిటీని ఎంపిక చేశారు. రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సదానందం, పరిశీలకులుగా రాష్ట్ర ఈసీ మెంబర్ గూడూరు బాలాజీ, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవరాజు రవీందర్ రావు, రాజేంద్రప్రసాద్, నాగరాజు తదితరుల పర్యవేక్షణలో కొత్త కార్యవర్గం ఏర్పాటయింది. అధ్యక్షులుగా రోడ్డ యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా మాడిశెట్టి గోపాల్, కోశాధికారిగా తిప్పర్తి ప్రభాకర్ లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఎంపికైన ఎంపికైన కార్యవర్గం తో రాష్ట్ర అధ్యక్షులు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రోడ్డ యాదగిరి మాట్లాడుతూ కరీంనగర్లో నాటక వికాసం కోసం కొత్త కార్యవర్గం పక్షాన కృషి చేస్తామని పేర్కొన్నారు. త్వరలోనే కరీంనగర్లో నాటకరంగా షెడ్యూల్ ను ప్రకటిస్తామని తెలిపారు.ముఖ్య సలహాదారులుగా పెద్దపల్లి రాజేంద్రప్రసాద్, గౌరవాధ్యక్షులుగా జి కృపాదానం, ఉపాధ్యక్షులుగా కుడికాల ప్రభాకర్, వడ్నాల మాధవి, మంచాల రమేష్, సింహాచలం యతిందర్, కోటగిరి దేవయ్య, ఎంపికయ్యారు. సంయుక్త కార్యదర్శిగా కేఎస్ అనంతాచార్య, ప్రచార కార్యదర్శిగా గద్దె ఉదయ్ కుమార్ లు ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా మున్ననూరి రాజేశ్వరరావు, పబ్బా రాజమౌళి, అగస్టీన్, కొత్తకొండ సత్యనారాయణ, బి అజయ్ కుమార్, కూనమల్ల రమేష్, ఏకే రెడ్డి, ఏ బాలకృష్ణమాచారి ఎన్నికయ్యారు.



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ మున్సిపాలిటీ లోని ఓ ఫంక్షన్ హాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులూ చెంచాల నర్సింగ్ రావు మనువడు చంచల నిత్విక్ మొదటి పుట్టిన రోజుకు హాజరైన v3 న్యూస్, విశ్వంభర దినపత్రీక అధినేత, లయన్ డాక్టర్ కాచం సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, రాపోలు రాములు, కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం, వివిధ డివిజన్ కార్పొరేటర్స్ బంధుమిత్రులు భారీగా హాజరై చిన్నారిని ఆశీర్వదించి కానుకలు సమర్పించారు.

- విశ్వంభర, ఉప్పల్



> ప్రస్తుతం మానవ జీవితాల్లో సామాజిక మాధ్యమాలు ఏమేర కీలక పాత్ర పోషిస్తున్నాయో తెలిసిందే. మరోవైపు వీటి వినియోగం హద్దుమీరడం వల్ల అనేక అనర్థాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా పిల్లలు కంప్యూటర్లు, స్మార్ట్‌ఫోన్ల వలలో ఇరుక్కుని యాంత్రికమైన జీవితానికి అలవాటు పడుతున్నారు. పుస్తకాలు చదివే అలవాటు కనుమరుగై.. సామాజిక మాధ్యమాలతో కాలం వెళ్లబుచ్చే సంస్కృతి నెలకొంది.

# సామాజిక మాధ్యమ ఉచ్చులో బాల్యం



"పిల్లలు దేవుడూ చల్లనివారే కల్లకపటమెరుగని కరునామయులే తప్పులు మన్నించుటే దేవుని సుగుణం ఇది గొప్పవాళ్ళు చెప్పినట్టి చక్కని జ్ఞానం పుట్టినపుడు మనిషి మనసు తెరిచి ఉండును. ఆ పురిటికందు మనసులో దైవముండును, వయసు పెరిగి ఈశ పెరిగి మదము హెచ్చితే అంత మనిషిలోని దేవుడే మాయ మగునులే వెలుగుతున్న సూర్యున్ని మబ్బు మూయును మనిషి తెలివి అనే సూర్యున్ని కోపం మూయును." అన్నారు ఆరుద్ర. పిల్లలు దైవానికి ప్రతిరూపాలు, దివ్యత్వానికి ప్రతినిధులు, కల్మషం, కర్కషం, కపటం, అసూయ, ద్వేషాలు ఎరుగని అమలినమైన ప్రవర్తన వారి సొంతం. అలాంటి పిల్లలకు తల్లిదండ్రులుగా, కుటుంబం నుండి ఎలాంటి మార్గదర్శకత్వం, సమాజపరంగా లేదా పాఠశాలపరంగా ఎటువంటి మంత్రణం పిల్లలకు మనం అందిస్తున్నామనేదానిపైనే వారి ప్రవర్తన ఆధారపడి ఉంటుంది. పిల్లలకు న్యూటన్ "చర్యా ప్రతిచర్య" సిద్ధాంతంలాగా చర్యలపరంగా ఎలాంటి శిక్షణ అందిస్తామో ప్రతి చర్యగా అలాంటి ఉత్తమమైన ప్రవర్తనను వారి నుండి మనం ఆశించవచ్చు.

ఇటివలే సంధ్య థీయేటర్ వద్ద పుష్ప-2 సినిమా బెనిఫిట్ షోలో జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే (35) మహిళతో పాటు ఆమె కుమారుడు శ్రీ తేజ (9) కింద పడిపోయి జనం కాళ్ళ మధ్య నలిగి పోయాడు. ఈ ఘటనలో తల్లి వెంటనే చనిపోగా కుమారుడు శ్రీ తేజ ప్రస్తుతం హాస్పిటల్ లో చావు బ్రతుకుల మధ్య పోరాడుతున్నాడు. ఈ దుర్ఘటన జరిగి నెలరోజులు గడిచినప్పటికి నేటికి బాబు ఆరోగ్యం ఇంకా మెరుగుపడక పోవడం ఆందోళన కల్గించే అంశమే. ఈ సంఘటనకు కారకులెవరు? ఎవర్ని తప్పు పట్టాలి? ఆ సినిమాలో హీరోగా నటించిన అల్లు అర్జున్ షో చూడటానికి రావటమా? లేదా థియేటర్ యాజమాన్యానిదా? లేదా ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లాంటి జన సమ్మర్ధం వున్న ప్రాంతంలో అల్లు అర్జున్ రాకతో జరిగిన తొక్కిసలాటను అదుపు చేయలేని పోలీసులదా! అన్న అనేక ప్రశ్నలు ఘటన జరిగిన తర్వాత రావడం సహజం కాని ఈ ఘటనకు అభం శుభం తెలియని పసి పిల్లాడు తల్లిదండ్రులను ఎందుకు సినిమా చూడాలని ప్రేరేపించాడు, దానికి తల్లిదండ్రుల తప్పు లేదా? అంటే వుంది అని చెప్పాలి.

పిల్లవాడు ఆ కాలనీలో "పుష్ప" లాగా మ్యానరిజంతో తిరుగుతుంటే ఆ కాలనీ వారు గాని ఇంట్లో తల్లిదండ్రులు గాని సున్నితంగా అలాంటి ప్రవర్తనను మందలించి వుంటే నేడు ఈ సంఘటన కారకుడై ఉండకపోవచ్చు. అంతెందుకు ఆ సినిమా చూడడానికి అల్లు అర్జున్ వస్తాడని ఎవరు ఊహించి ఉండకపోవచ్చు. దీనికి అతడు కూడా కారకుడే అతడు థియేటర్ కు రాకుండా వుండి వుంటే ఈ దుర్ఘటన జరిగి వుండేదే కాదు. దీనికి అతడిని (అల్లు అర్జున్) కూడా బాధ్యుడిగానే పరిగణించాలి. అంతెందుకు పోలీసులు అక్కడి రద్దీని నియంత్రించటం కష్టం అని అల్లు అర్జున్ షో చూడటానికి రావద్దని చెప్పినప్పటికి ఆ విషయం థియేటర్ యాజమాన్యం వారు అల్లు అర్జున్ కి చెప్పకపోవడం వల్ల కూడా ఈ దుర్ఘటన జరిగింది, అంటే దీనికి సంధ్య థియేటర్ యాజమాన్యం వారు కూడా బాధ్యులే.

పిల్లల్లో అసాధారణమైన, అసహజమైన లేదా వ్యక్తి ఆరాధన చిన్న వయస్సులోనైనా, టీనేజ్ లోనైనా కలిగే అవకాశం వుంటుంది. దీనిని గమనించిన తల్లిదండ్రులు వెంటనే పిల్లలను మందలించే ప్రయత్నం చేయాలి అటువంటి చర్యల వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని దానిపై ఉన్న శ్రద్ధను కెరీర్ పైన, చదువులపైన పెట్టాలని నిజమైన హీరోలు దేశానికి సేవ చేస్తున్నవారు, లేదా బురద మట్టిలో కూరుకుపోయి ఆరు గాలం శ్రమిస్తున్న రైతులు, కార్మీకులు లేదా ఎలాంటి వ్యాపార దృక్పదం లేని వ్యాపారస్తులు, దేశ సేవచేసే నాయకులను హీరోలుగా పరిగణించాలని తల్లిదండ్రులు సూచించాలి, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మీడియా గగ్గోలుపెట్టి భూతద్దంలో పెట్టి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించటం కన్నా ఈ అంశంలో పిల్లలు ఎలా ఉండాలి, ఎలా ఉండకూడదు అన్న విషయాలపై మానసిక నిపుణుల సలహాలు, సూచనలు ఎక్కువ మొత్తంలో ప్రసారం చేయాలి, విపరీతమైన డ్రెస్ సెన్సు, హేర్ కటింగ్ తల్లిదండ్రులు విలువైన వాహనాలు పిల్లలకు ఇచ్చి బయటకి పంపిస్తే ఏం జరుగుతుందో నిత్యం మనం రోడ్డు ప్రమాదాల్లో యువత ఎంతమంది చనిపోతున్నారో మనం చూస్తూనే ఉన్నాం.

అంతెందుకు ఇటీవలే చైనా కంపెనీ వీవో మనదేశంలో "స్మార్ట్ ఫోన్" వినియోగంపై ఓ సర్వే నిర్వహించగా విస్తుగొలిపే విషయాలు వెలుగులోకి వచ్చాయ్. ఈ సర్వే ప్రకారం "స్మార్ట్ ఫోన్" ఎక్కువగా వాడటం వల్ల తల్లిదండ్రుల పిల్లల సంబంధాలపై ప్రతికుల ప్రభావం పడుతోందని రోజులో సగటున పెద్దలు ఐదు గంటలుపైగా, పిల్లలు నాలుగు గంటలకు పైగా మించి "స్మార్ట్ ఫోన్లు" వాడుతున్నారని తెలిపింది.

ఇందులో ఎక్కువ భాగం సామాజిక మాధ్యమాలలో (Social Media) (Facebook, Whatsapp, Youtube, Instagram, Twitter) వినోద కార్యక్రమాలు వీక్షిస్తున్నట్లు తెలిపింది. దీని ద్వారా యుక్త వయస్సు పిల్లలు, చిన్న పిల్లలు ఇతర దురలవాట్లకు గురయ్యే ప్రమాదం వుందని కూడా సూచించింది సంబంధాలు దెబ్బతినడానికి "స్మార్ట్ ఫోన్" కూడా ప్రధాన కారణం అని 73 శాతం మంది తల్లిదండ్రులు, 69 శాతం మంది పిల్లలు ఈ సర్వేలో అంగీకరించటం విశేషం. అలాగే "స్మార్ట్ ఫోన్" లేకుండా మేం ఉండలేం అని 76 శాతం మంది తల్లిదండ్రులు, 71 శాతం మంది పిల్లలు ఈ సర్వేలో ఒప్పుకొన్నారంటే దేశంలో "స్మార్ట్ ఫోన్" వినియోగం వల్ల మానవ సంబంధాల విధ్వంసం రాబోయే రోజుల్లో ఎలా ఉండబోతుందో ఊహించుకోవచ్చును. స్మార్ట్ ఫోన్ వినియోగాన్ని ఇటీవలే ఆస్ట్రేలియా దేశం 16 సం.లోపు పిల్లలకు నిషేదించింది. మన దేశం కూడా ముందు ముందు ఇలాంటి విపత్కర పరిస్థితులు ఎదుర్కోకుండా ఉండాలంటే ముందు జాగ్రత్తగానే మేల్కొని పిల్లలకు, పెద్దలకు హాని కల్గించే స్మార్ట్ ఫోన్లను, వాటిలో వచ్చే అశ్లీలమైన వీడియోలు ఎవైనా ఉంటే నిలిపివేసేవిధంగా కఠిన చర్యలు తీసుకోవాలి, ఒక చిన్న యంత్రం కుటుంబ బంధాల్లో చిచ్చుపెట్టి విడిపోవడానికి కారణం ఐతుందంటే మనం దీనిని ఏ స్థాయిలో "దుర్వినియోగం" చేసున్నామో అర్ధం చేసుకోవచ్చు.

"యవ్వనం" (టీనేజ్) మనిషి జీవితంలో ఒక "సునామి" వంటిది. శరీరంలో మానసికంగా బావోద్వేగపరంగా హార్మోన్ల మార్పులు ఒకసారిగా మనిషిని చుట్టూ ముడతాయి. వాటిని అర్థం చేసుకోలేక సమన్వయం చేసుకోలేక యువతీ, యువకులు తీవ్రమైన ఒత్తిడికిలోనై ఇతర ఆకర్షణలకు లోనవుతుంటారు. ఈ సమయంలోనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను, యువతీ, యువకులను గమనించి పాజిటివ్ కౌన్సిలింగ్ ఇవ్వాలి లేనిపక్షంలో అనేక రకాల సంఘర్షణలకు లోనై మాదకద్రవ్యాలకు, చెడువ్యసనాలకు, ఇతర అసాంఘిక కార్యక్రమాల వైపు వెళ్ళి తల్లిదండ్రులను ముద్దాయిలుగా చిత్రించే ప్రమాదం కూడా ఉంటుంది. మనిషి జీవితంలో అత్యంత విలువైనది బాల్యమే అలాంటి బాల్యాన్ని "రంగులమయం" చేసుకొని అంతకన్నా విలువైన "యవ్వనాన్ని" ఆ కాలంలో అకాడమిక్ విషయాలపై దృష్టిపెడితే పిల్లలు సుందరమైన భవిష్యత్తును నిర్మించుకోగలరు. అందుకే తమ సంతానం యొక్క వ్యక్తిత్వాన్ని తల్లిదండ్రులు ఎలా అయితే తీర్చిదిద్దుతారో వారికీ అలాంటి భవిష్యత్ ముందుముందు దొరుకుతుంది, సంస్కారం, శిక్షణలతోనే మనిషి వ్యక్తిత్వం రూపు దిద్దుకుంటుంది. కాబట్టి అలాంటి ఉత్తమ శిక్షణ పిల్లకు ఇచ్చి ఉత్తమ విలువలు గల పౌరులుగా తయారు చేయాలన్న బాధ్యత తల్లిదండ్రులదే లేనిపక్షంలో ఓ సంధ్యా థియేటర్ సంఘటన కావొచ్చు, మరొకటి కూడా భవిష్యత్తులో జరుగోచ్చు. సంస్కారం, విలువలు అనేవి మెడికల్ షాప్ లో దొరికే "డ్రగ్" లాంటిది కాదు అలా దొరికితే అందరు అప్పటికప్పుడు కొనుక్కొని ఆస్వాదించే వారే కాని ఆ తరువాత కలిగే అనర్థాలు ఏమిటి అని ఆలోచించాలి. ఒక వ్యక్తి ఏ ప్రాంతంలో ఎవరి మధ్య ఏవిధంగా జీవిస్తున్నాడనేది ఆ వ్యక్తి ప్రవర్తించే "మూర్తిమత్వాన్ని" బట్టి ఆధారపడి ఉంటుంది. అంటే ఆ వ్యక్తిపై కుటుంబం, పరిసరాలు, ఇతర సామజిక అంశాల ప్రభావం ఖచ్చితంగా ఉంటుంది. పిల్లల సాంఘీక ప్రవర్తనలో తగిన ప్రభావం లేదా ఫలితం శిశువు లేదా వ్యక్తి ఇరుగు పొరుగుతో మెలిగే తీరు, వారి ఆప్యాయత వారిని సమాజ సభ్యులు ఆదరించే తీరుపై ఆధారపడి ఉంటుంది. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి వారిని సక్రమంగా, మంచి పౌరుడిగా తీర్చిదిద్దడానికి కుటుంబం మరియు పరిసరాలు కూడా సహకరించాలి. అలాగే పిల్లలకు సరైన శిక్షణ ఇస్తే సరిగానే ఎదుగుతారు పెరట్లో "గంజాయి" మొక్కను నాటి "రోజా" పుష్పాలు ఆశిస్తే అత్యాసే అవుతుంది.



- డా.మహ్మద్ హసన్
అసిస్టెంట్ ప్రొఫెసర్
సెల్: 9908059234

## ప్రవాస భారతీయులు దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి





భారతదేశ అభివృద్ధికి విదేశాల్లో ఉన్న భారతీయుల సహకారాన్ని, వారి ప్రాధాన్యాన్ని గుర్తించి గౌరవించుకోవడానికే ప్రతి ఏటా 'ప్రవాస భారతీయుల దినోత్సవం' జరుపుకుంటున్నాం. 1915లో దక్షిణాఫ్రికా నుంచి మహాత్మాగాంధీ ముంబైకి తిరిగి వచ్చిన జనవరి 9న ఈ వేడుక నిర్వహిస్తున్నాం. 2003 నుంచి ఏటా ఒక భారతీయ నగరంలో నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రశంసనీయమైన కృషి చేసిన ప్రవాస భారతీయులకు భారత రాష్ట్రపతి 'ప్రవాసీ భారతీయ సమ్మాన్' పురస్కారాలను అందజేస్తారు. 1990వ దశకంలో సాఫ్ట్‌వేర్ రంగ విజృంభణ, అమెరికా ఆర్థిక వ్యవస్థ వృద్ధి అనేక మంది భారతీయులను ఆకర్షించింది. ఫలితంగా అనేక మంది భారతీయులు ఆ దేశానికి వలస వెళ్లారు. ప్రస్తుతం భారతీయులు అత్యధిక సంఖ్యలో ఉన్న దేశాల్లో అమెరికా మూడో స్థానంలో ఉంది. వివిధ కారణాల వల్ల ఇలా వలస వెళ్లిన వారు (ప్రవాస భారతీయులు), ఆయా దేశాల్లో స్థిరపడిన భారత సంతతి వారు అందరూ కలిసి దాదాపు 30 మిలియన్ల వరకూ వివిధ దేశాల్లో స్థిరపడ్డారు. కానీ, ప్రవాస భారతీయులను ఈ దేశ అభివృద్ధిలో భాగస్వాములుగా చేయడంలో మాత్రం దేశీయంగా ఇంకా మెరుగైన పరిస్థితులు కల్పించలేక పోతున్నాం.

ఈ ప్రవాస భారతీయులు వివిధ రంగాల్లో పని చేస్తున్నారు. కొందరైతే ఆయా దేశాల్లో కీలకమైన పదవులు, స్థాయిల్లో ఉన్నారు. వారి నైపుణ్యాలు, సేవలు భారత దేశం వచ్చేలా ప్రోత్సహించాలి. అందుకు తగ్గ పరిస్థితులను కల్పించాలి. అప్పుడే మన వారి కృషి ఫలితాన్ని మనం పొందగలం. అందుకని, మన దేశ విదేశీ వ్యవహారాలలో మార్పులు ఎప్పటికప్పుడు నిత్య నూతనంగా తీసుకురావాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ప్రవాసీలు వారికి అనువైన సమయంలో, వారికి అనువైన రీతిలో మనకు సేవలందించేటందుకు విదేశీ విధానాలు, వ్యవహారాలు కొన్ని మార్పులు చేయవలసిన అవసరం ఉంది. వీటి కోసం నిర్దిష్టమైన ప్రణాళికలు రూపొందించాలి. దీని ద్వారా భారత దేశంలో సామాజిక, విద్య , వైద్య, సదుపాయాలు, మౌలిక సౌకర్యాలు మెరుగు పడతాయి. ఆర్థికంగా కూడా దేశం అభివృద్ధి చెందుతుంది.

భారత విదేశాంగశాఖ లెక్కల ప్రకారం 3.2 కోట్ల మంది భారతీయులూ, భారతీయ మూలాలున్న వారు విదేశాల్లో ఉన్నారు. వారిలో 1.8 కోట్ల మంది తాము ఉంటోన్న దేశ పౌరసత్వం తీసుకోగా, 1.4 కోట్ల మంది భారతీయ పౌరసత్వాన్ని కొనసాగిస్తున్నారు.ప్రవాస భారతీయులు అత్యధికంగా ఉన్న మొదటి మూడు దేశాలు... యూఏఈ (35 లక్షలు), అమెరికా (27 లక్షలు), సౌదీ అరేబియా (25 లక్షలు). ప్రవాస భారతీయులూ, భారత సంతతి వారూ కలిపి ఎక్కువగా ఉన్నది మాత్రం అమెరికాలో. వీరి సంఖ్య 45 లక్షలు. ఆ దేశ జనాభాలో వీరిది 1.2శాతం. జో బైడెన్ ప్రభుత్వంలో 130 మందికిపైగా భారతీయులు ఉన్నతోద్యోగాల్లో ఉన్నారు. ఆర్థికం నుంచి ఆరోగ్యం వరకూ అనేక విభాగాల్ని వీరు నడిపిస్తున్నారు.

భారతీయుల్ని ఎక్కువగా కలవరపెడుతున్న అంశం... మేధో వలస. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో-ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ లెక్కల ప్రకారం వలసపోతున్న నిపుణులూ, విద్యావంతుల్లో భారతీయులే ఎక్కువ. భారత్ నుంచి 100 మంది విదేశాలకు వెళ్తే వారిలో 65 శాతం నిపుణులూ, విద్యావంతులే. 2000-2020 మధ్య కోటి మంది భారత్‌ను విడిచి వెళ్లారు. ప్రస్తుతం విదేశాల్లో చదువుతున్న మన విద్యార్థుల సంఖ్య సుమారు 12 లక్షలు. 2024 చివరికి వీరి సంఖ్య 18లక్షలు ఉంటుందని రెడ్‌స్ట్రీట్ స్ట్రాటజీ కన్సల్టెంట్ సంస్థ చెబుతోంది. భారతీయ విద్యార్థులు ఎక్కువగా వెళ్తోన్న దేశాలు కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, యూకే. వీరిలో అధిక శాతం అక్కడే స్థిరపడటం గమనార్హం. ప్రవాసుల్లో సగం మంది- అంటే సుమారు 90 లక్షలు గల్ఫ్ దేశాల్లో ఉన్నారు. యూఏఈలో 35 లక్షలు, సౌదీ అరేబియాలో 27 లక్షలు, కువైట్ 10 లక్షలు, ఖతార్ 7.5 లక్షలు, ఒమన్ 7.8లక్షలు ఉన్నారు. ఖతార్‌లో నివసిస్తున్నవారిలో భారతీయులు 25 శాతం.ఆస్ట్రేలియన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్- 2021 జనాభా లెక్కల ప్రకారం ఆ దేశంలో భారతీయ మూలాలున్న వారు.. 7,83,958. జనాభాలో వీరు 3.1 శాతం. చైనా, న్యూజిలాండ్‌లను అధిగమించి అత్యధికంగా వలస వచ్చింది భారతీయులే.

## ఒక్కసారిగా ఎగసి.. రగిలిన జై తెలంగాణ ఉద్యమం

- నేడు 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన దినం




పెద్దమనుషుల ఒప్పందం అమలుకు నోచుకోకపోవడం, తెలంగాణపై వివక్ష కొనసాగుతుండటం తో తెలంగాణ ప్రజల్లో అసంతృప్తి ప్రబలింది. తెలంగాణ ప్రాంతంలోని భూముల అమ్మకాలు తెలంగాణ ప్రాంతీయ మండలి నియంత్రణలో ఉండాలి. తెలంగాణలోని నిజామాబాద్, కరీంనగర్, మెదక్, రంగారెడ్డి , హైదరాబాద్, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల్లోని విలువైన భూములు కారుచౌకగా కొనుగోలు చేయడానికి వారికి అవకాశం దొరికింది. దీంతో పాటు ముల్కీ నిబంధనల ఉల్లంఘన తెలంగాణ ప్రాంత ఆదాయాన్ని ఇతర ప్రాంతాల అభివృద్ధికి వినియోగించడం ప్రభుత్వ ఉద్యోగాల్లో తెలంగాణవారిపై వివక్ష వంటి చర్యల వల్ల తెలంగాణ ప్రజల్లో ఆగ్రహావేశాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యోగాల్లో ఆంధ్ర వారిని నియమిస్తూ చేసిన కేటాయింపులకు నిరసనగా ఖమ్మంలో, ఉస్మానియా విశ్వవిద్యాలయాల్లో ప్రారంభమైన ఉద్యమం అనతి కాలంలోనే తెలంగాణ ప్రాంతమంతా వ్యాపించింది.

మొదట కొత్తగూడెం థర్మల్‌పవర్ ప్లాంట్‌లో ఆంధ్ర వారికి ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చారు. దీనికి నిరసనగా 1969 జనవరి 9న ఖమ్మం జిల్లా పాల్వంచలో రవీంద్రనాథ్ అనే విద్యార్థి నిరవధిక దీక్ష ప్రారంభించాడు. విద్యార్థులకు, ఉద్యోగులకు బాసటగా తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు నిలిచారు. త్వరలోనే అది ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంగా మారింది. ధర్నాలు, సమ్మెలు, ఆందోళనలు, భౌతిక దాడులు, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడం తదితర రూపాల్లో ఉద్యమం ఉధృతమై హింసాత్మక రూపు దాల్చింది. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు మూత పడ్డాయి. ఆందోళన కారులపై పోలీసులు లాఠీ చార్జీలు, కాల్పులతో విరుచుకుపడ్డారు.

ఉద్యమాన్ని చల్లార్చేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన చర్యలు ఉద్యమకారులను సంతృప్తి పరచలేదు. ఇదే సమయంలో తెలంగాణేతరులను (నాన్‌ముల్కీలను) తొలగించి ఆ స్థానంలో తెలంగాణ వారిని నియమించేందుకు కేంద్రం తీసుకు వచ్చిన చట్టం చెల్లదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు అగ్నికి ఆజ్యం పోసింది. బ్రహ్మానందరెడ్డి మంత్రి వర్గంలో సమాచార శాఖ మంత్రిగా ఉన్న కొండాలక్ష్మణ్ బాపూజీ తన పదవికి రాజీనామా చేసి ఉద్యమంలో పాల్గొన్నారు. అంతే కాకుండా ప్రత్యేక రాష్ట్ర సాధన లక్ష్యంవైపు సమైక్యతతో, దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని, ఈ లక్ష్యసాధన కోసం ఎట్టి త్యాగాలకైనా సిద్ధపడాలని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానని బహిరంగంగా కోరుతూ రాజీనామా సమర్పించారు. నిబద్ధతతో, నిజాయితీతో జీవితకాలం తమ తెలంగాణ స్వప్నాన్నీ సాకారం చేసుకోవడానికి కొండా లక్ష్మణ్ బాపూజీ కృషిచేశారు. ఈ ఉద్యమంలో సదాలక్ష్మీ, సుమిత్రాదేవి, ఈశ్వరీబాయి వంటి మహిళా నాయకులు కూడా తమ పాత్రను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ ఉద్యమానికి మద్దతుగా 1969 మార్చిలో మదన్ మోహన్ అధ్యక్షులుగా వెంకట్రామారెడ్డి కార్యదర్శిగా తెలంగాణ పీపుల్స్ కన్వెన్షన్ తెలంగాణ ప్రజా సమితిగా మారింది. ఆ తర్వాత ఉద్యమం మర్రి చెన్నారెడ్డి వంటి రాజకీయ నాయకుల చేతిలోకి వెళ్ళింది. 1969 జూన్1 కొండా లక్ష్మణ్ బాపూజీ అధ్యక్షతన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అవతరించింది. దాదాపు 370 మంది పోలీసు కాల్పుల్లో, ఇతర అణచివేత చర్యల వల్ల మరణించారు.

ఇటువంటి పరిస్థితులలో ప్రధాని ఇందిరా గాంధీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఉద్యమ తీవ్రతను గుర్తించి 1969 ఏప్రిల్ 11న '8 పాయింట్ల ఫార్ములా (అష్టసూత్ర పథకం)ను రూపొందించింది. ఉధృతమవుతున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని చల్లార్చడానికి జరిగిన ప్రయత్నాల్లో భాగమే ఈ అష్టసూత్ర పథకం. అయితే తెలంగాణకు ఇచ్చిన రక్షణలు అమలు చేయడానికి జి.ఓ. 36ను విడుదల చేశారు. దీని ఉద్దేశ్యం ప్రధానంగా 1969 ఫిబ్రవరి 28 వరకు నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణ ఉద్యోగాలు పొందిన నాన్ ముల్కీలను వెనక్కు పంపడం. అయితే ఈ జి.ఓ.ను కొంత మంది హైకోర్టులో సవాల్ చేశారు. ఇది రాజ్యాంగ విరుద్ధమని హైకోర్టు కొట్టివేసింది. దీంతో తెలంగాణ ప్రజల్లో అసంతృప్తి పెరిగింది. దీనిని చల్లార్చడానికి బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వం 'వాంఛూ' కమిటీని ఏర్పాటు చేసింది. జస్టిస్ కె.ఎస్. వాంఛూ అధ్యక్షతన ఏర్పడిన విచారణ సంఘం దేశంలో ఏ పౌరుడు ఎక్కడైనా ఉద్యోగం చేసుకోవడానికి రాజ్యాంగబద్ధమైన హక్కు ఉంది. కాబట్టి ముల్కీ నిబంధనలు విధించే అవకాశం లేదని అభిప్రాయపడింది.

ఈ పరిస్థితులలో వచ్చిన 1971 సాధారణ ఎన్నికలలో తెలంగాణ ప్రజాసమితి 14 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసి 10 స్థానాలను గెల్చుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర వాంఛను అఖండ విజయంతో చూపించింది. 1971 లో ఐదు సూత్రాల పేరులో మరో పథకాన్ని తెలంగాణ ప్రజల నెత్తిన రుద్దింది. మర్రి చెన్నారెడ్డి నాయకత్వంలో ఆ తరువాత జరిగిన ఎన్నికలలో ఆ పార్టీ గణనీయ స్థానాలు సాధించింది. 1971 సెప్టెంబర్‌లో తెలంగాణ ప్రజా సమితి ఉద్యమం నుంచి తప్పుకుంది. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న కాసు బ్రహ్మానందరెడ్డిని గద్దెదింపి 1971లో తెలంగాణ ప్రాంతీయుడైన పి.వి నరసింహారావును ముఖ్య మంత్రిగా శ్రీమతి ఇందిరాగాంధీ నియమించింది. దీంతో ఉద్యమ తీవ్రత కొంత తగ్గుముఖం పట్టింది. అదే సమయంలో ఉద్యమ నాయకుడైన మర్రి చెన్నారెడ్డి కేంద్రప్రభుత్వ ఒత్తిళ్ళకు తలొగ్గి తెలంగాణ ప్రజాసమితిని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేయడంతో ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం చల్లబడింది.



-సంతపురి నారాయణరావు
కవి, రచయిత, నల్లగొండ
సెల్: 8008576521

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పరిధిలో నీటి ఎద్దడి నివారణకు ప్రణాళిక

- నూతన రిజర్వాయర్లతో ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు
- జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం
- జనవరి 20 లోపు నూతన రిజర్వాయర్ల ద్వారా నీటి పంపిణీ ప్రారంభం
- శరవేగంగా పెండింగ్ పనులు పూర్తి చేయండి
- వచ్చే వేసవికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయండి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**విశ్వంభర సంగారెడ్డి:** బొల్లారం, అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో నిర్మించిన నూతన రిజర్వాయర్ల ద్వారా మంచినీటి సరఫరా ప్రారంభించినట్లు పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. జలమండలి అధికారులు, మున్సిపల్ ఛైర్మన్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పటాన్ చేరు నియోజకవర్గంలోని ఓఆర్ఆర్ పరిధిలోగల మున్సిపాలిటీలలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన రిజర్వాయర్లు నిర్మించడంతో
పాటు పైప్ లైన్లు వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా బొల్లారం మున్సిపల్ పరిధిలో రెండు మిలియన్ లీటర్ల సామర్థ్యం గల రెండు రిజర్వాయర్లు, పంప్ హౌస్ పనులు పూర్తయ్యాయని, త్వరలో మంచినీటి సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ, లాలాబావి కాలనీ, బంధం కొమ్ములలో మూడు రిజర్వాయర్లు పూర్తయ్యాయని.. 20వ తేదీ లోపు మంచినీటి సరఫరా ప్రారంభిస్తామని తెలిపారు. బొల్లారం పారిశ్రామికవాడలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టడం జరిగిందని తెలిపారు. ఓఆర్ఆర్ అవతల బొల్లారం మున్సిపల్ పరిధిలోని నూతన గృహాలకు, అపార్ట్మెంట్లకు సైతం మంచినీరు అందించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అమీన్పూర్, తెల్లాపూర్, బొల్లారం మున్సిపల్ పరిధిలో అసంపూర్తి పనులు పూర్తి చేసేందుకు మున్సిపాలిటీల నుండి ఐదు కోట్ల 40 లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో కొల్లూరు, ఉస్మాన్ నగర్ లలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఇప్పటికే 15,000 మంది లబ్ధిదారులు నివసిస్తున్నారని, ఇందుకు అనుగుణంగా సమస్యలు లేకుండా మంచినీటిని అందించాలని అధికారులను ఆదేశించారు. నూతన రిజర్వాయర్ల ఏర్పాటుకు స్థలాలను ఎంపిక చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రాబోయే వేసవిలో మంచినీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. నీటి ఎద్దడి పేరుతో ప్రజల నుండి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జలమండలి డైరెక్టర్ ఆఫ్ ప్రాజెక్ట్స్ శ్రీధర్, అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ ఛైర్మన్ నరసింహ గౌడ్, తెల్లాపూర్ మున్సిపల్ వైస్ ఛైర్మన్ రాములు గౌడ్, జలమండలి జనరల్ మేనేజర్ సుబ్బారాయుడు, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి, డీజీఎంలు చంద్రశేఖర్, శివ, సోమిరెడ్డి, బాల్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, కౌన్సిలర్లు మహదేవరెడ్డి, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

రక్తదానం చేసిన కలెక్టర్ పమేలా సత్పతి



**విశ్వంభర కరీంనగర్:** రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదాతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా కరీంనగర్ బస్ స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన పలువురు డ్రైవర్లు, కండక్టర్లు, ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. సరైన సమయంలో రక్తం లభించక మరణాలు సంభవించే అవకాశం ఉందని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజు, డిప్యూటీ రీజినల్ మేనేజర్ భూపతి రెడ్డి, డిపో మేనేజర్లు విజయ మాధురి, మల్లయ్య, ఏవో మనోహర్ రెడ్డి, పీఓ చంద్రయ్య, రెడ్ క్రాస్ సొసైటీ ఛైర్మన్ కేశవరెడ్డి పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గడ్డం స్వామి అనారోగ్య కారణాలతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డిల సహకారంతో స్వామి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి అరవై వేల రూపాయల చెక్కును స్వామి భార్య సుశీలమ్మకు సీనియర్ కాంగ్రెస్ యువ నాయకులు బత్తుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజ



**విశ్వంభర, ఇనుగుర్తి:** మానుకోట జిల్లా ఇనుగుర్తి మండలం చిన్నాగారం కు చెందిన అయ్యప్ప మాల ధారణ స్వాములు అత్యంత నియమ నిష్టాగరిష్టలతో దీక్ష సాగించారు. మండలం రోజులు పూర్తికావస్తున్న దృష్ట్యా గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రముఖ గురుస్వామి వేదమంత్రోచ్ఛరణల మధ్య బంధువులు గ్రామస్తుల సమక్షంలో బుధవారం ఇరుముడి ధరించారు. అయ్యప్ప శరణు ఘోష మారు మ్రోగగా స్థానిక మహిమాన్విత తల్లి శ్రీ ముత్యాలమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి బిక్ష స్వీకరించారు. అనంతరం స్వాములు కొందరు శబరిమలకు,మరికొందరు ద్వారకా పూడి కి తరలి వెళ్లారు. బయలుదేరిన వారిలో గురుస్వాములు బమ్మెర సంపత్ గౌడ్, గుండ్ల సుధాకర్ నాయిని వెంకన్న కుమార్ నరేష్ పోలోజు శివ నరేష్ బత్తి పట్ల కుమార్, ఎలేందర్, బానోతు నరేష్, కొండపర్తి సంతోష్, బైర సంతోష, కొత్తపల్లి మహేష్, పత్తి పట్ల అశోక్, మణి, చిర్రబోయిన దేవరాజు, గుర్రం రాజేష్, రాకేష్, అయ్యప్ప రెడ్డి, దేవేందర్, వెంకన్న, ఉన్నారు.

## భూ నిర్వాసితుల ఆత్మహత్యాయత్నం



**విశ్వంభర, భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం లో నిర్మిస్తున్న చిన్న కాళేశ్వరం కెనాల్ పనుల్లో భాగంగా భూ నిర్వాసితుల్లో ఒకరు పురుగుల మందు తాగి ఆత్మహత్యానికి పాల్పడ్డారు. మండల కేంద్రంలోని ఎల్కేశ్వరం గ్రామానికి చెందిన రైతు రాళ్లబండి మల్లయ్య భార్య రాళ్లబండి కమల తమ భూముల నుండి కెనాల్ వెళ్తుండడంతో తమకు నష్టపరిహారం ఇవ్వకుండా పోలీసులను పెట్టి పనులు చేపడుతున్నారని, నాలుగు రోజుల నుంచి అడ్డుకుంటున్%శ్రీవ% పట్టించుకునే వారు లేరని మనస్థాపానికి గురై పురుగుల మందు తాగింది. బంధువులు 108 కు సమాచారం ఇవ్వడం తో మహాదేవపూర్ ఆసుపత్రి కి తరలించి ప్రథమ చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో వరంగల్ తరలించారు.

## రైలు పట్టాలపై ప్రాణాలతో పసి బాలుడు



**విశ్వంభర, భూపాలపల్లి:** అసలు వీళ్లు మనుషు లేనా.? రానురానూ మానవత్వం కూడా మంట గలిసిపోతోంది, కొందరు అమ్మతనానికి మచ్చ తెచ్చి పెడుతున్నారు. కొందరయితే జాలి, దయ అనే వాటిని మరిచి, పాశవికంగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఓ దారుణ ఘటన తెలంగాణలోని పెద్దపల్లిలో చోటు చేసుకుంది. పెద్దపల్లి లోని కూనారం గేటు సమీపంలో ట్రాక్ మధ్యలో రెండు నెలల వయస్సు ఉన్న మగ శిశువును గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసి వెళ్ళి పోయారు. రైల్వే సిబ్బందికి పసికందు ఏడుపు వినిపిం చడంతో పోలీసులకు సమాచారం అందించారు. రామగుండం రైల్వే సీఐ సురేష్ గౌడ్ తన సిబ్బంది తో వచ్చి శిశు వును ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లి చికిత్స అందించారు. అయితే శిశువు ఆరోగ్య పరిస్థితి బాగానే ఉందని వైద్యులు తెలిపారు. స్థానిక పోలీసులకు రైల్వే పోలీసులు సమాచారం అందించి ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. పట్టాలపై శిశువును వదిలి వెళ్లిన వారికి కఠినమైన శిక్షలు వేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నవ మాసాలు మోసి, జన్మనిచ్చిన తల్లి కూడా తన బిడ్డను వదులుకోవడానికి ఎలా ఒప్పుకుందని ఇంత కర్కషత్వం ఎందుకని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇలాంటి ఘటనలు చూసినప్పుడు ఇలాంటి వారి కంటే, జంతువులే బెటర్ అని అనిపిస్తోందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభిం చారు. పరిసర ప్రాంతంలోని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు. అధికా రులు ఆ సమయంలో రైళ్ల రాకపోకలు లేకపోవడంతో చిన్నారి ప్రాణం దక్కిందని పోలీసులు తెలిపారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చు

ట్రాఫిక్ అదనపు ఇన్స్పెక్టర్ నాగరాజు



**విశ్వంభర, ఎల్బీనగర్:** ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని ఎల్బీనగర్ ట్రాఫిక్ అదనపు ఇన్స్పెక్టర్ నాగరాజు అన్నారు. బుధవారం చైతన్యపురిలోని నారాయణ కళాశాలలో ట్రాఫిక్ నియమ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేయరాదని అన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాల నడపొద్దని సూచించారు. మద్యం తాగి వాహనం నడిపితే జైలు శిక్ష అనుభవించాల్సి వస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాల గురికాకుండా వారి గమ్యస్థానాన్ని చేరుకోవచ్చు అన్నారు.

## ట్రై సైకిళ్ల కోసం దివ్యాంగుల దరఖాస్తులకు ఆహ్వానం

**విశ్వంభర, భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దివ్యాంగులకు మూడు చక్రాల సైకిల్ లు పంపిణీ కై జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయానికి వచ్చాయని జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఇట్టి సైకిల్లు కావలసిన దివ్యాంగులు జిల్లా సంక్షేమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాల కోసం 9652311804 నెంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



**విశ్వంభర, భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా బాగిర్దిపేట దుర్గ భవాని ట్రేడర్స్ రైస్ మిల్లులో అక్రమంగా నిలువ చేసిన 453 క్వింటాల్ల పీడీఎస్ రైసును టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రైస్ మిల్ యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్న పోలీసులు



**విశ్వంభర, భూపాలపల్లి:** మంథని నియోజకవర్గంలో పోలీసులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ రామగిరి మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్ ఆరోపించారు. బుధవారం సెంటినరీ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథనిలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని విమర్శించారు. అనుమతి అడిగితె ఇవ్వరని సమావేశం అయితే అక్రమంగా కేసులు పెట్టి వేదిస్తారని పేర్కొన్నారు. సెంటినరీ కాలనీలో ఈ నెల 9న జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత అతిథిగా సమావేశానికి చట్టభద్దంగా అనుమతి కోరితే మంత్రి ఆదేశాల మేరకు పోలీసులు అనుమతి నిరాకరించారని అన్నారు. ప్రతిపక్షాల గొంతునొక్కే కుట్రలు జరుగుతున్నాయని, కవితక్క సమావేశానికి అనుమతి నిరాకరించడం ప్రభుత్వ పిరికిపంద చర్య అని విమర్శించారు. నియంత పాలన ఎంతోకాలం సాగదని, ప్రజాక్షేత్రంలో భంగపాటు తప్పదని హెచ్చరించారు.

## కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న సింగరేణి జీఎం



**విశ్వంభర, భూపాలపల్లి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం వివిద గనులలో విధులు నిర్వహిస్తున్న కొంతమంది సింగరేణి కార్మికులకు వారు వివిధ కేటగిరీలలో పని చేసినప్పటికీ ఆ యాక్టింగులు కట్టకపోగా వాళ్లకు ప్రమోషన్ల పేరుతో లైన్మెన్ కోల్ కట్టర్ లెటర్స్ వారికి ఇష్టం లేకున్నా బలవంతంగా ప్రమోషన్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అని అన్నారు. ఈ విషయంలో అప్పటి జనరల్ మేనేజర్ కి మేము చెయ్యని పనికి బలవంతంగా మాకు వివిధ గనుల అధికారులు లైన్ మెన్ కోల్ కట్టర్ యాక్టింగ్ లు సృష్టించి ప్రమోషన్ల పేరుతో బలవంతంగా మాకు ఉత్తర్వులు జారీ చేశారని కార్మికులు విన్నవించారు.దానికి స్పందించిన జనరల్ మేనేజర్ వారికి ఇచ్చిన ప్రమోషన్ లెటర్లను క్యాన్సల్ చేసారు.ఇప్పుడు నూతనంగా వచ్చిన జనరల్ మేనేజర్ గత 2 సంవత్సరాల క్రితం క్యాన్సల్ అయిన ప్రమోషన్లను బలవంతగా కార్మికులకు ఇవ్వాలని వివిధ గనుల మేనేజర్లకు ఉత్తర్వులు జారీ చేశారు.గనుల మేనేజర్లు గత నెల రోజుల క్రితం దాదాపుగా 20 మంది కార్మికులకు ప్రమోషన్ లెటర్లు ఇచ్చారు. మేము ఆ పని చేయలేమని ప్రస్తుతానికి మేము చేస్తున్న వివిధ డిజినేషన్లలో పనిచేస్తామని మొరపెట్టుకున్నప్పటికీ జనరల్ మేనేజర్ వినిపించుకోవడం లేదు అని అన్నారు. ఈ విషయంలో గుర్తింపు ప్రాతినిత్య సంఘాల ఆఫీసుల చుట్టూ, జనరల్ మేనేజర్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నప్పటికీ వారికి బలవంతం గా ఇచ్చిన లెటర్లను క్యాన్సల్ చేయడం లేదు అని అన్నారు. సింగరేణి సంస్థలో ఇప్పటికే కొంతమంది అధికారులు ఆ పనుల మీద అవగాహన లేని కార్మికుల తోటి పనులు చేయించి కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారు అని అన్నారు. జనరల్ మేనేజర్ కార్మికులకు బలవంతంగా ఇచ్చిన ప్రమోషన్ లెటర్స్ క్యాన్సిల్ చేసి వారిని వీధుల్లోకి తీసుకోవాలని తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యూఎస్ రాష్ట్ర నాయకులు నీరాటి రాజన్న, జైపాల్ సింగ్ , కాసర్ల ప్రసాద్ రెడ్డి, దాసరి జనార్ధన్, నామాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కలగానే మినీ స్టేడియం..?



**విశ్వంభర, భూపాలపల్లి:** మినీ స్టేడియం కాటారం ప్రజల కల దానిని మంత్రి శ్రీధర్ బాబు నాశనం చేయవద్దని బీఆర్ఎస్ కాటారం మండల నాయకులు అన్నారు. కాటారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేవలం కాంట్రాక్టర్ ఇచ్చే కమిషన్ల కోసం కాంట్రాక్టర్ కు లబ్ధి చేకూర్చడానికి ప్రతిపాదిత స్టేడియం స్థలంలో ఐటీఐ, ఏటీసీ లకి స్థలాన్ని కేటాయించి, కొత్తగా ఇండోర్ స్టేడియం, మినీ స్టేడియం కి స్థలం అన్వేషణ చేస్తున్నాం అని కహానీలు ఎందుకు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో కాటారం గ్రామపంచాయతీ యువత ఒత్తిడితో స్థానిక అన్ని పార్టీల నాయకులు, కాటారం గ్రామపంచాయతీ ప్రజలు, వ్యాపారస్తుల తో కలిసి అప్పటి ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో తిమ్మనకుంట ను మినీ స్టేడియం గా ఏర్పాటు చేస్తూ అప్పటి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశాలు జారీ చేశారని అన్నారు.నేడు నువ్వు అధికారంలో కి వచ్చి ఆ స్థలం చుట్టూ నీ అనుచరులు వారు చేసిన కబ్జాల ను రక్షించుట కొరకు అందులో ఐటీఐ, ఏటీసీ కీ విద్యా వ్యాప్తి అంటూ వేరే ఎక్కడ స్థలం దొరకనట్టు ప్రభుత్వ స్థలమే లేనట్టు, ప్రతిపాదిత మినీస్టేడియం లోనే ఐటీఐ, ఏటీసీలను ప్రారంభించాలని చూస్తున్నావని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఆ స్టేడియం స్థలంలో స్టేడియాన్ని నిర్మించి, కాటారం ప్రజలకు అందుబాటులో ఉంచాలని అలాగే ఐటీఐ ని వేరే ప్రభుత్వ స్థలంలో నిర్మించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జోడు శ్రీనివాస్, రాముల కిరణ్, నరివెద్ది శ్రీనివాస్, జక్కు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల తీరు మార్చుకోవాలి

బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్



**విశ్వంభర, ఆమనగల్లు:** తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పైన కాంగ్రెస్ కార్యకర్తల దాడిని నిరసిస్తూ ఆమనగల్లు పట్టణంలో మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి రోడ్డుపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన తీరును మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని, పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్ర బీజేపీ ఆఫీస్ గేటు వద్ద దాడికి పాల్పడటం దుర్మార్గమనీ, బీజేపీ కార్యాలయం ముందు వరకు చేరుకుని రాళ్లు, కర్రలతో కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసుల సమక్షంలో, కార్యాలయం పైన, బీజేపీ కార్యకర్తలపైన దాడులు చేస్తుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారని, ప్రజాస్వామ్యంలో హింసా రాజకీయాలకు తావు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్, మున్సిపల్ ఛైర్మన్ రాంపాల్, వైస్ ఛైర్మన్ దుర్గయ్య, మున్సిపల్ కౌన్సిలర్స్ గోరటి నర్సింహా, సుందర్ శేఖర్, బైకని శ్రీశైలం యాదవ్, చెక్కల లక్ష్మణ్, దుద్దు కృష్ణ, చెన్నకేశవులు, కృష్ణ నాయక్ విక్రమ్ రెడ్డి, తల్లోజు విజయ్ కృష్ణ, కో ఆప్షన్ మెంబర్స్ మేడిశెట్టి శ్రీధర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్స్, ట్రేడర్స్ సహకరించాలి



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్లు మార్కెట్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శంగా నిలుపుతామని ఆమనగల్లు మార్కెట్ కమిటీ ఛైర్మన్ గీతా నర్సి%శీ% హ్మ అన్నారు. ఆమనగల్లు మార్కెట్ కార్యాలయంలో బుధవారం మార్కెట్ ఛైర్ పర్సన్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గీత నర్సి%శీ%హ్మ కు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. గీతను పూలమాలలు , శాలువాలతో రైస్ మిల్లు అసోసియేషన్ నాయకులు సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలకు లోబడి నడుచుకోవాలని సూచించారు. జీరో వ్యాపారానికి ఇక్కడ తావివ్వకూడదని కోరారు. మిల్లర్లు అందరూ విధిగా లైసెన్సులను రెన్యూవల్ చేయించుకోవాలని గీత కోరారు. ఈ ఏడాది ధాన్యం దిగుబడి బాగా వచ్చినందున మార్కెట్ ఆదాయం పెరిగేలా చూడాలన్నారు. మార్కెట్ అభివృద్ధికి ట్రేడర్లు , మిల్లర్లు సహకరించాలని కోరారు. మార్కెట్ లో రైతులకు మెరుగైన వసతులు కల్పించి ఇబ్బందులు లేకుండా చూస్తామని చెప్పారు. రైతులు పంట ఉత్పత్తులు మార్కెట్ యార్డులో విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు మిట్టపల్లి అంజయ్య, నాయకులు కండే పాండురంగయ్య, దోనోదుల సత్యం, అనిల్ రామకృష్ణ, కండే సుమన్ , కృష్ణయ్య , కరుణాకర్ , రాము , విష్ణువర్ధన్, శ్రీనివాస్, భాస్కర్, సత్యం , యాదయ్య, వెంకటయ్య ,ప్రకాష్ , మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ అరెస్ట్.. ఒక ఫేక్ అరెస్ట్




**విశ్వంభర, కరీంనగర్:** కరీంనగర్‌లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సైబర్ నేరాల వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు ఆన్‌లైన్ భద్రతను ప్రోత్సహించే లక్ష్యంతో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 500 మంది విద్యార్థులు మరియు అధ్యాపకులు హాజరైన కార్యక్రమంలో, ఆన్‌లైన్ వేధింపులు, గుర్తింపు దొంగతనం మరియు ఫిషింగ్ స్కామ్‌లతో సహా పలు రకాల సైబర్ నేరాల గురించి చర్చించిన ముఖ్య వక్తని ప్రదర్శించారు. ఆన్‌లైన్ ప్రపంచాన్ని సురక్షితంగా మరియు బాధ్యతాయుతంగా నావిగేట్ చేయడానికి అవసరమైన జ్ఞానం మరియు నైపుణ్యాలతో విద్యార్థులను శక్తివంతం చేయడం ఈ కార్యక్రమం లక్ష్యం. సైబర్ క్రైమ్ అవగాహనను ప్రోత్సహించడం ద్వారా, సురక్షితమైన మరియు మరింత సురక్షితమైన ఆన్‌లైన్ కమ్యూనిటీని రూపొందించడానికి కళాశాల దోహదపడుతుందని భావిస్తోంది. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ ఏసీపీ నర్సింహారెడ్డి, సునీల్ ఇన్‌స్పెక్టర్, సైబర్ క్రైమ్ సిబ్బంది వసీం అక్రమ్, వెంకటేష్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జీవితంలో 'క్యాలెండర్' పాత్ర కీలకం



**విశ్వంభర, ఇనుగుర్తి:** ప్రతి వ్యక్తి జీవితంలో క్యాలెండర్ పాత్ర కీలకమైనదని గాయత్రి గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత వద్దిరాజు కిషన్ అన్నారు. మండలంలోని అయ్యగారి పల్లి గ్రామానికి చెందిన మలిశెట్టి శోభన్ కు చెందిన శోభన్ ట్రావెల్స్-రైస్ మర్చంట్ క్యాలెండర్2025 ఇనుగుర్తి వద్దిరాజు స్వగృహంలో బుధవారం కిషన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తేదీలు వారాలు తదితర విషయాలు తెలుసుకోవడానికి కాలమానిని ఎంతగానో సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మామిడి శోభన్, బైరు అశోక్ గౌడ్, బుర్ర శ్రీనివాస్, బొల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.83 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**విశ్వంభర, ఆమనగల్లు:** ఆమనగల్ మునిసిపాలిటిలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి బుధవారం పర్యటించారు. పట్టణంలో గ్రంధాలయం ఎదుట ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 58లక్షల తో సీసీ రోడ్లు మరియు 25 లక్షల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు చేయుటకు శిలాఫలకాన్ని మున్సిపాలిటీ ఛైర్మన్ రాంపాల్ నాయక్ తో కలిసి ప్రారంబించినారు. ఈ కార్యక్రమంలో, వైస్ ఛైర్మన్ దుర్గయ్య, మునిసిపల్ కమీషనర్ వసంత, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పీసీసీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటి ఛైర్మన్ గీత నరసింహ డైరెక్టర్లు, మునిసిపల్ డి ఈ మరియు మునిసిపల్ ఏఈ. అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళాశాలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ బుంగ సంజీవ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామన్నపేట ఎస్.టి.ఓ పురుషోత్తం రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించి, తరువాత బహుమతులను ప్రధానం చేశారు. పురుషోత్తం రెడ్డిని, ప్రిన్సిపాల్ సంజీవ శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రసూనాదేవి, పున్నారావు, మాలె వెంకట్ రెడ్డి, మందడి వెంకట్ రెడ్డి, కిరణ్, నరసింహారావు, అశోక్, నగేష్, శ్రీకాంత్, ఉపేందర్ రావు, నిర్మల, కవిత, కరుణ, ఉమారాణి, నాగమణి, పరుశురాం, సుధాకర్ రెడ్డి, శ్రవణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రానికి చెందిన కొంపెల్లి విజయానందం కు మంజూరైన 60 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బుధవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ నాయకులు సీఎం సహాయ నిధి చెక్కును లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, నాయకులు ఆకవరపు మధుబాబు, గోదాస్ పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్, మొహమ్మద్ రెహాన్, పున్న అమర్, ఆముద లక్ష్మణ్, మహమ్మద్ మహబూబ్ అలీ, మిర్జా ఖదీర్ బేగ్, అనంత కుమార్, గొలుసుల ప్రసాద్, మొహమ్మద్ రిజ్వాన్, కేశవ్ దాస్, విజయ్, లవణం సాయి, మొహమ్మద్ అజార్, కొంపెల్లి సురేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరించేవారు శిక్షార్హులే

- ఆర్డీవో ఎన్.శ్రీనివాస్
- వయో వృద్ధులు సమాజ మార్గదర్శకులు
- ఈ దేశ సంపద ముందు తరాలకు విజ్ఞాన గనులు
- డీఎస్పీ రాములు

**విశ్వంభర, మెట్ పల్లి:** వయోవృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ భద్రత కల్పించాల్సిన బాధ్యత పిల్లలదేనని, వారిని విస్మరించేవారు శిక్షార్హులేనని మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్ అన్నారు. బుధవారం మెట్ పల్లి డివిజన్ కేంద్రంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ కార్యాలయంను కళానగర్ లో ఆర్డీవో, డి.ఎస్పీలు ప్రారంభించారు. అనంతరం స్థానిక స్వర్ణకార సంఘ సమావేశ మందిరంలో సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ మెట్ పల్లి డివిజన్ శాఖ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో వయో వృద్ధుల సంక్షేమ, రక్షణ చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. అసోసియేషన్ ముద్రించిన 2025 క్యాలెండర్లను ఆర్డీవో, డి.ఎస్పీ లు ఆవిష్కరించారు. సీనియర్ సిటీజేన్స్ గుర్తింపు కార్డులను వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా మెట్ పల్లి ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, డి.ఎస్.పి. రాములు, సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 14567 ఉందని, వారిని నిరాదరిస్తున్న, వేధిస్తున్న వారిపై ఫిర్యాదులు చేయవచ్చన్నారు. వేధింపులకు గురి చేసిన వారికి వయో వృద్ధుల సంరక్షణ చట్టం 2007 ప్రకారం 3 నెలల వరకు జైలు శిక్షతోపాటు జరిమానా విధించే వీలుందన్నారు. మెట్ పల్లి డి.ఎస్పీ రాములు మాట్లాడుతూ వయో వృద్ధులు సమాజ మార్గదర్శకులని, దేశ సంపద అని అన్నారు. పోలీసు శాఖ తరపున సీనియర్ సిటీజేన్స్ కు సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. సీనియర్ సిటీనేజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి



ఆశోక్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొందిన ఏకయిక సీనియర్ సిటీజేన్స్ అస్సోసియేషన్ తమదేనన్నారు. తమ అస్సోసియేషన్ ప్రతినిధులు జిల్లాలో వయోవృద్ధుల సంరక్షణ చట్టం అమలులో ప్రభుత్వం కు సహకరిస్తూ తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు, కూతుర్లు, కోడళ్లకు కౌన్సెలింగ్ లు చేస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. ఆదర్శ ప్రజా ఆర్డీవో గా మెట్ పల్లి ఆర్డీవో కొద్ది కాలానికే పేరు తెచ్చికున్నారని, వయోధికుల కేసుల పరిష్కారం లో నెంబర్ వన్ గా నిలిచారని కొనియాడారు. శాంతిభద్రతల పరిరక్షణ లో డి.ఎస్పీ రాములు సేవలు ఆదర్శనీయమన్నారు. ఇటీవల వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 లో సవరణలకు తమ రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహ రావు అభ్యర్థన మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వృద్ధులకు మరింత భరోసా కల్పించేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారన్నారు. మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ మెట్ పల్లి డివిజన్ లో నిరాదరణకు గురయ్యే వయోధికులు తమ అసోసియేషన్ ను సంప్రదిస్తే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా సీనియర్ సిటీజేన్స్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వి.ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్, మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, కోశాధికారి వెల్ముల ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షుడు ఎం.స్వామి, సీనియర్ సిటీజేన్స్ కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్యదర్శి రాజ్ మోహన్, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి, వడ్రంగి సంఘం అధ్యక్షుడు పి.చంద్రయ్య, మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కనీస పెన్షన్ రూ.9000 లకు పెంచాలి



**విశ్వంభర, హైదరాబాద్:** కనీస పెన్షన్ రూ.9000 లకు పెంచి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కరువుభత్యం చెల్లించాలనీ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఎన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన అసోసియేషన్ రాష్ట్ర సదస్సులో ఎంఎన్ రెడ్డి మాట్లాడుతూ ఎంప్లాయీస్ పెన్షన్ స్కీమ్' 95 పెన్షనర్ల రాష్ట్ర సదస్సు 78 లక్షల ఈపీఎస్ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించమని గతం లో ప్రధాన మంత్రికి, కార్మికశాఖా మంత్రికి అనేక సంవత్సరాల నుండి విజ్ఞప్తి చేస్తున్నా వారి నుండి సానుకూల స్పందన లేదు. 16 నవంబర్ 1995 నుండి ఈపీఎస్' 95 పెన్షన్ పథకం అమలు జరుగుతున్నది. ఈ పెన్షన్ పథకం ఉద్యోగులు కార్మికులు పొదుపు చేసుకున్న సొమ్మును కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అప్పగిస్తున్న ఫలితంగా మూడు దశాబ్దాలకు పైగా పనిచేసి లక్ష రూపాలయ జీతం పొందిన ప్రభుత్వ, సహకార రంగ సంస్థల ఉద్యోగులు రూ.2 వేల లోపు పెన్షన్ పొందుతున్నారు. వారు జీవించినంతకాలం ఎదుగు బొదుగు లేకుండా అదే పెన్షన్ పొందుతున్నారు. ఇది ఎంతటి బాధాకరమైన విషయమో గమనించగలరు. కనీస అవసరాలు కూడ తీర్చుకోలేని పెన్షన్తో దయనీయమైన స్థితిలో ఈపీఎస్ పెన్షనార్లు వున్నారని 2016 తీర్పు ప్రకారం హయ్యర్ పెన్షన్ ప్రయోజనం పొందిన వేలాది కార్మికుల నుండి చెల్లించిన పెన్షన్ డబ్బులను కూడ రికవర్ చేస్తున్నారు. ఈ తీర్పు వలన భారతదేశం న్యాయ వ్యవస్థపై ఉద్యోగులకు, కార్మికులకు విశ్వాసం సన్నగిలింది. తక్షణమే హయ్యర్ పెన్షన్ను వివక్షత లేకుండా అందరికీ అందజేయాలనీ డిమాండ్ చేశాడు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ కన్వీనర్ బ్రహ్మచారి, అధ్యక్షుడు నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన ప్రముఖులు ధర్మజన్, అతులదిగే, కేపీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కనీస పెన్షన్ రూ.5000లకు పెంపు కోసం దేశ వ్యాప్త ఉద్యమం




**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని ఎన్.పి.ఆర్.డి కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ 300 నుండి రూ.5000 లకు పెంచాలని, ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు ఇచ్చి 200 రోజులు పని దినాలు కల్పించాలని, దేశవ్యాప్త ఉద్యమం చేస్తున్నామని, ఫిబ్రవరి 10న వేలాది మంది వికలాంగులతో ఛలో ఢిల్లీ-వికలాంగుల మహాధర్నా నిర్వహిస్తున్నామని ఎన్.పి.ఆర్.డి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ 5000లకు పెంచాలని, అంత్యోదయ రేషన్ కార్డ్స్, ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డ్స్ ఇచ్చి 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల అధ్యక్షులు బలుగూరి ఆంజనేయులు అధ్యక్షతన చలో-డిల్లీ వికలాంగుల మహా ధర్నాకు సంబందించి కరపత్రం విడుదల చేయడం జరిగినది. ఈ కార్యక్రమనికి జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ హాజరై మాట్లాడుతూ, దేశంలో 2011 నుండి పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం 300 రూపాయలు మాత్రమే చెల్లిస్తుందని, నిత్యావసర సరకుల ధరలు 300 రేట్లు పెరిగాయన్నారు. ఈ కార్యక్రమములో ఎన్.పి.ఆర్.డి జిల్లా ఉపాధ్యక్షులు బలుగూరి ఆంజనేయులు, ఎన్.పి.ఆర్.డి మండల కార్యదర్శి గిరికల లింగస్వామి, మండల ఉపాధ్యక్షులు నాగు నరసింహ, పున్న శ్రీధర్, నోముల రవివర్మ, కస్తూరి చంద్రశేఖర్, నోముల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు భూములు ఇవ్వం



**విశ్వంభర, ఆమనగల్లు:** సమాచారం ఇవ్వకుండా గ్రీన్ఫీల్డ్ రోడ్డు భూ సర్వే పనులు ఎలా చేపడతారని రైతులు, వివిధ పార్టీల నాయకులు అధికా రులను నిలదీశారు. గ్రీన్ఫీల్డ్ రోడ్డు నిర్మాణానికి రెవెన్యూ అధికారులు సర్వే పనులు ప్రారంబించారు. రావిర్యాల ఔటర్రింగ్ రోడ్డు నుంచి ఫోర్త్ సిటీస్ సిటీని కలుపుతూ కందుకూరు, కడ్తాల, ఆమనగల్లు మండలాల మీదుగా నిర్మించుటకు సర్వే నిర్వహిస్తోంది. గ్రీన్ఫీల్డ్ రోడ్డు నిర్మాణానికి రెవెన్యూ అధికారులు రెండు రోజుల నుండి సర్వే పనులు చేస్తున్నారు. అధికారులు ముందస్తు జాగ్రత్తగా పోలీసుల భద్రత మధ్య సర్వే చేస్తుండగా ఆమనగల్లు మండలం సాకిబండ తండా రైతులు, కడ్తాల మండలంలో ఎక్కువయిపల్లి రైతులు సర్వే అధికారులతో ఘర్షణకు దిగారు పోలీసు లను ఎందుకు తీసుకొచ్చారని, దౌర్జన్యంగా రైతుల భూములు లాక్కుంటారా అని సమాచారం ఇవ్వకుండా సర్వే చేపట్టడం ఏంటని, మాకు అసలు రోడ్డే వద్దని మాజీ బీఆర్ఎస్ జడ్పీటీసీలు అనురాధ పత్యానాయక్, దశరథ నాయక్ మద్దతుతో భీష్మించుకుని కూర్చున్నారు. రైతుల ఆగ్రహాన్ని చూసిన అధికారులు పై అధికారులతో మాట్లాడి సర్వే ఆపేసి వెను తిరిగారు.

## కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీజేపీ నాయకులు



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీ కార్యాలయంపై దాడి చేసినందుకు నిరసనగా బీజేపీ నాయకులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను బుధవారం స్థానిక చౌరస్తాలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చన బోయిన దేవేందర్ యాదవ్ విచ్చేసి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి రాజకీయ పార్టీకి నిరసన తెలిపే హక్కు ఉంటుంది. ఇలా దాడులు చేసే విష సంస్కృతి కాంగ్రెస్ పార్టీ నాయకులను పెంచి పోషిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ నరసింహ గౌడ్, ఓబీసీ రాష్ట్ర నాయకులు తంగళ్ళ సత్తయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దాసోజు వెంకటాచారి, వంగరి రఘు, నందగిరి జగత్, గడ్డం స్వామి, జక్కర్తి బిక్షపతి, ఉష్కాగుల గిరిబాబు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ, ఎలిజాల శ్రీను, ఆత్కూరి రాములు, నరేందర్, శ్రీను, వెంకటేష్, ఇంద్రసేనారెడ్డి, మంజునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ఐబీలో రైతు సంబరాలు



**విశ్వంభర, సంగారెడ్డి:** సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున ఖర్గే నాయకత్వం లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు కాబినెట్ మంత్రులు రైతు భరోసా రూ. 12,000లు చేయాలని నిర్ణయించిన సందర్భంగా బుధవారం సంగారెడ్డి ఐబీ లో రైతు సంబరాల కార్యక్రమం నిర్వహించారు. టీజీఐజీ ఛైర్మన్, సంగారెడ్డి పార్టీ జిల్లా అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి నియోజకవర్గ రైతులతో కలసి సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అన్నారు. రైతు భరోసా రూ.12,000లు చేసినందుకు సంగారెడ్డి నియోజకవర్గ రైతులు సంతోషంగా ఉన్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి ఆంజనేయులు సీడీసీ ఛైర్మన్ రాంరెడ్డి సంగారెడ్డి మార్కెటింగ్ ఛైర్మన్ రామచందర్ నాయక్ సదాశివపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ సదకుల కుమార్ ఆత్మ కమిటీ ఛైర్మన్ మాజీ గ్రంథాలయ ఛైర్మన్ తోపాజి అనంతకిషన్ ప్రభు, సదాశివపేట మండల ప్రెసిడెంట్ సిద్దన్న కంది పార్టీ మండల ప్రెసిడెంట్ మోతి లాల్ నాయక్, సదాశివపేట పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కూన సంతోష్ వెంకట్, చిత్తరి యాదగిరి, కసిని రాజు, కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## బహుళ లక్ష్యాలతో స్పాడెక్స్ మిషన్

**ఎన్.ఆర్.ఎస్.సీ పూర్వ డిప్యూటీ డైరెక్టర్ పద్మజ**



**విశ్వంభర, సంగారెడ్డి:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) డిసెంబర్ 30న అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పాడెక్స్ మిషన్ బహుళ లక్ష్యాలతో కూడుకున్నదని, భవిష్య పరిశోధనలకు మరింత ఊతమిచ్చేదని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ (ఎన్.ఆర్.ఎస్ సీ) పూర్వ డిప్యూటీ డైరెక్టర్ పద్మజ యలమంచిలి పేర్కొన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇస్రో సంచలనాత్మక స్పాడెక్స్ మిషన్ తో సంబంధం ఉన్న అనేక సాంకేతిక సవాళ్లను ఆమె వివరించారు. స్పాడెక్స్ మిషన్ కేవలం ఉపగ్రహ ప్రయోగం మాత్రమే కాదని, స్పేస్ డాకింగ్ ప్రయోగంపై దృష్టి సారించిన సమగ్ర చొరవను సూచిస్తోందని పద్మజ ఉద్ఘాటించారు. పలు స్టార్టప్ లు, విశ్వవిద్యాలయాల సహకారంతో మొత్తం 24 పేలోడ్లతో ఇస్రో చేపట్టిన ఈ మిషన్ విజయవంతమైతే ఉపగ్రహ తనిఖీ, మరమ్మతు, అంతరిక్ష శిథిలాల తొలగింపు, మానవ అంతరిక్ష కార్యక్రమాలు, అంతరిక్ష కేంద్రాల నిర్మాణం, ఫార్మేషన్ ఫ్లయింగ్ తో సహా అనేక క్లిష్టమైన విధులను సులభతరం చేస్తుందన్నారు. అధునాతన డాకింగ్ మెకానిజమ్స్, సెన్సార్లు, యాక్యుయేటర్లు, ఖచ్చితమైన కక్ష్య నిర్ధారణ అల్గారిథమ్, స్వతంత్ర (అటానమస్) డాకింగ్ అల్గారిథమ్, ఇంటర్-శాటిలైట్ కమ్యూనికేషన్, పవర్ ట్రాన్స్ ఫర్ మెకానిజమ్స్ తో సహా స్పేస్ డాకింగ్ లో చేపట్టే పలు వినూత్న సాంకేతికతలను పద్మజ వివరించారు. చివరగా విద్యార్థులు లేవనెత్తిన పలు సందేహాలను కూడా నివృత్తి చేశారు. తొలుత, ఏరోస్పేస్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అక్తర్ ఖాన్ అతిథిని స్వాగతించి, సత్కరించగా, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ ఎస్. కిషోర్ కుమార్ వందన సమర్పణ చేశారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

**వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**విశ్వంభర, వరంగల్:** ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు సత్వరమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా నర్సంపేట ఏసీపీ కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం తనిఖీ చేసారు. తనిఖీ భాగంగా ఏసీపీ కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం ఏసీపీ కార్యాలయము నకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అరా తీసారు. పాటు గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు దర్యాప్తు జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ ఏసీపీ కిరణ్ కుమార్ ను అడిగి తెలుసుకొవడంతో పాటు పెండింగ్‌లో వున్న ఎస్టీ ఎస్సీ కేసులు ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులతో పరిశీలించడంతో పాటు మావోయిస్టు ప్రాబల్యంపై పోలీస్ కమిషనర్ ఆరా తీసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులతో కల్సి ఏసీపీ కార్యాలయము ప్రాంగాణంలో మొక్కలను నాటారు. ఈ తనిఖీలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ ఈ ఏ.ఎస్పీ మానాన్ భట్, ఏసీపీ కిరణ్ కుమార్ నర్సంపేట డివిజనల్ పోలీస్ అధికారులు ఇన్స్‌స్పెక్టర్ జి. రమణ మూర్తి, దుగ్గొండి, నెక్కొండ రూరల్ సర్కిల్ ఇన్స్ స్పెక్టర్లు సాయి, రమణ, చంద్రమోహన్, ఎస్.ఐ లు అరుణ్ కుమార్, రవి, మహేందర్, గోవర్ధన్, రాజేష్ రెడ్డి, రఘుపతితో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దొంగను 24 గంటల్లోనే పట్టుకున్న పోలీసులు




**విశ్వంభర, మహబూబాబాద్:** నరసింహులపేట మండల కేంద్రంలోని ఓ ఇంట్లో జరిగిన భారీ చోరీ కేసులో అదే గ్రామానికి చెందిన కోటగిరి రవిని పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుండి 26 లక్షల 50 వేల విలువగల 28 తులాల బంగారం, 4.5 కేజీల వెండి ఆభరణాలు, 8.90 లక్షల నగదు స్వాధీన పరచుకున్నామని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మీడియాకు తెలిపారు. ఈ దొంగతనం చేసిన వ్యక్తిని 24 గంటల్లో పట్టుకున్న సీసీఎస్, సివిల్ పోలీసులను ఎస్పీ అభినందించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో టౌన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ నిందితుని అరెస్టు యొక్క పూర్తి వివరాలను వెల్లడించారు. నరసింహులపేటకు చెందిన ఏరనాగి సీతారాములు తన ఇంట్లో దొంగతనం జరిగిందని దరఖాస్తు ఇవ్వగా దర్యాప్తు ప్రారంభించి విచారిస్తున్న క్రమములో కోటగిరి రవి పై అనుమానం రాగా, అతనిని పోలీసులు అదుపులో తీసుకొని విచారించగా నేరము ఒప్పుకొన్నాడని తెలిపారు. కొంతకాలంగా కొన్ని అప్పులు, ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న రవి ఎలాగైనా తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని చెడు ఉద్దేశంతో ఈనెల 6 న మధ్యాహ్నం ఇంటి పక్కనే నివసించే ఏరనాని సీతారాములు ఇంట్లో డబ్బులు, బంగారు ఆభరణాలు ఉన్నాయని, అతను గత కొద్ది సంవత్సరాలుగా వడ్డీ వ్యాపారం చేస్తున్నాడు కాబట్టి ఎలాగైనా వారింట్లో చోరీ చేయాలనే ఉద్దేశంతో ఎవరూ లేని సమయంలో దొంగలించి, పొలం వద్ద ఉన్న ఒక రూమ్ లో దొంగతనం చేసిన సొమ్ముల మూటను దాచిపెట్టినట్లు నేరం ఒప్పుకున్నాడు. నిందుతున్ని రిమాండ్ కు తరలించి, రికవరీ చేసిన సొత్తును భాదితునికి అందజేస్తామని ఎస్పీ మీడియాకు తెలిపారు.

## మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు మంత్రి కొండ సురేఖకు ఆహ్వానం



**విశ్వంభర, హైదరాబాద్:** హైదరాబాద్ లోని బంజారాహిల్స్ మంత్రుల నివాసం నందు ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవాలు–2025 పురస్కరించుకొని ఈ నెల 11 నుండి 18 వరకు జరిగే ఉత్సవాల సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి అటవీ దేవాదాయ ధర్మాదాయ పర్యావరణ శాఖల మంత్రి కొండా సురేఖ ని వేదమంత్రాలు నడుమ శాలువా సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టేస్కాబ్ ఛైర్మన్ మర్నేని రవీందర్ రావు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లీగల్ సెల్ వైస్ ఛైర్మన్ నిమ్మానీ శేఖర్ రావు, కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ చోటు, జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, కర్ర హరీష్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, కత్తి సుధీర్ గౌడ్, ఉత్సవ ఆలయ కమిటీ ఛైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ ఈవో నాగేశ్వరరావు, పండితులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనల అవగాహన

**విశ్వంభర, వరంగల్:** ఇస్లామియా హైస్కూల్ లో 8,9,10 తరగతి విద్యార్థులకు వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ ట్రాఫిక్ నియమాల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ విద్యార్థులకు ట్రాఫిక్ నియమాల గురించి వివరిస్తూ మీ పేరెంట్స్ టూవీలర్ పై వెళుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రాంగ్ రూట్లో వెళ్లకూడదని, వెహికల్ సంబంధించి డాక్యుమెంట్స్ అన్ని కలిగి ఉండాలని, మైనర్లు ఉంటే డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, డ్రైవింగ్ చేయడానికి లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రమాదకరంగా రాష్ డ్రైవింగ్ చేయరాదని, త్రిబుల్ రైడింగ్ చేయొద్దని చెప్పి, ఇట్టి విషయాలు కూడా మీ పేరెంట్స్ తో డిస్కస్ చేయాలని హెల్మెట్ పెట్టుకుంటేనే స్కూల్ కి తీసుకెళ్లాలని విద్యార్థులకు వివరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ సీఐతో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ రానా ఫీరుదౌజ్, కరస్పాండెంట్ అంజాద్ అలీ, హెచ్.సీ సర్దార్ అలీ, పీసీ రమేష్, ఆసిఫ్ లు పాల్గొన్నారు.

## హామీలు అమలు చేయకపోతే గద్దె దించుతాం



**విశ్వంభర, సిద్దిపేట:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాలకృష్ణ, ఎల్లారెడ్డి ఫైర్ అయ్యారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, లేకపోతే గద్దె దించుతామని హెచ్చరించారు. సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం జక్కాపూర్ గ్రామంలో హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పూటకో మాట చెబుతూ రైతులు, ప్రజలను మోసం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులపై అక్రమంగా కేసులు పెడుతుందని మండిపడ్డారు. ధర్నాలో మాజీ సర్పంచ్ లు ఆంజనేయులు, పరశురాములు, మాజీ ఎంపీటీసీలు బాల్ రెడ్డి భానుచందర్, పార్టీ సీనియర్ నాయకురాలు కొంపెల్లి పద్మ, నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషి ఫలితం.. రైతుల భూ సమస్య పరిష్కారం



**విశ్వంభర, నెల్లికుదురు:** మానుకోట నియోజకవర్గం లోని నెల్లికుదురు మండలం ఆలేరు, పూర్వ నెల్లికుదురు ప్రస్తుత కేసముద్రం మండలం లోని నారాయణపురం రైతుల భూ సమస్యకు ఎమ్మెల్యే డా.భూక్య మురళీ నాయక్ కృషి తో ఊరట లభించింది. గత ప్రభుత్వ తప్పిదం వలన పట్టాదారుకాలంలో అడవి/ ఫారెస్ట్ అని వస్తోందని సంబంధిత రైతులు ఎమ్మెల్యే మురళీ నాయక్ దృష్టికి తీసుకువచ్చారు. దీంతో సమస్యను ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు జిల్లా రెవెన్యూ అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి అవి పట్టా భూములుగా నిర్ధారించి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే మురళీ నాయక్ అర్హులైన రైతులకు పట్టాలు జారీ చేయాలని సంబంధం లేని వ్యక్తుల పేరిట భూములు తారు మారు కాకుండా చూడాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కోరారు. త్వరలోనే ఈ సమస్య పరిష్కారం అవుతుందని ఎలాంటి అవినీతికి తావులేకుండా సమస్యను పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి తెలిపారు.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఏసీపీ మధుసూదన్ రెడ్డి

**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఎస్ ఎన్ పీ ఎల్ సీజన్ 4 పోటీలను ప్రారంభించిన చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి, సీఐ రాములు, ఆటలతో ఆరోగ్యం తో పాటు, మానసిక ఉల్లాసం, నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ఆటలు భాగం కావాలని, నాయకత్వం లక్షణాలు పెరుగుతాయి అని ఏసీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ స్పాన్సర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దంగుల నర్సింహా, మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ ఎంపీపీలు గుత్తా ఉమా ప్రేంచందర్ రెడ్డి, వాంకొడుతు బుజ్జి, మాజీ జడ్పీటీసీ వీరమళ్ళ భానుమతి వెంకటేష్ గౌడ్, కారంతోతు బిక్షపతి నాయక్, మన్నే నర్సిరెడ్డి, మునగాల రమణ రెడ్డి, దోనూరి జైపాల్ రెడ్డి, రాచకొండ రమేష్ బాబు, కోన్ రెడ్డి నర్సింహా, బానోతు కిషన్, ఉప్పల కృష్ణ, ముద్దంగుల శ్రీను పాల్గొన్నారు.

# జైళ్లను మరమ్మత్తులు చేయడానికి ప్రభుత్వం సన్నద్ధం

**జైళ్ల శాఖ వార్షిక నివేదికను విడుదల చేసిన డీజీ సౌమ్య మిశ్రా**



**విశ్వంభర, మలక్ పేట్:** తెలంగాణ రాష్ట్రంలో ఉన్న జైళ్లను మరమ్మత్తులు చేయడానికి ప్రభుత్వం సన్నద్ధం అవుతుందని జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా అన్నారు. బుధవారం చంచల్ గూడ లోని జైళ్ల శాఖ సికాలో ఏర్పాటు చేసిన సమావేశంలో వార్షిక నివేదికను వెల్లడించారు. ఈ సందర్భంగా సౌమ్య మిశ్రా మాట్లాడుతూ చివరిసారిగా 2019 లో అన్యూల్ మీట్ ఏర్పాటు చేశాం అని తెలిపారు. 2024 లో జైల్ అదాలత్ లో 1,045 లో అవకాశం కల్పించాం అని 2,650 మంది ఖైదీలు స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో ట్రైనింగ్ తీసుకుంటున్నారు అని అన్నారు. సత్ప్రవర్తన కలిగిన ఖైదీలను 213 మందిని విడుదల చేశాం అని తెలిపారు. జైల్లో ఉండి 750 మంది డిగ్రీ పూర్తి చేశారని, 225 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్ట పొందారని తెలిపారు. 2024 లో 8 మంది ఖైదీలకు బ్యాంక్ లోన్స్ ఇచ్చాం అని జైల్లో ఉన్న ఖైదీల ద్వారా ఇంటికి అవసరమైన పరికరాలను ఖైదీలతో తయారు చేయించడం జరిగిందన్నారు. ఖైదీల నుండి టైలరింగ్, ప్రింటింగ్ ప్రెస్, బేకరి యూనిటీ, పౌల్ట్రీ వంటి పరిశ్రమలు ఏర్పాటు చేశాం. జైల్లో ఉన్న ఖైదీలకు ఉపాధి కల్పనకు అవసరమైన జాతీయ చమురు కంపెనీలతో 29 అవుట్ లే అవుట్ లెట్ల ను ఏర్పాటు చేశాం. 2024 లో జైల్ శాఖలో 126 మందిని రిక్రూట్ చేశాం. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జైళ్ల శాఖలో 58 మందికి పదోన్నతులను కల్పించాం. త్వరలో మధిర లో సబ్ జైల్ వస్తుంది అని అన్నారు. కొత్తగా వచ్చిన క్రిమినల్ చట్టాల బుక్ ను తెలంగాణ జైళ్ల శాఖ నల్సార్ యూనివర్సిటీ సహకారంతో సిద్ధం చేశాం. నుమయిష్ ఎగ్జిబిషన్ లో మా స్టాల్ ఏర్పాటు చేశాం. గతంలో నుమయిష్ ఎగ్జిబిషన్ లో మా స్టాల్ కి తెలంగాణ ప్రభుత్వం అవార్డు ఇచ్చారని తెలిపారు. జైల్లో ప్లాస్టిక్ రహిత జైల్ గా చేస్తున్నామని, కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్ బానిసైన వారికి సెంటర్లో ఏర్పాటు చేశారని డీజీ సౌమ్య మిశ్రా తెలిపారు. హైదరాబాద్, చర్లపల్లి, సంగారెడ్డి, నిజామాబాద్, త్వరలోనే సెంటర్లో అందుబాటులోకి రానున్నాయని ఆమె అన్నారు. ఈ సమావేశంలో జైళ్ల శాఖ ఐజి లు రాజేష్, మురళీ బాబు, డీఐజీలు డా. డి. శ్రీనివాస్, సంపత్, జైలు పర్యవేక్షణ అధికారులు శివకుమార్ గౌడ్, రామ చంద్రం, వెంకట లక్ష్మీ పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య**



**విశ్వంభర, వరంగల్:** ప్రస్తుతం దేశంలో డ్రగ్స్ ప్రధాన సమస్యగా మారిందని, విద్యార్థులు, యువత ఎక్కువగా మాదక ద్రవ్యాలకు బానిసవుతున్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఒక రోజు డ్రగ్ అవేర్నెస్ కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలంటే చిన్నతనం నుంచే అవగాహన ముఖ్యమని తెలిపారు. డ్రగ్స్ అంటే కేవలం గంజాయి, కొకైన్ వంటివి మాత్రమే కాదని ఆల్కహాల్, సిగరెట్ వంటివి కూడా డ్రగ్స్ కిందకే వస్తాయని తెలిపారు. ముందుగా సరదాగా మొదలు పెట్టి తర్వాత వాటికీ బానిసలుగా మారుతున్నారని వెల్లడించారు. ఇలాంటి వాటికీ దూరంగా ఉండాలంటే మన మీద మనకు నియంత్రణ ఉండాలని సూచించారు. యువత ముఖ్యంగా విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్, నార్కోటిక్, ఇతర జిల్లా అధికారులు, యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ దగ్ధం




**విశ్వంభర, మహబూబాబాద్:** మోడీ ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీ ప్రకారం పంటల గిట్టుబాటు ధరల సమగ్ర చట్టం (ఎంఎస్ పీ) అమలు చేయాలని పంజాబ్ రాష్ట్రంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) నాయకులు జగత్ సింగ్ దాల్లెవాల్ గత 45 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష నిర్వహిస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ కార్యవర్గం పిలుపులో భాగంగా మహబూబాబాద్ పట్టణంలోని స్థానిక తాహసీల్దార్ కార్యాలయం ముందు కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. అనంతరం కార్యక్రమానికి అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ జడ సత్యనారాయణ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడారు. రైతులు దేశ రాజధాని ఢిల్లీలో ఆందోళనకు బయలుదేరుతుండగా వారిని దిగ్బంధనం చేసి ఢిల్లీ సరిహద్దులో అడ్డుకోవడంతో ఎస్ కే యం నాయకులు జగత్ సింగ్ దలైవాల్ ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోవడం జరిగింది. నేటికి 45 రోజులు కావస్తున్న కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోషణీయమని ఆవేదన వ్యక్తం చేశారు. లేనియెడల ఆందోళనలు తీవ్రతరం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి కామ్రేడ్ నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్, జిల్లా నాయకులు ఊడుగుల లింగన్న, భానోత్ నరసింహ, చిర్ర యాకన్న, గజ్జి లింగన్న, అడ్డూరి వెంకన్న, వెంకన్న, చింత వెంకన్న, రామచంద్ర మురళీ, మురళీకృష్ణ కోటేష్ పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడదాం

**ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**విశ్వంభర, బషీర్ బాగ్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. ముంబై పర్యటనలో భాగంగా రెండవ రోజు ముంబాయి దాదర్ లో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సమాధి చైత్య భూమిని నల్గొండ జిల్లా గౌర్రె కాపరుల సహకార సంఘం మాజీ ఉపాధ్యక్షులు మల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జహంగీర్, కురుమ సంఘం ముంబై ప్రతినిధులతో కలిసి సందర్శించడం జరిగింది. బాబా సాహెబ్ అంబేద్కర్ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి కొవ్వొత్తులను వెలిగించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మార్గదర్శకంలో నడుస్తూ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా గౌర్రె కాపరుల సహకార సంఘం ఉపాధ్యక్షులు మంగ సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జహంగీర్, కురుమ సంఘం ముంబై గౌరవ అధ్యక్షులు పుప్పాల సత్తయ్య, జట్ట కృష్ణ, కుండే చంద్రయ్య, జూకంటి రామ్ చందర్, అధ్యక్షుడు గవ్వల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఐల చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి మోటెసిద్దులు, కోశాధికారి కంచర్ల గణేష్, సలహాదారులు మలగ వెంకటేష్, గాదరి మల్లేష్, పుప్పాల చిన్న సత్తయ్య, నోముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పునరావాసం కొల్పోయిన భాదితులకు ప్లాట్లు పంపిణీ

**అదనపు కలెక్టర్ శ్రీనివాస్**



**విశ్వంభర, చింతపల్లి:** శివన్నగూడెం రిజర్వాయర్ నందు ముంపుకు గురైన మర్రిగూడ మండలం నర్సిరెడ్డి గూడెం గ్రామంలో పునరావాసం కొల్పోయిన భాదితులకు చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సుమంగళీ ఫంక్షన్ హాల్ లో బుధవారం ప్లాట్లు కేటాహింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసులు హాజరై పునరావాసం కొల్పోయిన వారికి డ్రా పద్ధతిలో ప్లాట్ల లను కేటాయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్వహిస్తున్న ప్రాజెక్టుల కింద ఇండ్లు, భూములు కోల్పోతున్న నర్సిరెడ్డిగూడెం గ్రామ ప్రజలకు 289 భూ నిర్వాసితులకు చింతపల్లి మండల కేంద్రంలోని 154 సర్వే నెంబర్లో లే అవుట్ చేసి ప్లాట్ కేటాయించడం జరిగిందన్నారు. అనంతరం రైతుల సలహాలు సూచనలు అడిగి తెలుసుకున్నారు. భూ నిర్వాసితులకు డ్రా పద్ధతిలో ప్లాట్లను కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి, ఈఈ రాములు, డీఈ కాసిం, ఏఈ రఘు, మర్రిగూడ ఎమ్మార్వో శ్రీనివాస్, చింతపల్లి ఎమ్మార్వో రమాకాంత్ శర్మ, ఆర్ఐ లు సునీత, రామారావు, మండల సర్వేయర్ రతన్ లాల్, రెవిన్యూ , ఇరిగేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



**విశ్వంభర, త్రిపురారం:** త్రిపురారం మండల కేంద్రంలోని రైతు వేదికలో కల్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలోనాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని 72మంది లబ్ధిదారులకు మంజూరు అయిన 72,03,853 రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రశంసించారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని, సమాజంలోని ప్రతి వర్గానికి ఆర్థిక భద్రత కల్పించడం లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ధనావత్ భాస్కర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ గౌరవ సలహాదారులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, బిట్టు రవికుమార్, అనుముల వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భరత్ రెడ్డి, సోమయ్య, పలువురు ఇతర నాయకులు, మండల తహల్సిదారు, ప్రభుత్వఅధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్, రాహుల్ క్షమాపణ చెప్పాలి: బీజేపీ



**విశ్వంభర, నెల్లికుదురు:** హైదరాబాద్ బీజేపీ ఆఫీస్ పై మంగళవారం యూత్ కాంగ్రెస్ దాడి చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలు క్షమాపణ చెప్పాలని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నల్లాని పాపారావు అన్నారు. దాడిపట్ల మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్లో బుధవారం బీజేపీ నాయకులు నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో అధికారంలో ఉన్నామనే అహంకారం, గుండాయిజంతో కర్రలు, రాళ్లు, కోడిగుడ్లతో దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. కార్యక్రమంలో రాస యాకి రెడ్డి, చందు రాజు, దూస్స యాకయ్య, కొప్పు లక్ష్మణ్, తోట రమేష్, నవీన్, మనోజ్, సురేష్ పాల్గొన్నారు.

## సహకార సంఘ అభివృద్ధికి కృషి చేస్తా



**విశ్వంభర, దోమ:** దోమ మండల మోత్కూర్ వ్యవసాయ సహకార సంఘం ఛైర్మన్ పై అవిశ్వాసం నెగ్గి ఈనెల రెండవ తేదీన నూతన ఛైర్మన్ గా ప్రమాణస్వీకారం చేసిన యాదవరెడ్డి మొదటిసారి బుధవారం పీఏసీఎస్ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన సహకార సంఘ రుణమాఫీ, దీర్ఘకాలిక, స్వల్పకాలిక రుణాలు తదితర విషయాలను సీఈవో యాదగిరిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ యాదవ రెడ్డి మాట్లాడుతూ.. సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందజేసిన రెండు లక్షల రుణమాఫీని రైతులకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. రుణమాఫీ కానీ రైతులకు తప్పకుండా మాఫీ జరుగుతుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు విజయ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దోర్నాలపల్లి మాజీ సర్పంచ్ యాదయ్య, పరిగి మండల ఎస్టీ సెల్ నాయకులు తౌర్య నాయక్, తదితరులు ఉన్నారు.

## గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే క్రీడా పోటీలు



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు దోహదపడతాయని గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ వాలీబాల్ టోర్నమెంట్ స్పాన్సర్ శివరాత్రి కవిత విద్యాసాగర్ అన్నారు. నారాయణపురం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఎస్ ఎన్ పీ ఎల్ సీజన్ –2 వాలీబాల్ టోర్నమెంట్ పోస్టర్ ను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈనెల 11 నుండి 13 వరకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మొదటి బహుమతి రూ. 20,016 లు, రెండవ బహుమతి రూ. 15,016 లు, మూడవ బహుమతి రూ. 5,016 లు, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ రూ. 2,016 లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు లారి బిక్షం, ఆర్గనైజర్లు సోమనబోయిన చంద్రశేఖర్, రాచకొండ గిరిబాబు, చిలువేరు శంకర్, కొప్పు రామకృష్ణ, శ్రీను, సండా శ్రీకాంత్, చిలువేరు మహిపాల్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించండి



**విశ్వంభర, మహబూబాబాద్:** రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని వర్సటైల్ స్కూల్లో పిల్లలకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు, జనవరి 15 నుండి ఫిబ్రవరి 14 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి, అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.

## క్వాలిటీ టీచర్స్ తోనే ఉత్తమ చదువులు



**విశ్వంభర, పఠాన్ చెరువు:** పఠాన్ చెరువు ఎస్వీఆర్ గార్డెన్స్ లో జరిగిన తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర సర్వసభ్య సమావేశం లో ముఖ్య అతిథిగా రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై మాట్లాడుతూ మీరంతా ప్రభుత్వ ఉద్యోగం కావాలనో, వ్యాపారవేత్తలు కావాలనో కాకుండా విద్యా సంస్థలు ఏర్పాటు చేసి విద్యను అందరికీ చేరువ చేయాలనే ఉద్దేశంతో విద్యాసంస్థలు ఏర్పాటు చేశారు. అది అభినందించదగ్గ విషయం. పిల్లల తల్లిదండ్రులకు మీ పాఠశాలల లపై మంచి నమ్మకం రావాలన్న మంచి జీతాలు ఇచ్చి క్వాలిటీ టీచర్స్ తో బోధనలను కొనసాగించండి. పిల్లల భవిష్యత్ మీ చేతిలో ఉంది. వ్యాపార దృష్టితో కాకుండా పిల్లల భవిష్యత్ దృష్టితో చూడండి. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ ఉద్యోగుల్లో ఎలా పునఃరుద్దరణ తరగతులు జరుగుతాయో ప్రైవేట్ పాఠశాలలో కూడా ట్రైనింగ్ జరగాలి. ప్రభుత్వం తరుపున ఒక వేదిక ఇచ్చే ప్రయత్నం చేస్తాం. ట్రస్మా వేరు..రాజకీయాలు వేరు..ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి చేస్తానని, తెలంగాణలో చదువుతున్న 60 శాతం పిల్లల భవిష్యత్ మీ పిల్లల చేతిలో ఉందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి. సాదుల మధుసూదన్, ఎం రమేష్ రావు, రాఘవేంద్ర, శ్రీనివాస్ రెడ్డి, వినయ్ కుమార్ గౌడ్, కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి, గొట్టిపర్తి భాస్కర్ పాల్గొన్నారు.

## పుట్టినరోజు వేడుకల్లో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే



**విశ్వంభర, మహబూబ్ నగర్:** మహబూబ్నగర్ జిల్లాలోని మూసాపేట మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన సతీష్ సాగర్ కుమారుడి మొదటి పుట్టినరోజు వేడుకల్లో బుధవారం మధ్యాహ్నం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే అల వెంకటేశ్వర రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సతీష్ సాగర్ కుమారుడుని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట మాజీ సర్పంచ్ భాస్కర్ చందర్ గౌడ్ అచ్చయ పల్లి మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, రెడ్డి రాజు, తెలంగాణ ఉద్యమకారుడు శివరాములు, మాజీ వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, వేముల రవీందర్ గౌడ్, శరత్ గౌడ్ సంకల్ మద్ది, మాజీ ఉప సర్పంచ్ కోట్ల రవి, దాసరి వెంకటేష్, డీలర్ రాము, కొండయ్య, జమీర్, దాసర్ పల్లి రాజు, సంకల్ మద్ది చంద్రయ్య గౌడ్, రజిని ఉదయ్ కుమార్, నాగరాజు, చిరంజీవి, ఆంజనేయులు, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు భూసేకరణ ప్రక్రియ చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**విశ్వంభర, భూపాలపల్లి:** సౌర శక్తి విద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు భూములను గుర్తించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోలార్ ప్లాంట్స్ ఏర్పాటుకు భూ సేకరణ ప్రక్రియపై బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో రెవెన్యూ, విద్యుత్, డీఆర్డీఏ అధికారు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ, విద్యుత్తు, డీఆర్డీఏ అధికారు లు జాయింట్ సర్వే నిర్వహించి ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. ఈ నెల 20 వరకు ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాల్సి ఉన్నందున 17 వరకు పూర్తి నివేదికలు అందచేయాలని తహసీల్దార్ లను ఆదేశించారు. మహిళా స్వయం సహయక సంఘాల మహిళల ద్వారా సోలార్ ప్లాంట్స్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం చర్యలు సుకుంటున్నట్లు తెలిపారు. మన జిల్లా నుండి 150 ఎకరాలు ఇవ్వాల్సి ఉందని ఇప్పటి వరకు 28 ఎకరాలు గుర్తించినట్లు తెలిపారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తయారు చేయాలన్న సంకల్పంతో ప్రభుత్వం మహిళా స్వయం సహాయక సంఘాల మహిళల ద్వారా సోలార్ ప్లాంటు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఒక మెగావాట్ సోలార్ ప్లాంటు ఏర్పాటుకు 4 ఎకరాల భూమి అవసరం ఉందని, ప్రభుత్వ, దేవాదాయ, అటవీ, ఇరిగేషన్ భూములను గుర్తించాలని తెలిపారు. సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయుటకు మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ, మహిళా సంఘాలను మ్యాచింగ్, బ్యాచింగ్ చేయు ప్రక్రియ పూర్తి చేయాలని డీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో స్మాల్ అండ్ మైక్రో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయుటకు 5 ఎకరాలు గుర్తించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్హార్ నాయక్, అన్ని మండలాల తహసీల్దార్లు, విద్యుత్ శాఖ డీఈలు, ఎఈలు, డీఆర్డీఏ ఐపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

### ట్రెస్స డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

**విశ్వంభర, భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ట్రెస్స డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ పి. అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి రెవిన్యూ డివిజనల్ అధికారి మంగీలాల్, కలెక్టరేట్ ఏవో ఖాజా మొయినొద్దీన్, ట్రెస్స జిల్లా అధ్యక్షులు మార్క రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ రజాక్ జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్స్, నాయబ్ తహసీల్దార్స్, మండల గిర్థవర్లు, సీనియర్ సహాయకులు, జూనియర్ సహాయకులు, ఆఫీస్ సబార్డినేట్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తటూరులో అధ్వాన్నంగా రోడ్లు



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం, ఉత్తటూరు గ్రామంలో నలుదిక్కులా ఉన్న రోడ్లన్ని గుంతలమయంతో కంకర రాళ్లు తేలి, ఊరికి రావడానికి ప్రయాణికులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, పాలకులు, ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదని, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిట్యాల నుండి ఉత్తటూరు మీదుగా ఇస్కిళ్లకు రావాలంటే ఇబ్బంది పడుతున్నారని, జనంపల్లి నుండి ఉత్తటూర్ కు రోడ్డు సౌకర్యం లేదని, ఉత్తటూర్ నుండి పిల్లిగూడం మీదుగా కక్కిరేణి వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని, ఉత్తటూరు నుండి ఇస్కిల్ల మీదుగా మునిపంపుల బ్యాంకుకు వెళ్లాలన్న గ్రామస్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఉత్తటూర్ నుండి మాండ్రకు వెళ్లాలన్న గుంతల మయంతో అనేక రకాలుగా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు అన్నారు. పాలకులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని, వెంటనే అధికారులు, ప్రభుత్వం స్పందించి గ్రామంలోకి నలుదిక్కుల నుండి ఇతర గ్రామాల వరకు రోడ్డు సౌకర్యం కల్పించి, విద్యార్థులకు, ప్రయాణీకులకు అనుగుణంగా బస్సులు వేయాలని కోరారు. గతంలో చిట్యాల నుండి వనిపాకల, ఉత్తటూరు, ఇస్కిల్ల కక్కిరేణి వరకు ఉదయం, సాయంత్రం బస్సు నడిచేదని ఇప్పుడు రద్దయిందని, ఆ బస్సును కొనసాగిస్తే ఎంతో ఉపయోగకరమని గ్రామస్తులు కోరుతున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**విశ్వంభర, కల్వకుర్తి:** కల్వకుర్తి మండలంలోని తర్నికల్ గ్రామం నుండి శ్రీరామ్ నగర్ వరకు బీటీ రోడ్డును మంజూరు చేసినందుకు తర్నికల్ మాజీ సర్పంచ్ చెన్ రెడ్డి పవన్ కుమార్ రెడ్డికి ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పవన్ కుమార్ రెడ్డి కృషి వల్ల బీటీ రోడ్డు మంజూరు కావడం జరిగిందని శ్రీరామ్ నగర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు భాస్కర్, తిరుపతయ్య, మురళి, భిక్షమయ్య తిరుపతి, రవి, మల్లేష్, సుల్తాన్, పరశురాములు, శ్రీను, భీమయ్య పాల్గొన్నారు.

## కార్పొరేటర్ విజయ్ పాదయాత్ర



**విశ్వంభర, అంబర్ పేట్:** అంబర్ పేట్ డివిజన్ లో వివిధ ప్రాంతాలలో పాదయాత్ర అధికారుల తో ప్రజలను కలిసి ప్రజా సమస్యల పైన అరతీసశాడు. కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నరేంద్ర నగర్ లోనీ ఆంజనేయ స్వామి దేవాలయంలో గల కమ్యూనిటీ హాల్ లో పాడైపోయిన డోర్స్, కిటికీల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేస్తున్నామని, అలాగే భక్తుల అభిప్రాయం మేరకు నూతన బాత్రూమ్స్ కట్టించడం జరుగుతుంది అన్నాడు. ప్రేమ్ నగర్ లో నూతనంగా వేయనున్న రోడ్డు పనుల విషయంలో అధికారులతో మాట్లాడి పూర్తి చేయిస్తానని అన్నారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు పాడైపోయిన విద్యుత్ స్తంభం స్థానంలో నూతన విద్యుత్ పోల్ ని ఏర్పాటు చేశారు. ప్రేమ్ నగర్ లో ప్రజల విజ్ఞప్తి మేరకు స్పీడ్ బ్రేకర్లు, మరియు రోడ్డు ప్యాచ్ వర్క్ పనులను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక బస్తీ ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మహత్య ప్రయత్నాలు వద్దు

**– మాజీ ఛైర్మన్ దేవి ప్రసాద్ రావు**

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వ సర్వీస్ నుంచి రిటైర్ అవుతున్న ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది అని బెవరేజేస్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ దేవి ప్రసాద్ రావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ దాదాపు 8000 మంది ఉద్యోగులకు రావలసిన పెన్షన్ బెనిఫిట్స్ అందక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారు అని, మహబూబ్ నగర్ జిల్లా రిటైర్డ్ ఏ ఎస్ ఐ ఎం డీ. సాదిక్ ఆర్థిక పరిస్థితి తీవ్రం కావడంతో ఆత్మహత్య ప్రయత్నం చేస్తున్నాను అని చెప్పడం అందరినీ తీవ్రంగా కలచివేసింది అని అన్నారు. రావలసిన ప్రయోజనాల కోసం పోరాడాల్సిన అవసరం ఉంది తప్ప ఆత్మహత్య ప్రయత్నం పరిష్కారం కాదు అని ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి అని అన్నారు. ప్రభుత్వం వెంటనే రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్స్ చెల్లించాలి, న్యాయం కోసం అనేక మంది కోర్ట్ కి వెళ్లి ఆదేశాలు తెచ్చుకున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. 4 డీ ఏ లు తో పాటు పీ ఆర్ సీ, హెల్త్ కార్డులు వెంటనే విడుదల కోసం ఉద్యోగసంఘాలు, జాక్ లు ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి న్యాయం కోసం పోరాడాలి అని అన్నారు.

## ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

**విశ్వంభర, భూపాలపల్లి:** ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కొరకు ఆన్లైన్ లో విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రభుత్వ గురుకులాల్లో మెరుగైన విద్యాభ్యాసంతో పాటు ప్రభుత్వం మెరుగైన వసతి సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. ఇటీవలే ప్రభుత్వం డైట్, మెస్ ఛార్జీ లు పెంచినట్లు తెలిపారు. ప్రవేశాల కోసం విద్యార్థినీ, విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. గురుకులాల్లో విద్యాభ్యాసం చేయదలచిన విద్యార్థిని, విద్యార్థులు %ట్ట్రిజూం:\/\/స్త్రఎవ్.ఎ్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% ద్వారా ఆన్లైన్ లో ఫిబ్రవరి 01 లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణల నెంబర్లుతో పాటు ఆధార్ నెంబరు, జనన దృవీకరణ పత్రంతో పాస్ పాటు ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాలు సత్వర జారీ కోసం కలెక్టరేట్ లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని ఏదేని సహాయతకు జిల్లా బీసీ సంక్షేమ అధికారి కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయం, రూము నంబర్ ఎఫ్ 5 ను సంప్రదించాలని ఆయన తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతిలో ఖాళీల ప్రవేశాల కొరకు, గౌలిదొడ్డి, అలుగునూరు లోని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మం, పరిగిలోని గిరిజన ఎస్.ఓ.ఈలలో 8 వ తరగతిలో ప్రవేశాలకు, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ తరగతిలో ప్రవేశాలకు ఆసక్తి కలిగిన విద్యార్థిని, విద్యార్థులు ఆన్లైన్ ద్వారా నిర్ణీత గడువులోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇట్టి ప్రవేశాలపై విద్యా శాఖ అధికారులు విద్యార్థులకు తెలియచేసి దరఖాస్తు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షించారు. అనంతరం ఐడీఓసీ కార్యాలయంలో ప్రభుత్వ గురుకులాల్లో చేరండి.. విద్యావంతులై విజేతలుగా నిలవండి అను కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ మంగిలాల్, డీసీఓ భిక్షపతి పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంపై అధికారులతో సమావేశం



**విశ్వంభర, భూపాలపల్లి:** రాష్ట్ర ప్రభుత్వం భూ పరి పాలనలో నూతన మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, రైతులు, భూ యజమానుల హక్కుల రక్షణ, భద్రతతోపాటు పలు రకాల సహాయ సహకారాలు అందించేలా ప్రభుత్వం భూ భారతి బిల్లును అమల్లోకి తేనున్నట్లు భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలో తెలంగాణ భూ భారతి చట్టంపై రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏదన్నా భూ సమస్య ఎదురైతే పైసా ఖర్చు లేకుండా ఉచిత సలహాలు పొందేందుకు వీలు కల్పించారని తెలిపారు. భూ వివాదాలకు కోర్టుల చుట్టూ తిరగకుండా జిల్లా స్థాయిలోనే రెండు అప్పీళ్ల వ్యవస్థలు ఉంటాయని, ధరణి స్థానంలో 19 సెక్షన్లతో తెలంగాణ భూ భారతి'ల్ ఆర్వోఆర్-2024 బిల్లును ప్రభుత్వం అందుబాటులో కి తెచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. వచ్చే సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని అట్టి సమస్యలను ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ. మంగిలాల్, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాటల పోటీలు



**విశ్వంభర, హైదరాబాద్:** అనబ్లింగ్ లీడర్షిప్ ఎన్ జీ ఓ స్వచంద సంస్థ ఆధ్వర్యంలో నగరం లోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల టాలెంట్ ను గుర్తించి ఈ విధంగా రాక్ బ్యాండ్ మ్యూజిక్ తో పాటల పోటీలను నిర్వహించారు. పోటీల లో పాటలు పాడుతూ ఉత్సాహంగా కనిపించిన విద్యార్థులు. దేశభక్తి, ఫోక్ సాంగ్స్ తదితర అంశాల లో పాటలు పాడారు. సంగీతాన్ని మాధ్యమంగా ఉపయోగించి లైఫ్‌కిల్స్ మరియు నాయకత్వ నైపుణ్యాలను సంస్థ ద్వారా అందిస్తున్నట్లు నిర్వహకులన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**విశ్వంభర, మేడిపల్లి:** జగిత్యాల జిల్లా భీమరం మండలం పసునూరు గ్రామానికి చెందిన భగవత్ రాజు 28 సంవత్సరాలు రాత్రి కొండాపూర్ సమీపంలో టిప్పర్ ఢీకొట్టగా రాజు తలకు తీవ్రంగా దెబ్బ తాకడంతో అటు నుండి వస్తున్న వెంకట్రావుపేట మాజీ సర్పంచ్, జీర్డ్స్ స్వచ్ఛంద సంస్థ ఛైర్మన్ అంగడి ఆనంద్ కుమార్, రఘు లక్ష్మణ్ లు 108కు ఫోన్ చేసి హాస్పిటల్ కి తరలించగా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు రాజుకు రెండు సంవత్సర కుమారుడు, భార్య గర్భవతి, పోలీసులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలాన్ని మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ పరిశీలించిన అనంతరం వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్యామ్ రాజ్ పేర్కొన్నారు. 108 కి ఫోన్ చేసి, పోలీసులకు సమాచారం అందించిన జీర్డ్స్ స్వచ్ఛంధ సంస్థ ఛైర్మెన్ అంగడి ఆనంద్ ను ఎస్ఐ శ్యాం రాజ్ అభినందించారు.

## ప్రేమ జంట బ్లాక్ మెయిల్ కేసులో నిందితుడికి రిమాండ్

**విశ్వంభర, ఘట్కేసర్:** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ పీఎస్ పరిధిలో ఘనపూర్ లో కారులో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్న ప్రేమ జంట కేసులో ఆత్మహత్యకు కారణమైన కొర్రెముల గ్రామానికి చెందిన ముంత మహేష్ తండ్రి మల్లేష్ ను పోలీసులు విచారణ నిమిత్తం యు ఎస్ 108,308 బీఎన్ఎస్ యాక్ట్ ప్రకారం కేస్ బుక్ చేసి బుధవారం కోర్టులో హాజరు పరచగా అతనిని జ్యూడిషియల్ రిమాండ్ కొరకు చర్లపల్లి జైలుకు పంపడం జరిగింది అని పోలీసులు తెలియజేశారు.

# పేదల సొంతింటి కలలను నెరవేరుస్తాం

**– ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**విశ్వంభర, కడ్తాల్:** పెదల సొంత ఇంటి కలను కచ్చితంగా నెరవేరుస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కడ్తాల్ మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ నమూనాకు భూమి పూజ చేశారు. ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇంటి స్థలం ఉన్న వారికి అదే స్థలంలో ఇల్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు అందిస్తుందని అన్నారు. పేదల పక్షాన నిలబడే కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజా శ్రేయస్సు కోసమే పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ యాట గీత, నరసింహ, పీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ హౌసింగ్ అధికారులు, బీసీ నాయక్, సురేష్, శ్రీనివాస్, ఎంపీడీవో సుజాత, ఎమ్మార్వో ఎస్ కే ముంతాజ్, ఏఎంసీ వైస్ ఛైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, రాష్ట్ర గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మ నాయక్ డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బీసీసీ ప్రధాన భిక్య నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బిచ్య నాయక్, ఐఎంసీ డైరెక్టర్ నరేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతుగంటి అశోక్, యూత్ కాంగ్రెస్ పాల్గొన్నారు.

# భూమిలేని వ్యవసాయ కార్మికులకు రూ.12 వేలు ఇవ్వాలి




**విశ్వంభర, సూర్యాపేట:** భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ 12 వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికులు-పాలకుల వాగ్దానాలు-సంక్షేమ పథకాల అమలు అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భూమిలేని వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ జాబ్ కార్డు ద్వారా 100 రోజులు పని పొందిన కుటుంబాల ఆధార కార్డు, పట్టాదారు పాస్ బుక్ ఆధారంగా రూ.12 వేల పథకానికి ఎంపిక చేయబోతున్నట్టుగా వార్తలొస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం విధివిధానాలు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ గ్రామ సభల ద్వారానే లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారని తక్షణమే విధివిధానాల రూపకల్పనకు వ్యవసాయ కార్మిక సంఘాలతో అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని డిమాండ్ చేశారు. జాబ్ కార్డు కలిగిన వారితోపాటు వలస కార్మికులను, కూలి పని చేసుకుని బతికే పేదలందరినీ అర్హులుగా ఎంపిక చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం గ్రామ గ్రామాన భూమిలేని పేదలను గుర్తించాలని, ఐదు, పది గుంటలు భూమి ఉన్న పేదలను కూడా ఈ పథకానికి అర్హులుగా తీసుకోవాలని, ప్రభుత్వం ఎకరం లోపు భూమి ఇచ్చి ఆ భూమిలో పంట పండడానికి అవకాశం లేకుంటే వారికి కూడా 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వామపక్ష నాయకులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తా

**– ప్రొఫెసర్ కోదండరామ్**



**విశ్వంభర, బషీర్ బాగ్:** పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బిల్లులు, డీఏల సవరణ వంటి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (టీజీపీఏ)%-%2025 క్యాలెండర్ ను అధ్యక్షులు కనకం కోమురెల్లి, ప్రధాన కార్యదర్శి తూము అశోక్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి సూర్యకళ, అసోసియేట్ ప్రెసిడెంట్ టి.ఎ.ఎన్.ఆర్. గుప్త, కోశాధికారి జయంతి ప్రకాశ్వ తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోదండరామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగులు ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా తమ విధులు నిర్వరిస్తున్నారని, గతంలో ఇలా ఉండేది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పుల్లో ఉన్నదని, ఆదాయంతో పాటు అప్పులు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. 75 ఏండ్ల స్వాతంత్ర్య దేశంలో రాజ్యాంగ సవరణకు పాలకులు ఆకర్షితులవుతున్నా ప్రజలు దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, రాజ్యాంగాన్ని కాపాడుకొంటున్నారని తెలిపారు. ఏదేమైనా పేదల అవసరాలు తీర్చడమే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎస్.వేణుగోపాల స్వామి స్వర్ణకుమారి, జాయింట్ ఇటకం జానకిబాయి కార్యవర్గ సభ్యులు కె.లక్ష్మణ రావు, పి.కమలాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రత్యేక అధికారికి సన్మానం



విశ్వంభర, త్రిపురారం: ఇటీవల కాలంలో స్థానిక సంస్థల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారులను ప్రభుత్వం నియమించింది. ఇందులో భాగంగా బుధవారం త్రిపురారం మండల ప్రత్యేక అధికారి గా బాధ్యతలు చేపట్టిన వి. లీల ని త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ యం.పి.పి గౌరవ సలహాదారులు అనుముల శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి కుమార్ తదితరులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్ట్ డిప్యూటీ కలెక్టర్ గా వి.లీల ఈ పదవికి ముందు బాధ్యతలు నిర్వహించి ప్రస్తుతం త్రిపురారం ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

## సైబర్ నేరాలపై అవగాహన



**విశ్వంభర, తెలకపల్లి:** సి ఎల్ ఆర్ జూనియర్ కళాశాలలో నేటి సమాజంలో జరుగుతున్న డిజిటల్ అరెస్ట్, ఓటీపీ మోసాలు, లోన్ యాప్స్, సోషల్ మీడియా యాప్స్ వంటి సైబర్ నేరాలపై ఎస్ఐ బి నరేష్ అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ నేరాలకు బాధితులు ఉంటే వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 లేదా డయల్ 100 కు కాల్ చేసి సమాచార ఇవ్వాలని తెలియజేశారు.

# 'భారత్ భూభాగం ఆక్రమణ' బంగ్లాదేశ్ దళం కాకమ్మ కథ: బీఎస్ఎఫ్

ఢిల్లీః భారత్‌లో 5 కిలోమీటర్ల మేరకు భూభాగాన్ని బంగ్లాదేశ్ సైన్యం ఆక్రమించుకొందన్న మీడియా కథనాలను సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) తిరస్కరించింది. అవి పూర్తిగా బాధ్యతారాహిత్యమైన, ఆధార రహిత కథనాలని పేర్కొంది. "నార్త్ 24 పరగణాస్ జిల్లాలో రాంఘాట్ గ్రామంలోని బగ్దా బ్లాక్‌లోని భూభాగంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ అంతర్జాతీయ సరిహద్దు కొడల్యా నదీ తీరం నుంచి వెళుతుంది. ఇరువైపులా కచ్చితమైన హద్దులను గుర్తించి స్తంభాలు పాతి వేసిన కంచె ఉంది. ఇక ఈ సరిహద్దు వెంట బీఎస్ఎఫ్ గస్తీలో ఎటువంటి మార్పు జరగలేదు. ఒక్క అంగుళం భారత భూభాగాన్ని తీసుకోలేదు, తీసుకోలేరు కూడా. 1975 భారత్ బంగ్లా బోర్డర్ గైడ్‌లైన్స్ ఆధారంగా బీఎస్ఎఫ్, బీజీబీ వాటి విధులను ప్రశాంతంగా నిర్వహిస్తున్నాయి" అని బీఎస్ఎఫ్ దక్షిణ బెంగాల్ ఫ్రంటియర్ పేర్కొంది.అంతేకాదు.. కంచె లేని చోట్ల కూడా బంగ్లాదేశీల చొరబాట్లు, స్మగ్లింగ్ వంటివి జరగకుండా కఠినచర్యలు తీసుకొన్నట్లు బీఎస్ఎఫ్ వివరించింది.బంగ్లాదేశ్‌కుచెందిన మీడియాలోని కొన్ని వర్గాలు నిరాధారంగా వీటిని ప్రచారం చేస్తున్నాయని బీఎస్ఎఫ్ అభిప్రాయపడింది. అంతేకాదు.. బోర్డర్ గార్డ్స్ బంగ్లాదేశ్ (బీజీబీ) మోటార్ బోట్లు, ఏటీవీలతో డిసెంబర్ 19 నుంచి గస్తీ మొదలుపెట్టిందన్న ప్రచారాన్ని కూడా కొట్టిపారేసింది.

**బీఎస్ఎఫ్‌తో బంగ్లా గార్డ్స్ గొడవ..**

మాల్దా జిల్లాలో సుక్‌దేబ్‌పుర్‌లో సరిహద్దుల వెంట బీఎస్ఎఫ్, బీజీబీగార్డ్స్‌కు మధ్యఫెన్సింగ్ విషయంలోగొడవ జరిగింది. భారత్ వైపు కంచె నిర్మాణానికి బంగ్లాదేశ్ అభ్యంతరం వ్యక్తంచేసింది. ఆ తర్వాత కొద్దిసేపటికే అక్కడ గ్రామాల్లో ప్రజలు చేరుకొని వందే మాతరం, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేశారు. ఆ



తర్వాత బీఎస్ఎఫ్ దళాలు స్పందిస్తూ ముందస్తుగా ఇరుదేశాలు చేసుకొన్న ఒప్పందం ప్రకారం దానిని నిర్మిస్తున్నట్లు బీజీబీకి నచ్చజెప్పారు. ఆ తర్వాత తిరిగి కంచె పనులు మొదలుపెట్టారు.

# స్వదేశీ విమానాల ద్వారా వెదర్ డేటా..!



ఢిల్లీ: వాతావరణ సమాచార సేకరణ అంశంపై కేంద్ర ప్రభుత్వం సరికొత్త ప్రణాళిక రచిస్తోంది. ఇకపై స్వదేశీ విమానాల సాయంతో వాతావరణ పరిస్థితికి సంబంధించిన సమాచారాన్ని స్వీకరించేలా యోచిస్తోంది. విమానాలు ఆ డేటాను భారత వాతావరణ శాఖ (ఐఎమ్‌డీ)తో తప్పనిసరిగా పంచుకునేలా చర్యలు చేపట్టబోతోంది. "నిత్యం దేశంలోని వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్న స్వదేశీ విమానాలు.. వాతావరణ సమాచారాన్ని సేకరిస్తూ ఉంటాయి. టేకాఫ్, ల్యాండింగ్ సమయాల్లో వాతావరణ పరిస్థితిపై కచ్చితమైన సమాచారంతో ప్రయాణిస్తుంటాయి. ఈ సమాచారాన్ని తప్పనిసరిగా భారత వాతావరణ శాఖతో పంచుకునేలా కేంద్ర ప్రభుత్వం ప్రణాళిక రచిస్తోంది. దీంతో ముందస్తు వాతావరణ సూచనను మరింత మెరుగుపరిచే అవకాశం ఉంటుంది" అని భూ విజ్ఞాన మంత్రిత్వశాఖ సీనియర్ అధికారి ఎం.రవిచంద్రన్ పేర్కొన్నారు. "ప్రస్తుతం దేశంలో విమాన సేవలు విస్తరించాయి. ప్రతి రాష్ట్రంలో 10 నుంచి 15 ఎయిర్‌పోర్టులు ఉన్నాయి. అన్ని దేశీయ విమానయాన సంస్థలు ఈ డేటాను అందించగలిగితే మన సామర్థ్యాలు అంచనాలకు మించి ఉంటాయి" అని అన్నారు. ఈ అంశంపై త్వరలో పౌర విమానయాన మంత్రిత్వశాఖతో చర్చలు జరుపుతున్నామని ఆయన వెల్లడించారు.

# అలా చేస్తే ఉపయోగం ఏంటీ..: వాయుసేన చీఫ్ అసంతృప్తి

ఢిల్లీః భారత వాయుసేనకు యుద్ధ విమానాలు డెలివరీ కావడంలో జాప్యంపై ఐఏఎఫ్ అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సాంకేతికతను ఆలస్యం చేయడం అంటే దాన్ని తిరస్కరించడంతో సమానమని పేర్కొన్నారు. హిందూస్థాన్ ఏరోనాటిక్స్ సంస్థ తేజస్ డెలివరీలను 2016లో ప్రారంభించగా.. ఇప్పటికీ ఇంకా మరో 40 విమానాలను తయారుచేయాల్సి ఉందన్నారు. అత్యాధునిక నిర్మాణవ్యవస్థలను ఏర్పాటుచేసుకోవాలని ఏపీ సింగ్ అభిప్రాయపడ్డారు. దీంతోపాటు ప్రైవేటురంగాన్ని కూడా బలోపేతం చేయాలన్నారు. ఆర్డర్లు కోల్పోతామనే భయం నిర్మాణరంగ సంస్థలకు ఉండాలన్నారు. సుబ్రతోముఖర్జీ ఓ సెమినార్‌లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ 2047 నాటికిఅభివృద్ధి చెందిన దేశంగా ప్రపంచంలో గుర్తింపు పొందాలంటే వైమానిక రంగంలో అభివృద్ధి అత్యంత కీలకమని అభిప్రాయపడ్డారు. "తయారీ సంస్థలు ఉత్పత్తి వేగం పెంచడానికి అత్యాధునిక వ్యవస్థలపై పెట్టుబడులు పెట్టాలి. వారి మానవ వనరులనైపుణ్యాలకు మెరుగులు దిద్దాలి. వారు ఏం చేసైనా ఉత్పత్తిని పెంచాలి. తేజస్‌ను 2016లో ప్రారంభించాము. తొలి ఎయిర్‌క్రాఫ్ట్ 2001లో గాల్లోకి ఎగిరింది. 2016 నుంచి ఇప్పటివరకు తొలి 40 విమానాల డెలివరీ కూడాపూర్తికాలేదు. ఇది దాని ఉత్పత్తి సామర్థ్యం. మేము ఏదోఒకటి చేయాలి. మనకు మరింతమంది ప్రైవేటు రంగం వారుఅవసరం ఉందనిపిస్తోంది. మనకు పోటీ అవసరం. ఆర్డర్లు పోతాయన్న భయంజనాలకుఉండాలి.అప్పటివరకు పరిస్థితులు మారవు" అని అసంతృప్తి వ్యక్తం చేశారు.

**చైనా, పాక్‌పై ఆందోళన..**

వివాదాలు, పోటీ గణనీయంగా పెరిగిపోయి ప్రపంచం ప్రమాదం అంచునకు చేరిందనిఏపీ సింగ్ అభిప్రాయపడ్డారు. పాక్, చైనా సరిహద్దుల్లో పెరుగుతున్న సైనికీకరణ ఆందోళనకర స్థాయిలో ఉందని వెల్లడించారు."చైనా వాయుసేనపై భారీగా సొమ్ము వెచ్చిస్తోంది. ఇటీవల కాలంలో రెండు స్టెల్త్ ఫైటర్ జెట్‌లను ఆవిష్కరించింది" అని వ్యాఖ్యానించారు. భారత్ మాత్రం ఫిఫ్త్ జనరేషన్ ఫైటర్ ప్రోగ్రామ్, అడ్వాన్స్‌డ్ మీడియం కాంబాట్ డిజైన్ దశలోనే ఉంది. చైనాతన అత్యాధునిక జె-36 యుద్ధ విమానానికి వైట్ ఎలిఫెంట్ అనే పేరు పెట్టింది.

# మహిళల శరీరాకృతిని కామెంట్ చేసినా లైంగిక వేధింపే: కేరళ హైకోర్టు

కోచి: మహిళపై లైంగిక వేధింపులకు సంబంధించిన కేసులో కేరళ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అమ్మాయిల శరీరాకృతి గురించి తప్పుడు కామెంట్లు చేయడం అంటే వారి గౌరవానికి ఉద్దేశపూర్వకంగా భంగం కలిగించడమే అని పేర్కొంది. దాన్ని లైంగిక వేధింపుల నేరంగానే పరిగణించాలని తెలిపింది. తనపై నమోదైన కేసు కొట్టేయాలంటూ కేరళ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు మాజీ ఉద్యోగి వేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ ఉద్యోగి విధుల్లో ఉన్న సమయంలో తనపై వేధింపులకు పాల్పడారంటూ అదే సంస్థలో పనిచేసిన ఓ మహిళా స్టాఫర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 2013 నుంచి ఆయన తనను అసభ్య పదజాలంతో దూషిస్తున్నారని,ఆతర్వాత అభ్యంతరకర మెసేజ్‌లు, వాయిస్‌కాల్స్ చేసేవారని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నారు. తన శరీరాకృతిని ఉద్దేశిస్తూ అనుచిత వ్యాఖ్యలతో తనను వేధింపులకు గురిచేశారని తెలిపారు. దీంతో పోలీసులు ఆయనపై లైంగిక వేధింపుల కేసు నమోదు చేశారు. అయితే, ఈ కేసు కొట్టివేయాలంటూ సదరు మాజీ ఉద్యోగి కేరళ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆమెకు అందమైన శరీరం ఉందన్న ఉద్దేశంలోనే తాను మాట్లాడానని, దీన్ని లైంగిక వేధింపుల నేరం గా చూడొద్దని న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. కానీ, అతడి విజ్ఞప్తిని కోర్టును తోసిపుచ్చింది. మహిళల శరీరాకృతిపై కామెంట్లు చేయడం కూడా వేధింపుల కిందకే వస్తుందని పేర్కొంటూ ఆయన పిటిషన్‌ను తిరస్కరించింది.

# నిందితుడు మా మద్దతుదారుడే.. కానీ, పార్టీలో సభ్యుడు కాడుః స్టాలిన్



చెన్నై: తమిళనాడు రాజధాని చెన్నైలోని అన్నా యూనివర్సిటీ ప్రాంగణంలో ఓ విద్యార్థినిపై జరిగిన అత్యాచార ఘటన రాష్ట్రంలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ ఘటనపై తాజాగా స్పందించిన డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ కేసులో నిందితుడు తమ పార్టీ మద్దతుదారుడేనని అంగీకరించారు.

**ఎవరైనా సరే చర్యలు ఉంటాయ్..**

"విద్యార్థినిపై అత్యాచార ఘటనలో నిందితుడు డీఎంకే మద్దతుదారుడే. కానీ, పార్టీలో సభ్యుడు కాదు. అతడికి మేము ఎలాంటి రక్షణ కల్పించడం లేదు. ఎందుకంటే.. మహిళల భద్రతే మా ప్రభుత్వానికి ముఖ్యం. ఈ ఘటనపై కేసు నమోదైన కొన్ని గంటల్లోనే నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం దీనిపై విచారణ కొనసాగుతోంది. ఈ ఘటనతో ప్రమేయం ఉన్న వారి నేపథ్యం ఎలాఉన్నా సరే వారిపై కఠిన చర్యలు తప్పవు" అని స్టాలిన్ స్పష్టం చేశారు. డీఎంకే నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం మహిళల విషయంలో ఎంతో ఆలోచిస్తోందని.. అందులోభాగంగా వారికి ఉచిత బస్సు ప్రయాణం, రూ.వెయ్యి ఆర్థిక సహాయంతో పాటు ఉన్నత విద్యకు సంబంధించి పథకాలను అమలుచేస్తోందని సీఎం పేర్కొన్నారు. కాగా.. చెన్నై అన్నా విశ్వవిద్యాలయంలో ఇంజినీరింగ్ చదువుతున్న ఓ విద్యార్థిని డిసెంబరు 23న రాత్రి తన స్నేహితుడితో కలిసి వర్సిటీ ప్రాంగణంలో మాట్లాడుతుండగా అక్కడికి ఇద్దరు వ్యక్తులు వచ్చారు. ఆమె స్నేహితుడిపై దాడి చేసి అక్కడినుంచి పంపించేశారు. అనంతరం ఆ యువతిపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆమెను ఫొటోలు తీసి, తమపై ఫిర్యాదు చేస్తే వాటిని సామాజిక మాధ్యమాల్లో పెడతామని బెదిరించారు. దీనిపై బాధితురాలు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో జ్ఞాన శేఖరన్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ ఘటన రాష్ట్రంలో దుమారం రేపింది. అధికార పార్టీపై ప్రతిపక్షాలు విరుచుకుపడుతున్నాయి. ఈ క్రమంలో స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి.

# రూ.25 లక్షల ఆరోగ్య బీమా.. ఢిల్లీ ఎన్నికల వేళ కాంగ్రెస్ హామీ





ఢిల్లీః దేశ రాజధాని ఢిల్లీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈక్రమంలో కాంగ్రెస్ ఢిల్లీ వాసులకు హామీల వర్షం కురిపిస్తోంది. తాజాగా 'జీవన్ రక్ష యోజన' అనే పథకాన్ని కాంగ్రెస్ ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల ఆరోగ్యబీమా కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ సీనియర్ నేత, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గహ్లోత్ బుధవారం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. రాజస్థాన్‌లో తాము అధికారంలో ఉన్నప్పుడు ఇదే పథకాన్ని అమలుచేశామని గుర్తుచేశారు. ఎలాంటి షరతులు, పరిమితులు లేకుండా దీన్ని అమలుచేసినట్లు తెలిపారు. దిల్లీకి ఈ పథకం ఓ గేమ్‌ఛేంజర్ అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే 'ప్యారీ దీదీ యోజన' పథకం కింద ప్రతి మహిళకు ప్రతి నెలా రూ.2,500 ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.ఇదిలాఉండగా.. దేశ రాజధాని ఢిల్లీలో జరిగే ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం 70 శాసనసభ స్థానాలకు ఫిబ్రవరి 5న ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడనున్నాయి.

# రాజకీయ దుమారం రేపుతున్న 'సీఎం బంగ్లా' వివాదం



ఢిల్లీః అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తోన్న తరుణంలో ఢిల్లీ రాజకీయాలు వేడెక్కాయి. ఆప్, బీజేపీ ఏ వేదికా వదలకుండా విమర్శలు చేసుకుంటున్నాయి. ఈ సమయంలో 'సీఎం బంగ్లా' వివాదం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ బంగ్లాను 'శీష్ మహల్ (అద్దాల మేడ) అంటూ బీజేపీ చేస్తోన్న విమర్శలను ఆప్ తిప్పికొడుతోంది. తాజాగా 'నిజాన్ని చూపిస్తాం' అంటూ ఆ పార్టీ సంజయ్ సింగ్, సౌరభ్ భరద్వాజ్ మీడియాను తీసుకొని ఆ అధికారిక నివాసం వద్దకు వెళ్లారు. అయితే వారి ప్రయత్నాన్ని పోలీసులు అడ్డుకున్నారు. మంత్రి, ఎంపీ అధికారాలను పోలీసులు అడ్డుకుంటున్నారని ఆప్ నేతలు మండిపడ్డారు. దాంతో సీఎం నివాసం ముందు గందరగోళ వాతావరణం నెలకొంది.ఆ అధికారిక నివాసంలోకి వెళ్లేందుకు ఆప్ నేతలకు అనుమతి లేదని పోలీసులు తేల్చిచెప్పారు. దానిలోభాగంగా బారికేడ్లు ఏర్పాటుచేశారు. భారీగా పోలీసులను మోహరించారు. "ఎవరినీ లోపలికి అనుమతించొద్దంటూ పైనుంచి ఆదేశాలు వచ్చాయని పోలీసులు చెప్పారు. ఈ పోలీసు చర్య బీజేపీ సంతోషాన్ని కలిగిస్తుంది" అని సౌరభ్ విమర్శించారు. తర్వాత సింగ్‌తో పాటు కొద్దిసేపు ధర్నాకు కూర్చొని.. ప్రధాని అధికారిక నివాసం ఉన్న లోక్‌కల్యాణ్ మార్గ్ వైపు వెళ్లారు. పీఎం నివాసం సమీపంలోనే పోలీసులు వారిని అడ్డుకున్నారు. మరోవైపు ఆప్‌నకు కౌంటర్‌గా బీజేపీ ఢిల్లీ సీఎం అధికారిక నివాసం వద్దకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఢిల్లీలోని 6 ఫ్లాగ్ స్టాఫ్ రోడ్‌లో ఉన్న ప్రభుత్వ బంగ్లాను అరవింద్ కేజ్రీవాల్ సీఎంగా ఉన్న సమయంలో అధికారిక నివాసంగా వినియోగించారు. ఈ బంగ్లాను 'శీష్ మహల్ (అద్దాల మేడ)'గా భాజపా అభివర్ణిస్తోంది. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి ఆయన 7-స్టార్ రిసార్ట్‌గా మార్చుకున్నారని విమర్శించింది. దీనికి కౌంటర్‌గా పీఎం నివాసాన్ని 'రాజ్ మహల్' అంటూ విమర్శలు చేస్తోంది.

# గనిలో చిక్కుకున్న కార్మికులు.. 100 అడుగుల మేర పెరిగిన నీరు..!



గువాహటి: అస్సాంలోని దిమా హసావ్ జిల్లాలో ఓ బొగ్గు గనిలో తొమ్మిది మంది కార్మికులు చిక్కుకున్న ఘటనలో తాజాగా ఓ మృతదేహాన్ని వెలికితీశారు. మిగిలినవారిని వెలికితీసేందుకు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. అయితే గని లోపల 100 అడుగుల మేర నీరు పెరిగినట్లు తెలుస్తోంది.దిమా హసావ్ జిల్లాకు 3 కి.మీ. దూరంలో ఉన్న ఓ బొగ్గు గనిలో సోమవారం తవ్వకాలు చేపడుతున్న సమయంలో అకస్మాత్తుగా నీళ్లు ప్రవేశించాయి. దాంతో తొమ్మిది మంది కార్మికులు చిక్కుకొన్నారు. వారిలో ముగ్గురు మృతి చెందినట్లు అధికారులు ప్రాథమికంగా వెల్లడించారు. ఈక్రమంలో తాజాగా ఓ మృతదేహాన్ని వెలికితీశారు. "విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళానికి చెందిన డైవర్ల సాయం కోరాం. గని లోపల నీటిమట్టం 100 అడుగుల మేర చేరినట్లు సిబ్బంది అంచనా వేస్తున్నారు" అని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ వెల్లడించారు.ఆ డైవర్లు ఇప్పటికే చేరుకొని పనిని ప్రారంభించారు. అలాగే గనిలోని నీటిని తోడేందుకు డీ వాటరింగ్ పైపులను ఏర్పాటుచేయనున్నారు. 340 అడుగుల లోతు ఉన్న గనిలో చిక్కుకున్నవారిలో ఒకరు నేపాల్ వ్యక్తి, మరొకరు పశ్చిమబెంగాల్ వాసి కాగా.. మిగిలినవారిది అస్సాం. ఇక ఈ ఘటనకు సంబంధించి పోలీసులు ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. ఇదిలాఉంటే.. 2019లో పొరుగు రాష్ట్రం మేఘాలయలో ఇలాంటి విపత్తే సంభవించింది. గనిలో కొందరు అక్రమంగా పనిచేస్తున్న సమయంలో పక్కనున్న నది నుంచి భారీగా నీరు వచ్చి అందులో చేరింది. ఈ ప్రమాదంలో కనీసం 15 మంది జల సమాధి అయ్యారు.

# ప్రియాంక గాంధీపై వ్యాఖ్యలు.. రమేశ్ బిధూడీపై బీజేపీ చర్యలు..!



ఢిల్లీ: కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, ఎంపీ ప్రియాంక గాంధీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన భాజపా నేత రమేశ్ బిధూడీ పై ఆ పార్టీ అధిష్ఠానం ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆయనపై చర్యలకు సిద్ధమైనట్లు సమాచారం. దిల్లీ ముఖ్యమంత్రి అతిశీపైనే కాకుండా.. ప్రియాంక గాంధీపైనా ఆయన చేసిన వ్యాఖ్యలు ఇటీవల తీవ్ర దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలపై పార్టీ అధినేత జేపీ నడ్డా ఆయనను మందలించినట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో ఆయనపై చర్యలకు రంగం సిద్ధమైనట్లు పార్టీ నేతలు చెబుతున్నారు.ఈ అంశంపై పార్టీలో రెండుసార్లు చర్చలు జరిగాయని.. రమేశ్ బిధూడీ పోటీ చేస్తున్న స్థానం నుంచి ఆయనను తప్పించడం లేదా మరో చోటుకి మార్చడంపై పార్టీ దృష్టిపెట్టినట్లు సమాచారం. ఇటీవల ప్రకటించిన భాజపా జాబితాలో కాల్కాజీ నియోజకవర్గం నుంచి బిధూడీ పోటీ చేస్తున్నట్లు పార్టీ ప్రకటించింది. ఇదే స్థానం నుంచి ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ పోటీపడుతున్నారు. అయితే.. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో ఆ స్థానంలో బిధూడీని తప్పించి ఓ మహిళా నేతను బరిలోకి దింపే యోచనలో పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ అంశంపై చర్చలు ప్రాథమిక దశలో ఉన్నట్లు.. ఆయన స్థానంలో పోటీ చేసే బలమైన మహిళా నేత కోసం ప్రయత్నాలు జరుగుతున్నట్లు పార్టీ నేతలు వెల్లడించారు.ఢిల్లీ సీఎం అతిశీ లక్ష్యంగా రమేశ్ బిధూడీ ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. "సీఎం అతిశీ ఆమె తండ్రినే మార్చేశారు. గతంలో ఆమెకు ఒక ఇంటి పేరు ఉండగా.. ప్రస్తుతం మరో పేరును వినియోగిస్తున్నారు. అంతేకాకుండా, ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడిన అఫ్జల్ గురుకు క్షమాభిక్ష ప్రసాదించాలంటూ ఆమె తల్లిదండ్రులు పిటిషన్ దాఖలు చేశారు" అంటూ భాజపా నేత రమేశ్ ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంకగాంధీపై కూడా ఆయన వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత తన నియోజకవర్గంలోని అన్ని రోడ్లను ప్రియాంక గాంధీ బుగ్గల్లా తీర్చిదిద్దుతాం" అని పేర్కొన్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. భాజపాకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేపట్టారు.

# ఐరోపా జోలికొస్తే.. అసలు సహించం ట్రంప్‌నకు ఫ్రాన్స్ హెచ్చరిక



పారిస్ః ఐరోపా దేశాల సరిహద్దుల సార్వభౌమత్వాన్ని ఎవరు ఉల్లంఘించినా ఊరుకోమని ఫ్రాన్స్ హెచ్చరించింది. తాజాగా గ్రీన్ ల్యాండ్ విలీనంపై ట్రంప్ వ్యాఖ్యానించడం ఐరోపా సమాఖ్యలో కలకలం సృష్టించింది. "ప్రపంచంలో ఏ దేశమైనా సరే ఐరోపా సమాఖ్య సరిహద్దులపై దాడి చేస్తే.. చూస్తూ ఊరుకొనే ప్రశ్నే లేదు. మాది బలమైన ఖండం. డెన్మార్క్‌లో దాదాపు 600 ఏళ్లనాటి నుంచి భాగమైన గ్రీన్‌ల్యాండ్‌ను..అలానే పనామా కాల్వను అమెరికా ఆక్రమించుకొంటుందంటే నేను నమ్మను. పరిస్థితులకు తగ్గట్లు మార్పులు చేసుకొనే వారు మాత్రమే తట్టుకోగలిగే యుగంలో ఉన్నామా అంటే.. అవును అనే చెబుతాను. ఐరోపా సమాఖ్య అతిగా ఆందోళన చెందడంకానీ బెదరడం కానీ చేయకూడదు. మేల్కొని బలోపేతం కావాలి" అని ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జియోన్ నోయల్ బార్రోట్ పేర్కొన్నారు.ఆయన ఫ్రాన్స్ ఇంటర్ రేడియో నిర్వహించినకార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. గ్రీన్ ల్యాండ్‌పై సైనిక శక్తి వాడను అనిఎలాంటి హామీ ఇవ్వలేనంటూడొనాల్డ్ ట్రంప్ తాజావ్యాఖ్యలుకలకలం సృష్టించాయి. ఆయన దాదాపు కొన్నేళ్ల నుంచి గ్రీన్ ల్యాండ్‌ను అమెరికా స్వాధీనం చేసుకోవాలని భావిస్తున్నారు.ఆయన తొలి విడత పాలనలో ఈ దిశగా కొంత ప్రయత్నం చేసినా ఫలితం లభించలేదు.

# షేక్ హసీనా పాస్‌పోర్టు రద్దు వేళ.. వీసా గడువు పొడిగించిన భారత్..!



ఢిల్లీ: అనూహ్యంగా పదవి కోల్పోయి భారత్‌లో ఆశ్రయం పొందుతోన్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పై స్వదేశంలో ఎన్నో ఆరోపణలు వస్తున్నాయి. దీంతో ఆమెను తమకు అప్పగించాలని ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం ఇప్పటికే న్యూదిల్లీకి సందేశం పంపింది. తాజాగా ఆమె పాస్‌పోర్టును రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ పరిణామాల వేళ భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆమె వీసా గడువును పొడిగించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. హసీనా మరికొంత కాలం భారత్‌లో ఉండేందుకు వీలుగా ఆమె వీసా గడువును కేంద్రం పొడిగించినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. స్థానిక ఫారినర్స్ రీజినల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ ద్వారా వచ్చిన అభ్యర్థనను కేంద్రం పరిశీలించిన అనంతరం పొడిగింపుపై నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇదే సమయంలో హసీనాకు శరణార్థిగా ఆశ్రయం కల్పించనున్నారంటూ వస్తున్న వార్తలను సదరు వర్గాలు కొట్టిపారేశాయి.పదహారేళ్లుగా కొనసాగుతున్న షేక్ హసీనా ప్రభుత్వం గతేడాది ఆగస్టులో జరిగిన ఉద్యమం కారణంగా పతనమైంది. దీంతో పదవీచ్యుతురాలైన ఆమె.. స్వదేశాన్ని వీడి భారత్‌కు వచ్చి ఓ రహస్య ప్రాంతంలో నివసిస్తున్నారు. ఆ తర్వాత స్వదేశంలో ఆమెపై అనేక కేసులు నమోదయ్యాయి. అరెస్టు వారెంట్లు కూడా జారీ అయ్యాయి. ఈ క్రమంలోనే హసీనాకు తమకు అప్పగించాలంటూ గత డిసెంబరులో బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం భారత ప్రభుత్వానికి ఒక దౌత్య సందేశం పంపింది. అయితే, "ఈ వ్యవహారంపై తాము వ్యాఖ్యానించాల్సిందేమీ లేదు" అని భారత విదేశీ వ్యవహారాల శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అప్పట్లో ప్రకటించారు. ఈ క్రమంలోనే ఆమె పాస్‌పోర్టును బంగ్లా ప్రభుత్వం మంగళవారం రద్దు చేసింది.

# ఇంటర్‌లో కీలక సంస్కరణలకు ప్రతిపాదనలు..

**సలహాలు, సూచనలకు బోర్డు ఆహ్వానం**

**విశ్వంభర, అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్ విద్యలో కీలక సంస్కరణలకు సర్కారు రంగం సిద్ధం చేస్తోంది. ఇందుకోసం చేసిన ప్రతిపాదలనపై విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల నుంచి సూచనలు, సలహాలను కోరుతోంది. వాటి ఆధారంగా సంస్కరణలు తీసుకురావాలని చూస్తున్నట్లు ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి కృతికా శుక్లా వెల్లడించారు. బుధవారం తాడేపల్లిలోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.

''ఇంటర్ విద్యా వ్యవస్థలో తీసుకొచ్చే సంస్కరణల ఫలితాలు దాదాపు 10లక్షల మంది విద్యార్థుల జీవితాలకు సంబంధించిన అంశం. అందుకే విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తలు, భాగస్వామ్య పక్షాల నుంచి వచ్చిన సూచనలు, సలహాల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటాం. ఇందుకోసం జనవరి 26లోగా సూచనలు, సలహాలను biereforms@gmail.com పంపండి. ప్రతిపాదిత సంస్కరణల విధానాలు bieap.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి'' అని కృతికా శుక్లా తెలిపారు.

ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు రద్దు అంటూ కొంతమంది చేస్తున్న ప్రచారం అవాస్తవం. ఇంటర్ విద్యకు సంబంధించి కొన్ని సంస్కరణలను తీసుకువచ్చే విషయమై విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యావేత్తల సలహాలను మాత్రమే కోరడం జరిగింది. ప్రజలు తమ సూచనలను జనవరి 26 లోపు biereforms@gmail.comకు మెయిల్ చేయాలి. ప్రతిపాదిత సంస్కరణల విధానాలు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. అందువల్ల ప్రజలెవరూ ఇలాంటి వదంతులను నమ్మొద్దు
'ఎక్స్'లో ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్‌చెక్ విభాగం

**ఇంటర్నల్‌గా ఫస్టియర్ పరీక్షలు!**

దేశంలో తెలుగు రాష్ట్రాలు మినహా మిగతా రాష్ట్రాల బోర్డుల్లో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు నిర్వహించడంలేదని కృతికా శుక్లా అన్నారు. అత్యధిక శాతం ఇంటర్ బోర్డులు, యూనివర్శిటీల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షల్ని మాత్రమే నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ఈ నిర్ణయం మేలు చేస్తుందని భావిస్తున్నామన్నారు. చాలా ఏళ్లుగా ఇంటర్ విద్యలో సంస్కరణలు జరగలేదని.. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా ఇంటర్ విద్యలో సంస్కరణలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ క్రమంలోనే ఆయా కళాశాలలు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలను ఇంటర్నల్‌గా నిర్వహిస్తాయన్న కృతికా శుక్లా.. ఇంటర్ మొదటి సంవత్సరంలో 202526 విద్యా సంవత్సరం నుంచి సీబీఎస్‌ఈ సిలబస్ ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు.

**నీట్, జేఈఈ సిలబస్‌తో సారూప్యత కోసం..**

ఇంటర్ విద్యలో నాలుగు విధాలుగా సంస్కరణలు చేయాలని భావిస్తున్నామన్నారు. సిలబస్ సవరణ, నూతన సబ్జెక్టు కాంబినేషన్ల ప్రతిపాదన, పరీక్షల్లో మార్కుల కేటాయింపు విధానం, ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలపై నిర్ణయం వంటివి ఉన్నాయని వివరించారు. పాఠశాల విద్యా శాఖ 202425 విద్యా సంవత్సరం నుంచి పదో తరగతిలో ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను ప్రవేశపెట్టిందని, తదనుగుణంగా 202526 విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో విద్యాభ్యాసన ఎటువంటి ఒడుదొడుకుల్లేకుండా సాగేందుకు ఎన్సీఈఆర్టీ పాఠ్యపుస్తకాలను ప్రవేశ పెట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. జాతీయ స్థాయి పోటీ పరీక్షలైన నీట్, జేఈఈ సిలబస్‌లతో సారూప్యత సాధించేందుకు ప్రస్తుతం అమలులో ఉన్న సిలబస్‌ను సవరించాల్సి అవసరం ఉందని పేర్కొన్నారు.



**14 కమిటీలు ఏర్పాటు చేసి...**

దేశవ్యాప్తంగా 15కి పైగా రాష్ట్రాలు ఇంటర్ విద్యలో ఎన్సీఈఆర్టీ పాఠ్య పుస్తకాలను ప్రవేశ పెట్టాయని కృతికా శుక్లా తెలిపారు. విద్యా రంగంలో విశేష అనుభవం ఉన్న విశ్వవిద్యాలయ ఆచార్యులు, ఇంటర్, డిగ్రీ కళాశాలల అధ్యాపకులతో ప్రతి సబ్జెక్టుకు ఒక నిపుణుల కమిటీ చొప్పున మొత్తం 14 కమిటీలను ఏర్పాటు చేసి వారి సిఫారసుల ప్రకారం మార్పులను ప్రతిపాదించినట్లు చెప్పారు. దేశ వ్యాప్తంగా ఇంటర్ పరీక్ష పత్రాల మూల్యాంకనంలో మార్పులను పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె గుర్తు చేశారు. ఇంటర్ ఫస్టియర్ పరీక్షల్ని బోర్డు నిర్ణయించిన సిలబస్, బ్లూ ప్రింట్ ఆధారంగా కాలేజీల్లో అంతర్గతంగా నిర్వహిస్తారన్నారు. ద్వితీయ ఇంటర్ పరీక్షలను ఆ ఏడాది సిలబస్‌తోనే నిర్వహించి ఫలితాలు విడుదల చేస్తారన్నారు. కొత్త ముసాయిదా ప్రకారం ఇంటర్ పరీక్షల విధానంలోనూ సమూల మార్పులు చోటుచేసుకోనున్నాయని కృతికా శుక్లా తెలిపారు. ప్రతి సబ్జెక్టులో ఇంటర్నల్, ప్రాక్టికల్స్ తప్పనిసరన్నారు. ఇంటర్ బోర్డు పరీక్షల్లో మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు, ఖాళీలను పూరించడం, ఏకపద సమాధానాలు వంటి వాటికి మార్కుల్ని ప్రతిపాదించారన్నారు. వ్యాసరూప ప్రశ్నలకు 8 మార్కులకు బదులు 5/6 మార్కులు కేటాయించాలని భావిస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఇంటర్ బోర్డు పరీక్షల కంట్రోలర్ వి. సుబ్బారావు, అకడెమిక్ జాయింట్ సెక్రటరీ బి. విజయ భారతి, ఈఆర్టీడబ్లూ రీడర్ ఎస్. కృష్ణ కాంత్, పరీక్షల ఓఎస్డీ వి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మరోసారి పోలీసు కస్టడీకి విజయ్‌పాల్.. ఒంగోలుకు తరలింపు

**విశ్వంభర, గుంటూరు:** మాజీ ఎంపీ, ప్రస్తుత శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘు రామకృష్ణరాజుపై కస్టోడియల్ టార్చర్ కేసులో నిందితుడు, విశ్రాంత ఏఎస్పీ విజయ్‌పాల్‌ను పోలీసులు మరోసారి కస్టడీకి తీసుకున్నారు. విజయ్‌పాల్‌ను మరోసారి కస్టడీకి అప్పగిస్తూ గుంటూరు ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి జి.ప్రవంతి మంగళవారం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్టయిన విజయ్‌పాల్.. ప్రస్తుతం గుంటూరు జిల్లా జైలులో ఉన్నారు. కోర్టు ఉత్తర్వుల మేరకు గుంటూరు జీజీహెచ్‌లో వైద్య పరీక్షల అనంతరం విజయ్‌పాల్‌ను పోలీసులు ప్రకాశం జిల్లా ఒంగోలుకు తరలిస్తున్నారు. అక్కడ ప్రకాశం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో విచారణ చేయనున్నారు. 24 గంటల పాటు విజయ్‌పాల్‌ను పోలీసులు ప్రశ్నించనున్నారు.గత నెలలో మూడు రోజులపాటు కస్టడీకి తీసుకున్నప్పుడు ఆయన సహకరించలేదని, మరికొందరు సాక్షుల నుంచి కీలక వాంగ్మూలాలు నమోదు చేసిన నేపథ్యంలో విజయ్‌పాల్‌ను మరోసారి కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం బుధవారం నుంచి గురువారం ఉదయం 11 గంటల వరకు పోలీస్ కస్టడీకి అనుమతించింది.

## 10రోజుల పాటు అన్ని ప్రత్యేక దర్శనాలు రద్దు - బీఆర్ నాయుడు



**విశ్వంభర, తిరుమల:** ప్రపంచ వ్యాప్తంగా హిందువులు వైకుంఠ ద్వార దర్శనంపై మాట్లాడుకుంటున్నారని టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు అన్నారు. తిరుమల అన్నమయ్య భవనంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు టీటీడీ అన్ని ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు. ఈ నెల 10న ఉదయం 4.30 గంటలకు ప్రొటోకాల్ దర్శనాలు ప్రారంభమవుతాయని చెప్పారు. 8 గంటలకు సర్వదర్శనం ప్రారంభమవుతుందని చెప్పారు. టోకెన్లు కలిగిన భక్తులకే దర్శనాలకు అనుమతి ఉంటుందని చెప్పారు. ఉదయం 9 నుంచి 11 గంటల వరకు స్వర్ణరథం ఊరేగింపు ఉంటుందని తెలిపారు. అన్ని ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులు (జనవరి 10 నుంచి) రద్దు చేసినట్లు వెల్లడించారు. సామాన్య భక్తుల కోసం సిఫార్సు లేఖల దర్శనం రద్దు చేసినట్లు పేర్కొన్నారు. తిరుపతిలోని టోకెన్ల జారీ కేంద్రాలు ఇప్పటికే భక్తులతో కిక్కిరిసిపోయాయని తెలిపారు.

## ఆ వార్తలు అవాస్తవం.. తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు: టీటీడీ

**విశ్వంభర, తిరుమల:** గత ప్రభుత్వ హయాంలో టీటీడీ ప్రజా సంబంధాల అధికారిణిగా నిష్కా బేగం అనే వ్యక్తి పని చేసినట్లుగా.. ఆమె ఇంటిపై ఈడీ దాడులు చేసిందంటూ వస్తున్న వార్తలు అవాస్తవమని తితిదే స్పష్టం చేసింది. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ఆమె ఇంట్లో నగలను స్వాధీనం చేసుకున్నట్లు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేస్తున్న ఫొటోలు నిజం కాదని పేర్కొంది. ''టీటీడీలో నిష్కా బేగం అనే వ్యక్తి ప్రజా సంబంధాల అధికారిగా ఎప్పుడూ లేరు. గతంలో ఎక్కడో జరిగిన ఫొటోలను జతపరచి తితిదే పేరును వాడటాన్ని ఖండిస్తున్నాం. భక్తులను తప్పుదోవ పట్టించి వారి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఇలా అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం'' అని తితిదే హెచ్చరించింది.

## మహా కుంభమేళాకు బయల్దేరిన శ్రీవారి కల్యాణ రథం

**విశ్వంభర, తిరుమల:** యూపీలోని ప్రయాగ్‌రాజ్‌లో జరగనున్న మహా కుంభ మేళాకు తిరుమల నుంచి శ్రీవారి కల్యాణ రథం బయల్దేరింది. కల్యాణ రథానికి తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి పూజలు చేశారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు కుంభమేళా జరగనుంది. కల్యాణ రథం బయల్దేరిన సందర్భంగా బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడారు. యూపీ ప్రభుత్వం కేటాయించిన 2.5 ఎకరాల స్థలంలో శ్రీవారి నమూనా ఆలయం ఏర్పాటు చేశామన్నారు. 170 మంది సిబ్బందితో ఆ ఆలయంలో తిరుమల తరహాలో అన్ని కైంకర్యాలు నిర్వహిస్తామని చెప్పారు. ఉత్తరాది భక్తులకు స్వామి వారి ఆర్జిత సేవలను తిలకించే భాగ్యం కల్పిస్తామని తెలిపారు. జనవరి 18, 26.. ఫిబ్రవరి 3, 12 తేదీల్లో శ్రీవారి కల్యాణోత్సవం నిర్వహిస్తామని వివరించారు. కుంభమేళాను దిగ్విజయం చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు.



## ప్రపంచానికి తలమానికంగా డేటా సిటీ : మంత్రి నారా లోకేశ్



విశ్వంభర, విశాఖ: రాష్ట్రానికి ప్రధాని నరేంద్ర మోడీ రూ.2 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు ఇస్తున్నారని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విశాఖలో డీప్‌టెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ డిజిటల్ టెక్నాలజీ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఒక్క కియా పరిశ్రమ రాయలసీమ ముఖచిత్రాన్నే మార్చిందన్నారు. డేటా సిటీ ప్రపంచానికి తలమానికంగా రూపుదిద్దుకోనుందని లోకేశ్ పేర్కొన్నారు. డ్రోన్ల టెక్నాలజీని సహాయ కార్యక్రమాల్లోనూ వినియోగిస్తున్నట్లు వివరించారు. రతన్ టాటా మంచి దార్శనికుడని.. దేశ పురోగతి కోసం పరితపించేవారన్నారు.

## నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు - ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**విశ్వంభర, సంగారెడ్డి:** జీహెచ్ఎంసీ పరిధిలోని పటాన్ చేరు, రామచంద్రపురం, భారతి నగర్ డివిజన్ల పరిధిలో పాత విద్యుత్ స్తంభాల స్థానంలో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడు డివిజన్ల పరిధిలో క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యుత్ స్తంభాల స్థితిపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. పాడైపోయిన విద్యుత్ దీపాల స్థానంలో నూతన వాటిని బిగించేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. రానున్న వేసవికాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించి నూతన స్తంభాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు నిధుల సమస్య ఏర్పడితే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో జీహెచ్ఎంసీ విద్యుత్ విభాగం ఈఈ మల్లికార్జున్, డీఈ లక్ష్మీ ప్రసన్న, ట్రాన్స్కో ఏడీ సంజయ్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గురుకులాల్లో ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలి



**విశ్వంభర, వికారాబాద్:** ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్న ప్రభుత్వము గురుకులాల్లో ప్రవేశాల కోసం విద్యార్థినీ విద్యార్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. 202526 విద్యా సంవత్సరంలో వివిధ గురుకులాల్లో ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశాల కోసం ప్రభుత్వం ఈ ఏడాది ఫిబ్రవరి 23న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించనుందని తెలిపారు. గురుకులాల్లో విద్యను అభ్యసించదల్చిన బాలబాలికలు https://tgcet.cgg.gov.in ద్వారా ఆన్లైన్ లో ఫిబ్రవరి 01వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు కుల ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆదాయ ధ్రువీకరణ పత్రం నెంబరు, ఆధార్ కార్డు నెంబరు, బర్త్ సర్టిఫికెట్, ఫోటో అవసరమని తెలిపారు. పై ధ్రువీకరణ పత్రాల సత్వర జారీ కోసం కలెక్టరేట్లో సహాయ కేంద్రం ఏర్పాటు చేశామని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ కేంద్రం తెరిచి ఉంటుందని అన్నారు. 202526 విద్యా సంవత్సరానికి గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ, సాధారణ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో 6 నుండి 9 వ తరగతి వరకు ఖాళీ సీట్లలో ప్రవేశాల కోసం, గౌలిదొడ్డి లోని సాంఘిక సంక్షేమ గురుకులంలో 9వ తరగతిలో ప్రవేశాల కోసం, ఖమ్మం లోని గిరిజన సంక్షేమ గురుకులం, పరిగిలో ఎస్.ఓ.ఈలలో 8 వ తరగతిలో ప్రవేశాలకై, అలుగునూరులోని సి.ఓ.ఈలో 9 వ తరగతిలో అడ్మిషన్ల కోసం, రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్స్ స్కూల్ లో 6 వ తరగతిలో ప్రవేశాల కోసం ఆసక్తి గల విద్యార్థులు ఆన్లైన్ ద్వారా గడువులోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ప్రపంచం మెచ్చిన ఏకైక నాయకుడు ప్రధాని మోడీ

## - సీఎం చంద్రబాబు

**విశ్వంభర, విశాఖపట్నం:** ప్రపంచం మెచ్చే ఏకైక నాయకుడు ప్రధాని మోడీ అని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు.

''ఏపీలో ఎన్డీఏ కూటమి 93 శాతం స్ట్రైక్ రేట్‌తో ఘన విజయం సాధించింది. భవిష్యత్తులోనూ ఈ కాంబినేషన్ కొనసాగుతుంది, దేశ రాజకీయాల్లో మోడీ ప్రధానిగా ఉంటారు. ఢిల్లీ ఎన్నికల్లోనూ ఎన్డీఏ గెలుస్తుంది.. రాసి పెట్టుకోండి. పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మోడీ కృషి చేస్తున్నారు. సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలన.. మోడీ నినాదాలు. దేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా మార్చేందుకు మేకిన్ ఇండియా తెచ్చారు. స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా, గతిశక్తి తెచ్చారు. దేశానికి ఆర్థిక రాజధానిగా ముంబయి ఎలా ఉందో.. ఏపీకి విశాఖ అలాంటి ఆర్థిక నగరం'' అని చంద్రబాబు వివరించారు.



**త్వరలో ప్రధాని మోడీ అమరావతికి రావాలి..**

''మోడీని స్ఫూర్తిగా తీసుకొని నిత్యం ముందుకెళ్తాం. త్వరలో అమరావతికి రావాలని ప్రధానిని కోరుతున్నా. నదుల అనుసంధానం మా లక్ష్యం.. అందుకు కేంద్రం సాయం కావాలి. మోడీ కార్యక్రమాల వల్ల దేశం అభివృద్ధిలో దూసుకుపోతోంది. 2047 నాటికి ప్రపంచంలోనే మొదటి లేదా రెండో స్థానంలో ఉంటాం. రాష్ట్ర విభజన తర్వాత అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నాం. కేంద్రం సాయంతో నిలదొక్కుకున్నాం.. ముందుకెళ్తున్నాం. సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు చేసే బాధ్యత మాది. కేంద్రం అండతో రాష్ట్రంలో పెట్టుబడులు ఊపందుకున్నాయి. అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి.. కూటమి ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రంలో 20లక్షల ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత మాది. కొప్పర్తి, ఓర్వకల్లు.. పారిశ్రామిక ప్రాంతాలుగా మారుతున్నాయి. అరకు కాఫీని మోడీ బాగా ప్రచారం చేస్తున్నారు. ఏ సమస్య చెప్పినా ఆయన వెంటనే అర్థం చేసుకుంటారు. వెంటనే పనులు జరిగేలా చొరవ చూపిస్తారు. గతంలో ఏ ప్రధాని కూడా ఇంతలా చొరవ చూపలేదు. మన దేశానికి సరైన సమయంలో సరైన ప్రధాని ఉన్నారు'' అని చంద్రబాబు కొనియాడారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అనిత, టీజీ భరత్, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆ యువతికి తల్లయ్యే హక్కు లేదా..? ప్రశ్నించిన బాంబే హైకోర్టు

**ముంబయి:** మానసికంగా పూర్తిస్థాయి పరిపక్వత లేని మహిళకు తల్లయ్యే హక్కులేదా..? అని బాంబేహైకోర్టు ప్రశ్నించింది. తన కుమార్తె మానసిక స్థితి సరిగా లేదని, పెళ్లి కాలేదని.. అందుకే ఆమె 21 వారాల గర్భాన్ని తొలగించాలంటూ ఓ తండ్రి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. కానీ తన కుమార్తె మాత్రం ఆ గర్భాన్ని కొనసాగించాలని అనుకుంటుందని తెలిపారు.

కొన్ని రోజుల క్రితం ఈ అభ్యర్థన రాగా.. ఆ యువతి మానసిక ఆరోగ్య పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని కోర్టు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చింది. ముంబయిలోని జేజే ఆసుపత్రి ఆ నివేదికను బుధవారం న్యాయస్థానం ముందు ఉంచింది. ఆ గర్భిణికి మానసిక అనారోగ్యం లేదని, పరిమితి స్థాయిలోనే మేధో వైకల్యం ఉందని వెల్లడించింది. ఆమె ఐక్యూ 75 శాతంగా ఉందని పేర్కొంది. ఆ గర్భాన్ని కొనసాగించడానికి యువతి పూర్తి ఆరోగ్యంతో ఉందని నివేదికలో వెల్లడించింది. అలాగే గర్భాన్ని తొలగించే విషయంలో సదరు యువతి సమ్మతి ఇక్కడ అన్నింటికంటే ముఖ్యమని ప్రభుత్వ న్యాయవాది వాదన వినిపించారు. ఈ వాదనలు విన్న కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

''సాధారణం కంటే తక్కువ మేధస్సు ఉన్నంతమాత్రానా ఆమెకు తల్లయ్యే హక్కు ఉండదా..? సగటు తెలివితేటలు ఉన్నవారికి తల్లిదండ్రులు అయ్యే హక్కు లేదని చెప్పడం చట్టవిరుద్ధం'' అని వ్యాఖ్యానించింది. ఆమెకు తల్లిదండ్రులు ఎలాంటి మానసికపరమైన చికిత్స అందించలేదని, 2011 నుంచి ఔషధాలు మాత్రమే ఇస్తున్నారన్న అంశం కోర్టు దృష్టికి వెళ్లింది. ఇక గర్భానికి కారణమైన వ్యక్తి గురించి ఆ యువతి తల్లిదండ్రులకు ఇప్పటికే వెల్లడించింది. దీనిపై కోర్టు స్పందిస్తూ.. ''వారిద్దరు మేజర్లు. ఇదేమీ నేరం కాదు. తల్లిదండ్రులుగా చొరవ తీసుకొని, ఆ వ్యక్తితో మాట్లాడాలి'' అని సూచించింది.

# వర్రా రవీందర్‌రెడ్డిని కస్టడీకి తీసుకున్న పోలీసులు

విశ్వంభర, కడప: వైసీపీ సామాజిక మాధ్యమ కార్యకర్త వర్రా రవీందర్‌రెడ్డిని పులివెందుల పోలీసులు 2 రోజుల కస్టడీకి తీసుకున్నారు. కడప జైలు నుంచి ఆయన్ను రిమ్స్‌కు తీసుకెళ్లారు. అక్కడ వైద్య పరీక్షల అనంతరం కడప సైబర్ క్రైమ్ పీఎస్‌లో వర్రా రవీందర్‌రెడ్డిని విచారించనున్నారు. సీఎం చంద్రబాబు , ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ , మంత్రులు లోకేశ్ , అనితలపై అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వర్రా వెనకున్న కుట్రదారులను గుర్తించేందుకు పోలీసులు విచారణ ముమ్మరం చేశారు. ఈ నెల 8, 9 తేదీల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు న్యాయవాది సమక్షంలో వర్రాను విచారించవచ్చునని కడప 4వ అదనపు జిల్లా కోర్టు మంగళవారం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు బుధవారం వర్రాను కడప కేంద్ర కారాగారం నుంచి అదుపులోకి తీసుకున్నారు. ఐటీ, అట్రాసిటీ చట్టాల కింద నవంబరు 8న వర్రాతోపాటు సజ్జల భార్గవ్‌రెడ్డి, అర్జున్‌రెడ్డిలపై కేసు నమోదు కాగా, ఏ1గా ఉన్న వర్రాను నవంబరు 11న అరెస్టు చేశారు. భార్గవరెడ్డి సూచనల మేరకే తెదేపా, జనసేన, కాంగ్రెస్ పార్టీల నాయకులపై అసభ్యకర పోస్టులు పెట్టినట్లు పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో వర్రా పేర్కొన్నారు.





ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ గా మర్యాద పూర్వకంగా కలిశారు. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని అన్నారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ అకాడమీల ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టడం శుభ పరిణామమని, క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని గోపీచంద్ ముఖ్యమంత్రికి చెప్పారు.

## విశాఖలో ప్రధాని మోడీ, చంద్రబాబు, పవన్ రోడ్ షో



**విశ్వంభర, విశాఖపట్నం:** ప్రధాని నరేంద్ర మోడీ విశాఖ పర్యటన కొనసాగుతోంది. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఒకే వాహనంపై సిరిపురం కూడలి నుంచి బహిరంగ సభా వేదిక అయిన ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానం వరకు రోడ్ షో నిర్వహించారు. రోడ్ షోలో అడుగడుగునా పూలు చల్లుతూ ప్రజలు ఘనస్వాగతం పలికారు. మోడీ, చంద్రబాబు, పవన్ ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు.రోడ్ షో అనంతరం ఏయూ ఇంజినీరింగ్ గ్రౌండ్ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగసభకు హాజరైన మోడీకి రాష్ట్ర ప్రజల తరఫున అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ స్వాగతం పలికారు. వేదికపై ప్రధాని మోడీని సీఎం చంద్రబాబు సత్కరించి.. శేష శయనుడి విగ్రహం, అరకు కాఫీ కిట్‌ను బహూకరించారు. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఎంపీలు భరత్, పురందేశ్వరి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు సభకు హాజరయ్యారు.

ఐసీసీ ర్యాంకింగ్స్..

## టాప్-10లోకి రిషభ్ పంత్, బోలాండ్



**లండన్:** ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ రిషభ్ పంత్ తిరిగి టాప్10లోకి వచ్చాడు. ఆస్ట్రేలియాతో సిడ్నీ టెస్టులో రాణించిన అతను మూడు స్థానాలు మెరుగై 739 రేటింగ్ పాయింట్లతో 9వ స్థానంలో నిలిచాడు. సిడ్నీ టెస్టులో పంత్ తొలి ఇన్నింగ్స్‌లో 40, రెండో ఇన్నింగ్స్‌లో 33 బంతుల్లోనే 61 పరుగులు చేసిన సంగతి తెలిసిందే. ఇక, ఆస్ట్రేలియా పేసర్ స్కాట్ బోలాండ్ ఏకంగా 29 స్థానాలు ఎగబాకి టాప్10లోకి దూసుకొచ్చాడు. 745 పాయింట్లతో రవీంద్ర జడేజాతో కలిసి బోలాండ్ 9వ స్థానాన్ని పంచుకున్నాడు. భారత్‌తో జరిగిన చివరి టెస్టులో బోలాండ్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 10 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

మరోవైపు, జస్‌ప్రీత్ బుమ్రా భారత్ తరఫున అత్యధిక రేటింగ్ పాయింట్లు సాధించిన బౌలర్‌గా నిలిచాడు. గత వారం 907 పాయింట్లతో ఉన్న బుమ్రా ఈ వారం ఒక పాయింట్ మెరుగుపర్చుకుని టాప్‌లోనే కొనసాగుతున్నాడు. 2016లో అశ్విన్ 904 రేటింగ్ పాయింట్లు సాధించగా.. బుమ్రా దాన్ని గత వారం అధిగమించిన విషయం సంగతి తెలిసిందే. బ్యాటింగ్ విభాగంలో టాప్5లో ఎలాంటి మార్పులు లేవు. జో రూట్, హ్యారీ బ్రూక్, కేన్ విలియమ్సన్, యశస్వి జైస్వాల్, ట్రావిస్ హెడ్ వరుసగా మొదటి ఐదు స్థానాల్లో ఉన్నారు. దక్షిణాఫ్రికా కెప్టెన్ తెంబా బావుమా మూడు స్థానాలు మెరుగై ఆరో ర్యాంకులో నిలిచాడు. పాక్ బ్యాటర్ బాబర్ అజామ్ ఐదు స్థానాలు ఎగబాకి 12వ ర్యాంకు అందుకున్నాడు. భారత బ్యాటర్లు శుభ్‌మన్ గిల్ ,విరాట్ కోహ్లీ మూడేసి స్థానాలు డౌన్ అయి వరుసగా 23వ, 27వ ర్యాంకులకు పరిమితమయ్యారు. ఆసీస్‌తో చివరి టెస్టుకు దూరంగా రోహిత్ శర్మ రెండు స్థానాలు దిగజారి 42వ ర్యాంకులో ఉన్నాడు.

BGT సిరీస్.. పిచ్ రేటింగ్స్ వచ్చేశాయ్

ఇటీవల ముగిసిన బోర్డర్‌గావస్కర్ ట్రోఫీ సిరీస్‌ను ఆస్ట్రేలియా 31తో కైవసం చేసుకుంది. పెర్త్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో గెలిచి శుభారంభం చేసిన భారత్.. తర్వాత తడబడి సిరీస్‌ను చేజార్చుకుంది. ఈ ఐదు టెస్టులకు సంబంధించిన పిచ్ రేటింగ్స్‌ను ఐసీసీ తాజాగా ప్రకటించింది. పెర్త్, అడిలైడ్ ఓవల్, గబ్బా, మెల్‌బోర్న్ పిచ్‌లకు 'వెరీ గుడ్' అని, సిడ్నీ పిచ్‌కు 'సంతృప్తికరం' అనే రేటింగ్ ఇచ్చింది. ఇంతకుముందు పిచ్ రేటింగ్ విధానం ఆరు కేటగిరీలుగా ఉండేది. 2023లో దీన్ని నాలుగుకు (వెరీ గుడ్, సంతృప్తికరం, అసంతృప్తికరం, అన్‌ఫిట్) కుదించారు.

## అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ బౌలర్ బుమ్రానే

**- ఆసీస్ మాజీ కెప్టెన్ ప్రశంస**



**సిడ్నీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీని చేజార్చుకున్నప్పటికీ.. టీమ్ఇండియా స్టార్ పేసర్ బుమ్రా అద్భుత ప్రదర్శన మరవలేనిది. ఈ సిరీస్‌లో మొత్తం 32 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన అతడిపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖెల్ క్లార్క్ కూడా బుమ్రాను ఆకాశానికెత్తాడు. అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ బౌలర్ అతడు అని కొనియాడాడు. ''బోర్డర్ గావస్కర్ ట్రోఫీ ముగిసిన అనంతరం బుమ్రా ప్రదర్శన గురించి నేను ఆలోచించాను. అన్ని ఫార్మాట్లలో అతడే అత్యుత్తమ బౌలర్ అని నా అభిప్రాయం. చాలా మంది గొప్ప ఫాస్ట్ బౌలర్లు నాకు తెలుసు. గ్లెన్ మెక్‌గ్రాత్, ఆంబ్రోస్‌లాంటి వారు ఉన్నా.. వారు టీ20 క్రికెట్ ఆడలేదు. అందుకే నేను బుమ్రా పేరు చెబుతున్నాను. ఎలాంటి పరిస్థితుల్లోనైనా, ఎలాంటి ఫార్మాట్టైనా.. అతడు రాణిస్తాడు. అదే అతడిని గొప్ప బౌలర్‌గా మార్చింది'' అని కొనియాడాడు.బుమ్రాపై ఆసీస్ మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ కూడా ప్రశంసలు కురిపించాడు. ఈ సిరీస్‌లో చివరిదైన సిడ్నీ టెస్టులో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో గాయం కారణంగా బుమ్రా మైదానంలోకి రాని విషయం తెలిసిందే. ఒకవేళ అతడు బౌలింగ్ చేసి ఉంటే పరిస్థితి ఎలా ఉండేదోనని ఫించ్ అన్నాడు. ''సిడ్నీ టెస్టు చివరి ఇన్నింగ్స్‌లో బుమ్రా బౌలింగ్ చేసి ఉంటే.. ఆస్ట్రేలియా పరిస్థితి ఎలా ఉండేది..? ఆసీస్ గెలిచింది కానీ.. పరిస్థితి అనుకున్నదానికంటే క్లిష్టంగా మారేది'' అని ఫించ్ అంగీకరించాడు. సిడ్నీ టెస్టులో ఓటమితో భారత్ ఈ సిరీస్‌ను 13 తేడాతో చేజార్చుకున్న విషయం తెలిసిందే. దీంతో డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరే అవకాశాలను కూడా టీమ్ఇండియా కోల్పోయింది.

# టీమ్ఇండియా ప్రదర్శనపై త్వరలో బీసీసీఐ రివ్యూ..



**ముంబయి:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో టీమ్ఇండియా పేలవ ప్రదర్శనతో దారుణంగా విఫలమైంది. 13 తేడాతో సిరీస్‌ను కోల్పోయింది. దీంతో డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరే అవకాశాలు గల్లంతయ్యాయి. మరోవైపు సీనియర్లు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ ఆటతీరుపై విమర్శలు వెల్లువెత్తాయి. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ , అతడి సహాయక సిబ్బంది పాత్ర పైనా పలువురు ప్రశ్నలు లేవనెత్తారు. ఈనేపథ్యంలో టీమ్ఇండియా తాజా ఫలితాలపై బీసీసీఐసమీక్ష చేపట్టనున్నట్లు సమాచారం. పలువురిపై కఠిన చర్యలకు దిగనుందని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే.. అలాంటిదేమీ లేదని తాజా సమాచారం.బీసీసీఐ త్వరలోనే రివ్యూ మీటింగ్ ఏర్పాటుచేయనుందని.. అయితే.. కోచ్‌తోపాటు, సీనియర్లపైనా ఎలాంటి చర్యలు ఉండబోవని ఓ మీడియా కథనం పేర్కొంది. ''అవును.. రివ్యూ మీటింగ్ ఉంటుంది. అయితే..ఎవరినీ జట్టు నుంచి తొలగించరు. బ్యాటర్ల పేలవ ప్రదర్శనకు కోచ్‌పై చర్యలు తీసుకోలేం. గౌతమ్ గంభీర్ కోచ్‌గా కొనసాగుతాడు. అలాగే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇంగ్లాండ్ సిరీస్ ఆడతారు. ప్రస్తుతం టీమ్ఇండియా దృష్టి అంతా త్వరలో జరిగే ఛాంపియన్స్ ట్రోఫీపైనే ఉంది' అంటూ ఓ బీసీసీఐ అధికారి చెప్పినట్లు ఆ మీడియా కథనం పేర్కొంది.టీమ్ఇండియా రెండోసారి టీ20 ప్రపంచకప్ సాధించడంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఎంతో కీలకంగా వ్యవహరించారు. ఆ తర్వాత ఫామ్‌నందుకోవడంలో విఫలమవుతున్నారు. ఆటగాళ్లు, జట్టు ప్రదర్శనలపై త్వరలోనే సమీక్ష జరగనున్నట్లు.. అయితే జట్టు ఓటములకు ప్రధాన కోచ్‌ను నిందించలేమని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు పాకిస్థాన్ ఆతిథ్యమిచ్చే ఛాంపియన్స్ ట్రోఫీలో రోహిత్, కోహ్లీలకు అవకాశం ఇస్తారని.. ఆ తర్వాత జూన్‌లో జరిగే ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌కు వీరిని కొనసాగిస్తారని తెలుస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ ఇంగ్లండ్‌తో స్వదేశంలో ఐదు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. జూన్‌లో ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌లో తలపడనుంది.

ఇక ఇటీవల ముగిసిన బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో రోహిత్, కోహ్లీ పేలవ ప్రదర్శనతో తీవ్రంగా నిరాశపరిచిన విషయం తెలిసిందే. కోహ్లీ పెర్త్ టెస్టులో సెంచరీ మినహా రాణించిందేలేదు. ఆఫ్‌స్టంప్ ఆవల బంతిని వేటాడే తన బలహీనతను కొనసాగిస్తూ వికెట్లు సమర్పించుకున్నాడు. ఇలా ఈ సిరీస్‌లో ఎనిమిది సార్లు అతడు పెవిలియన్ బాట పట్టడం గమనార్హం. ఇక ఈ సిరీస్‌లో రోహిత్ ప్రదర్శన గురించి ఎంత తక్కువ చెప్పుకొంటే అంత మంచిది. అతడు ఆడిన మూడు టెస్టుల్లో చేసిన మొత్తం పరుగులు 31 మాత్రమే. మరోవైపు గంభీర్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం టీమ్ఇండియాకు ఆశించిన ఫలితాలు రావడం లేదు.

## టెస్టు కెప్టెన్‌గా బుమ్రా వద్దు.. ఆ ఇద్దరిలో ఎవరైనా ఓకే: మహ్మద్ కైఫ్



ముంబయి: టెస్టుల్లో రోహిత్ శర్మ కెరీర్ ముగింపు దశకు వచ్చేసింది. 38 ఏళ్ల రోహిత్ ఇటీవల బోర్డర్‌గావస్కర్ ట్రోఫీలో ఐదు ఇన్నింగ్స్‌ల్లో 5 ఇన్నింగ్స్‌ల్లో 31 పరుగులు మాత్రమే చేశాడు. దీనికితోడు బీజీటీ సిరీస్‌ను భారత్ 13తో కోల్పోవడంతో రోహిత్‌పై టీమ్ఇండియా అభిమానులు విమర్శలు చేస్తున్నారు. అతడు టెస్టుల్లోంచి వైదొలగాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే రోహిత్ తర్వాత టెస్టు కెప్టెన్ ఎవరవుతారనే చర్చ మొదలైంది. పెర్త్ టెస్టులో బుమ్రా సారథ్యంలో విజయం సాధించింది. భవిష్యత్తులో అతడినే పూర్తిస్థాయి కెప్టెన్ చేయాలని కొంతమంది మాజీలు సూచిస్తున్నారు. అయితే, ఈ ప్రతిపాదనను భారత మాజీ ఆటగాడు మహ్మద్ కైఫ్ వ్యతిరేకించాడు. కెప్టెన్సీ అనేది అతడిపై అనవసరమైన ఒత్తిడికి దారితీస్తుందన్నాడు.

'భవిష్యత్తులో జస్‌ప్రీత్ బుమ్రా కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టడు. రోహిత్ శర్మ తర్వాత అతడిని సారథిగా నియమించడం సరైన ఆలోచన కాదు. ఎందుకంటే జట్టు కోసం తన జీవితాన్ని ధారపోసిన ఏకైక బౌలర్ బుమ్రా. ఇతర బౌలర్ల నుంచి సరైన సహకారం లేకున్నా ఎంతో ఒత్తిడిని ఎదుర్కొంటాడు. అతను గాయపడటానికి కారణం అదే. బుమ్రా గాయపడడం (సిడ్నీ టెస్ట్) ఇది మొదటిసారి కాదు. అతను కెప్టెన్ కావొద్దని బలంగా కోరుకుంటున్నా. బ్యాటర్లయిన రిషభ్ పంత్ లేదా కేఎల్ రాహుల్ టీమ్ఇండియా సారథి అవ్వాలనుకుంటున్నా. పంత్, రాహుల్‌కు ఐపీఎల్‌లో కెప్టెన్సీ చేసిన అనుభవం ఉంది. వారిద్దరిలో ఒకరిని కెప్టెన్‌గా ఎంపిక చేస్తే బాగుంటుంది' అని మహ్మద్ కైఫ్ వివరించాడు.

భారత్‌కు కష్టకాలం: గిల్‌క్రిస్ట్

భవిష్యత్తులో టెస్టుల్లో టీమ్ఇండియా కష్టకాలం ఎదుర్కొనుందని ఆసీస్ మాజీ వికెట్ కీపర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ అభిప్రాయపడ్డాడు. బుమ్రాను పూర్తిస్థాయి కెప్టెన్‌గా చేస్తే అతడిపై వర్క్‌లోడ్ ఎక్కువ అవుతుందన్నాడు. 'బుమ్రా ఫుల్‌టైమ్ కెప్టెన్‌గా ఉంటాడో లేదో నాకు తెలియదు. అది అతనికి కొంచెం సవాలుగా ఉండవచ్చని నేను భావిస్తున్నాను. కాబట్టి, తదుపరి కెప్టెన్ ఎవరవుతారు? విరాట్ కోహ్లీ కి తిరిగి కెప్టెన్సీ పగ్గాలు అప్పగించాలని చూస్తే అతను దాన్ని తిరస్కరించినా నేను ఆశ్చర్యపోను. భవిష్యత్తులో టీమ్ఇండియా కష్టకాలం ఎదుర్కొనుంది. పాత ఆటగాళ్ల స్థానాలను భర్తీ చేయడానికి కొత్త ప్లేయర్లు సిద్ధంగా ఉన్నారు. ఐపీఎల్ వల్ల అన్ని విభాగాల నుంచి చాలామంది ప్రతిభావంతులు వస్తున్నారు. కానీ, వారు వెంటనే అంతర్జాతీయ క్రికెట్‌లో సక్సెస్ అవుతారని చెప్పలేం. దీంతో కొంతకాలం టీమ్ఇండియా సవాళ్లను ఎదుర్కొంటుందని భావిస్తున్నా. జూన్‌లో టీమ్ఇండియా ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. అప్పుడు ఇంగ్లాండ్ బౌలర్లు ఫిట్‌గా ఉంటే భారత్‌కు కష్టాలు తప్పవు' అని గిల్‌క్రిస్ట్ పేర్కొన్నాడు.

అంతర్జాతీయ క్రికెట్‌కు

## రిటైర్మెంట్ ప్రకటించిన న్యూజిలాండ్ స్టార్ క్రికెటర్ గప్తిల్



**న్యూజిలాండ్:** న్యూజిలాండ్ స్టార్ క్రికెటర్ మార్టిన్ గప్తిల్ ( బుధవారం అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. 2009లో అరంగేట్రం చేసిన గప్తిల్.. కివీస్ తరఫున 198 వన్డేలు, 122 టీ20లు, 47 టెస్టులు ఆడాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 13,463 పరుగులు చేశాడు. 38 ఏళ్ల గప్తిల్ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఎక్కువ సక్సెస్ అయ్యాడు. టీ20ల్లో న్యూజిలాండ్ తరఫున అత్యధిక పరుగులు చేసిన ఆటగాడు ఇతనే. 122 మ్యాచ్‌ల్లో 3531 పరుగులతో అగ్రస్థానంలో ఉన్నాడు. వన్డేల్లో రాస్ టేలర్ (8,607) ,స్టీఫెన్ ఫ్లెమింగ్ (8,007) తర్వాత అత్యధిక (7,346) రన్స్ చేసిన మూడో న్యూజిలాండ్ బ్యాటర్‌గా గప్తిల్ నిలిచాడు.2009, జనవరిలో వెస్టిండీస్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో అరంగేట్రం చేసిన ఇతను.. తొలి మ్యాచ్‌లోనే 135 బంతుల్లో 122 పరుగులు చేసి సంచలనం సృష్టించాడు. దీంతో వన్డేల్లో అరంగేట్రంలోనే సెంచరీ చేసిన తొలి కివీస్ బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. వన్డే ప్రపంచ కప్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు చేసింది కూడా మార్టిన్ గప్తిలే. 2015 వరల్డ్ కప్‌లో వెస్టిండీస్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్‌లో (237* 163 బంతులలో 24 ఫోర్లు, 11 సిక్స్‌లు) డబుల్ సెంచరీతో వీరవిహారం చేశాడు. ఇతను వన్డేల్లో 18, టెస్టుల్లో 3, టీ20ల్లో 2 సెంచరీలు సాధించాడు. 2022, అక్టోబర్‌లో చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు.

ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో

## ఆ ముగ్గురికి ఛాన్స్‌పై అనుమానాలు..!



**ముంబయి:** ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీపైనే ఇప్పుడు అందరి దృష్టి నెలకొంది. అంతకుముందు భారత్ స్వదేశంలో ఇంగ్లండ్‌తో వన్డే, టీ20 సిరీస్‌లు ఆడనుంది. ఈనేపథ్యంలో జట్లను ప్రకటించాల్సి ఉంది. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడనున్న భారత జట్టే.. ఛాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటివరకూ జట్లను ప్రకటించనప్పటికీ.. ఎవరిని తీసుకుంటారు.. ఎవరిని పక్కనపెడతారనే విషయాలపై తీవ్ర చర్చ కొనసాగుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో ముగ్గురు కీలక ఆటగాళ్లకు ఈసారి అవకాశం లభించకపోవచ్చని తాజాగా వార్తలు వెలువడుతున్నాయి.

కేఎల్ రాహుల్ , రవీంద్ర జడేజా , మహ్మద్ షమీ లకు ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో చోటు దక్కకపోవచ్చని ఓ మీడియాలో వార్తలు వచ్చాయి. మోకాలిలో వాపు కారణంగా ఆసీస్ సిరీస్‌కు దూరంగా ఉన్న సీనియర్ పేసర్ మహ్మద్ షమీ తిరిగి జట్టులోకి వచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. అయితే.. వన్డే ప్రపంచకప్ ఫైనల్ అనంతరం షమీ టీమ్ఇండియాకు ఆడలేదు. ఇక వైట్ బాల్ ఫార్మాట్‌లో రవీంద్ర జడేజా బ్యాటింగ్ మునుపటిలా లేదని.. అతడి స్థానంలో వన్డేలకు అక్షర్ పటేల్ మరింత ప్రభావవంతంగా కనిపిస్తాడని పలువురు అంటున్నారు. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో వికెట్ కీపర్ స్లాట్ కోసం కేఎల్ రాహుల్, పంత్‌ల మధ్య పోటీ ఉంటుందని చెబుతున్నారు.

రోహిత్ నాయకత్వంలోనే ఛాంపియన్స్ ట్రోఫీకి..!

మరోవైపు ఇటీవల పేలవ ప్రదర్శనతో తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నప్పటికీ.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు ఇందులో చివరి అవకాశం కల్పిస్తారని తెలుస్తోంది. అలాగైతే రోహిత్ శర్మనే ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టును ముందుండి నడిపిస్తాడు.జనవరి 12లోపు ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించాల్సి ఉంది. ఫిబ్రవరి 19 నుంచి ఈ ట్రోఫీ ప్రారంభం కానుంది. అంతకుముందు ఇంగ్లండ్‌తో టీమ్ఇండియా జనవరి 22 నుంచి ఐదు టీ20లు, మూడు వన్డేలు ఆడనుంది. ఆ ముగ్గురికి ఛాన్స్‌పై అనుమానాలు..!

స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్

## ఐపీఓకు అనూహ్య స్పందన..

**185 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్**




**హైదరాబాద్:** హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్ ఐపీఓకు అనూహ్య స్పందన లభించింది. తొలి రోజు కొన్ని నిమిషాల్లోనే పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకున్న ఈ పబ్లిక్ ఇష్యూ.. చివరి రోజైన బుధవారం నాటికి 185.48 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ కేటగిరీ నుంచి అత్యధికంగా 327 రెట్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ కోటా 275.21 రెట్లు సబ్‌స్క్రైబ్ అవ్వగా.. రిటైల్ పోర్షన్ 65.71 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. ఇప్పటికే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.123.02 కోట్లు కంపెనీ సమీకరించింది.

ఫార్మా కంపెనీలకు గ్లాస్ లైనింగ్ పరికరాలు, ప్రత్యేక ఇంజినీరింగ్ ఉపకరణాలు, అత్యంత సంక్లిష్ట విడిభాగాలను స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ కంపెనీ సరఫరా చేస్తుంది. ఐపీఓలో భాగంగా 2.05 కోట్ల షేర్లు (2,08,29,567) సబ్‌స్క్రిప్షన్‌కు ఉంచగా.. మొత్తం 380 కోట్ల షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. అంటే రూ.410 కోట్ల ఐపీఓకు గానూ రూ.53,238 కోట్ల విలువైన బిడ్లు రావడం గమనార్హం. ధరల శ్రేణిని ఒక్కో షేరుకు రూ. 133140గా కంపెనీ నిర్ణయించింది. ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ.210 కోట్లకు సమానమైన షేర్లను, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 1.43 కోట్ల షేర్లను ప్రమోటర్లు విక్రయించారు. ఫ్రెష్ ఇష్యూ ద్వారా వచ్చిన నిధులను రుణాల చెల్లింపులు, సబ్సిడరీ సంస్థ ఎస్2 ఇంజినీరింగ్ ఇండస్ట్రీలో పెట్టుబడులు, వ్యూహాత్మక కొనుగోళ్లు, మెషినరీ కొనడానికి, సాధారణ కార్పొరేట్ అవసరాలకు కంపెనీ వినియోగించనుంది. జనవరి 13న కంపెనీ లిస్ట్ కానుంది.

## ఓలాకు సెబీ వార్నింగ్ లెటర్.. షేర్లపై ప్రభావం!

**ముంబయి:** విద్యుత్ వాహన తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. నిబంధనలు ఉల్లంఘించినందుకు గానూ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ హెచ్చరిక లేఖ జారీ చేసింది. ఈ వార్తల నేపథ్యంలో ఓలా షేర్లు 4 శాతం మేర క్షీణించాయి. 12:35 గంటల సమయంలో కాస్త కోలుకొని 2.68 శాతం నష్టంతో రూ.77.04 వద్ద ట్రేడవుతున్నాయి.సాధారణంగా కంపెనీకి సంబంధించిన అన్ని ప్రణాళికల్ని ముందుగా ఎక్స్ఛేంజీలకు వెల్లడించాల్సి ఉంటుంది. కానీ ఓలా ఎలక్ట్రిక్ సీఈఓ భవీశ్ అగర్వాల్ తన రిటైల్ స్టోర్ల సామర్థ్యాన్ని 4 రెట్లు పెంచుతున్నట్లు 'ఎక్స్' వేదికగా తొలుత వెల్లడించారు. 'కస్టమర్లకు మెరుగైన సేవల్ని అందించాలనే లక్ష్యంతో ప్రస్తుతం ఉన్న 800 స్టోర్‌ల సంఖ్యను 4000కు పెంచనున్నాం' అని 2024 డిసెంబర్ 2 ఉదయం 9:58 గంటలకు సోషల్‌మీడియా వేదికగా వెల్లడించారు. అయితే స్టాక్ ఎక్స్ఛేంజీలకు ఈ సమాచారం మధ్యాహ్నం 1:36 గంటల నుంచి 1:41 గంటలకు అందిందని సెబీ పేర్కొంది.రెగ్యులేటర్ నియమాల ప్రకారం.. స్టాక్ మార్కెట్లో నమోదిత సంస్థలకు సంబంధించిన అన్ని ఈవెంట్‌లు లేదా ఇతర సమాచారాన్ని ఏ సందర్భాల్లోనైనా బహిర్గతం చేసే ముందు స్టాక్ ఎక్స్ఛేంజీలకు వివరాలు అందించాల్సి ఉంటుంది. కానీ ఓలా మాత్రం సమాచారాన్ని మొదట బహిర్గతం చేసి ఆ తర్వాత స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలిపిందని సెబీ వెల్లడించింది. నిబంధనలు పాటించడంలో ఓలా విఫలమైందని పేర్కొంది. దీంతో నిబంధనల ఉల్లంఘనల్ని తీవ్రంగా పరిగణించిన నియంత్రణ సంస్థ ఓలాకు హెచ్చరిక లేఖ జారీ చేసింది. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించింది. సెబీ లేఖపై ఓలా స్పందించింది. హెచ్చరిక కారణంగా ఎలాంటి ఆర్థికపరమైన చిక్కులు ఉండవని పేర్కొంది. ఈ వివరణతో షేర్లు కాస్త కోలుకున్నాయి.

## మెటాలో ఫ్యాక్ట్‌చెకర్‌లను తొలగించిన జుకర్‌బర్గ్



**ముంబయి:** నకిలీ, హానికార సమాచార వ్యాప్తి కట్టడి కోసం అనుసరిస్తోన్న సెన్సార్‌షిప్ విధానాల్లో మెటా మార్పులు చేసింది. ఫ్యాక్ట్‌చెకర్‌లను తొలగించింది. ఈమేరకు టెక్ సంస్థ సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ ప్రకటించారు. త్వరలో అమెరికా పగ్గాలు చేపట్టబోతున్న డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగానికి అనుకూలంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.''సెన్సార్‌షిప్ అధిక స్థాయిలో ఉన్న పరిస్థితికి చేరుకున్నాం. ప్రస్తుతం మేం మా తప్పులను తగ్గించుకోవడంపై దృష్టిపెడతాం. మా విధానాలను సరళీకరించి, మా ప్లాట్‌ఫాంలలో స్వేచ్ఛ, భావవ్యక్తీకరణను పునరుద్ధరించే దిశగా చర్యలు తీసుకుంటాం'' అని జుకర్‌బర్గ్ ఓ వీడియో విడుదల చేశారు. జుకర్‌బర్గ్ ప్రకటన వెలువడగానే ట్రంప్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ సానుకూలంగా స్పందించారు. ఇది ఆకట్టుకునే నిర్ణయమంటూ జుకర్‌బర్గ్‌ను ఉద్దేశించి ట్రంప్ స్పందించారు. భావ ప్రకటన స్వేచ్ఛకు అనుకూలంగా వాదించే మస్క్ మెటాలో చేసిన మార్పులను స్వాగతించారు. ఈ టెక్ సంస్థలో ఉన్న ఫ్యాక్ట్‌చెకింగ్ నిబంధనలను గతంలో వీరిద్దరూ తీవ్రంగా విమర్శించారు. సెన్సార్‌షిప్ అంటూ వ్యాఖ్యలు చేశారు. తాజా నిర్ణయంతో ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, థ్రెడ్ సహా అన్ని మెటా ప్లాట్‌ఫామ్‌లలో ఈ ఫ్యాక్ట్ చెకింగ్ తొలగింపు అమలవుతుంది. అలాగే గతంలో ఎక్స్ అందుబాటులోకి తెచ్చిన కమ్యూనిటీ నోట్స్ తరహా విధానాన్ని తీసుకురానున్నట్లు తెలుస్తోంది.కమ్యూనిటీ నోట్స్ యూజర్ ఆధారిత ఫ్యాక్ట్ చెకింగ్ ప్రోగ్రామ్. వివిధ దృక్కోణాలు గలవారికిది బాగా తోడ్పడుతుంది. తప్పుదారి పట్టించే అవకాశం గల పోస్టులకు సందర్భాలను జోడించటానికిది వీలు కల్పిస్తుంది. ఇలా సరైన సమాచారం ప్రసారం కావటానికి దోహదం చేస్తుంది. కంట్రిబ్యూటర్లు ఏ పోస్టు మీదైనా నోట్స్ పెట్టొచ్చు. భిన్న రంగాలకు చెందిన కంట్రిబ్యూటర్లు ఆ నోట్ ఉపయోగపడుతుందని రేట్ ఇచ్చినట్టయితే ఆయా పోస్టులు అందరికీ కనిపిస్తాయి. ఎక్స్ నిబంధనలను ఉల్లంఘిస్తే తప్ప కమ్యూనిటీ నోట్‌తో కూడిన పోస్టును లేబుల్ చేయటానికి, తొలగించటానికి వీలుండదు.

## ఫ్లాట్‌గా ముగిసిన స్టాక్ మార్కెట్లు.. 23,700 దిగువకు నిఫ్టీ



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు బుధవారం ఫ్లాట్‌గా ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో మిశ్రమ సంకేతాల మధ్య ఉదయం మార్కెట్ ప్రారంభంలోనే నష్టాల్లోకి జారుకున్న సూచీలు ఆ తర్వాత కాస్త కోలుకున్నాయి. ఐటీ, ఎఫ్ఎంసీజీ, గ్యాస్ షేర్లలో కొనుగోళ్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో చివరకు ఫ్లాట్‌గా ముగిశాయి.సెన్సెక్స్ ఉదయం 78,319.45 పాయింట్ల (క్రితం ముగింపు 78,144.82) వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. రోజంగా తీవ్ర ఒడుదొడుకులను ఎదుర్కొన్న సూచీ ఇంట్రాడేలో 77,486.79 78,319 మధ్య కదలాడింది. చివరకు 50 పాయింట్ల నష్టంతో 78,148.49 వద్ద స్థిరపడింది. నిఫ్టీ ఇంట్రాడేలో 23,496 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరకు 18 పాయింట్ల నష్టంతో 23,688 వద్ద ముగిసింది.

సెన్సెక్స్ 30 సూచీలో అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎల్అండ్‌టీ, సన్‌ఫార్మా, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎన్టీపీసీ షేర్లు నష్టపోయాయి. టీసీఎస్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, మారుతీ సుజుకీ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 77.72 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2,667.30 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

## ముంబై హై ఫీల్డ్‌లో చమురు ఉత్పత్తిని పెంచనున్న ఓఎన్‌జీసీ

**ముంబయి:** భారత్‌లోని పశ్చిమ తీరంలో ఉన్నటువంటి దేశంలోనే అతిపెద్ద చమురు ఉత్పత్తి క్షేత్రమైన ముంబై హై ఫీల్డ్ నుంచి చమురు, గ్యాస్ ఉత్పత్తిని పెంచడానికి..తమకు ప్రముఖ ఎనర్జీ మేజర్ BP ఎక్స్‌ప్లోరేషన్(ఆల్ఫా) లిమిటెడ్ సాంకేతిక సేవలను అందిస్తుందని ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్(ONGC) బుధవారం తెలిపింది. 1974లో కనుగొన్న ముంబై హై ఫీల్డ్‌లో ఉత్పత్తి గణనీయంగా తగ్గినందున తిరిగి ఉత్పత్తిని 60% వరకు పెంచాలని BP లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఓఎన్‌జీసీ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది.ఈ చమురు క్షేత్రం 1985లో రోజుకి 4,71,000 బ్యారెల్స్ గరిష్ఠ చమురు ఉత్పత్తి స్థాయికి చేరుకుంది. అయితే, చమురు ఉత్పత్తి 2024లో దాదాపు 1,34,000 బ్యారెల్స్‌కు తగ్గిపోయింది. BP..రిలయన్స్ ఇండస్ట్రీస్ భాగస్వామ్యంతో భారత్ అంతటా 1,900 ఇంధన రిటైల్ స్టేషన్లను నిర్వహిస్తోంది. అంతేకాకుండా, దేశం తూర్పు తీరంలో కృష్ణాగోదావరి బేసిన్‌లోని డీప్‌వాటర్ బ్లాక్ నుంచి చమురు, గ్యాస్‌ను ఉత్పత్తి చేస్తోంది.




## స్విగ్గీ నుంచి 'స్నాక్' యాప్.. 15 నిమిషాల్లోనే ఫుడ్ డెలివరీ

**ముంబయి:** ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ స్విగ్గీ 'స్నాక్' పేరిట కొత్త యాప్‌ను లాంచ్ చేసింది. క్విక్ బైట్స్, బేవరేజెస్, ఫుడ్ డెలివరీలను అందించేందుకు ఈ అప్లికేషన్ తీసుకొచ్చింది. ఈ యాప్ సాయంతో ఆర్డర్ చేస్తే కేవలం 15 నిమిషాల్లోనే డెలివరీ అందించనుంది. ఇప్పటికే ఈ సేవలు బెంగళూరులో అందుబాటులోకి వచ్చాయి.జొమాటోకు అనుబంధ క్విక్ కామర్స్ సంస్థ బ్లింకిట్ 10 నిమిషాల్లోనే స్నాక్స్, ఇతర ఆహార పదార్థాలను డెలివరీ అందించేందుకు బిస్ట్రో యాప్‌ను తీసుకొచ్చింది. మరో క్విక్ కామర్స్ సంస్థ జెప్టో (Zepto) సైతం కేఫ్ ఆఫరింగ్స్ కోసం 'జెప్టో కేఫ్' పేరిట యాప్‌ను లాంచ్ చేసింది. ఇలా వినియోగదారులను ఆకర్షించేందుకు అన్ని సంస్థలు ప్రత్యేక యాప్‌లతో ముందుకొస్తున్న నేపథ్యంలో స్విగ్గీ కూడా కొత్త యాప్‌ను తేవడం గమనార్హం.

స్విగ్గీ ఇప్పటివరకు ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్, డైన్ ఔట్ అన్నింటినీ ఒకే అప్లికేషన్ కింద అందిస్తోంది. ఇక 10 నిమిషాల ఫుడ్ డెలివరీ కోసం 'బోల్ట్' సేవల్ని గతేడాదిలోనే ప్రారంభించింది. దాన్ని స్విగ్గీ యాప్‌లోనే అంతర్భాగంగా అందిస్తోంది. 15 నిమిషాల డెలివరీ కోసం మాత్రం కొత్తగా ఈ SNACC యాప్‌ను తీసుకురావడం గమనార్హం. దీనిద్వారా ఫాస్ట్ ఫుడ్, పానీయాలను విక్రయించనుంది. స్విగ్గీ కొత్త యాప్ గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ స్టోర్‌లో అందుబాటులో ఉంది.

# సంక్రాంతికి వస్తున్నాం

## అందరూ ఎంజాయ్ చేస్తారు: ఐశ్వర్య రాజేష్



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్ లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పాటలు సెన్సేషనల్ హిట్‌గా నిలిచి సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. ట్రైలర్ సినిమాపై అంచనాలని మరింతగా పెంచింది. జనవరి 14న 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**ఈ మూవీ జర్నీ ఎలా స్టార్ట్ అయ్యింది?**

**ఐశ్వర్య రాజేష్ :** సుడల్ వెబ్ సిరిస్ షూటింగ్‌లో వున్నప్పుడు డైరెక్టర్ అనిల్ రావిపూడి నుంచి కాల్ వచ్చింది. ఓ క్యారెక్టర్ కి లుక్ టెస్ట్ చేయాలని అన్నారు. నేను చాలా సర్ ప్రైజ్ అయ్యాను. ఆయన సినిమాలన్నీ చూశాను. ఇందులో నా క్యారెక్టర్ కి ఒక యాస వుంది. ఆ యాసతో పాటు ఆ లుక్ టెస్ట్ కోసం హైదరాబాద్ వచ్చాను. ఓ డైలాగ్ ఇచ్చారు. రెండు లైన్స్ చెప్పగానే చాలని చెప్పి స్క్రిప్ట్ ని నరేట్ చేశారు. నరేషన్‌లో పడిపడి నవ్వుకున్నాను. నా కెరీర్ లో ఇంత ఎంజాయ్ చేసి విన్న స్క్రిప్ట్ ఇదే. భాగ్యం క్యారెక్టర్ కోసం చాలా వెదికారు. ఆ పాత్ర నాకు దక్కడం ఆనందంగా వుంది. ఈ చిత్రంలోని గోదారి గట్టు పాట అందరికీ రీచ్ అయ్యింది. నేను ఎయిర్ పోర్ట్ లో కనిపిస్తే ప్రతి ఒక్కరూ నాతో ఫోటో తీసుకుంటున్నారు. అది ఆ పాటకి వచ్చిన రీచ్. సినిమాలో పాటన్నీ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. పాటలు హిట్ అయితే సగం పాసైపోయినట్లే. ట్రైలర్ ఆ అంచనాలని మరింతగా పెంచింది. ఇది అందరూ ఎంజాయ్ చేసే సినిమా.

**వెంకటేష్ తో యాక్ట్ చేయడం ఎలా అనిపించింది ?**

**ఐశ్వర్య :** మొదట్లో చాలా భయం వేసింది. భాగ్యం మామూలు క్యారెక్టర్ కాదు... కత్తిమీద సాములాంటి. కొంచెం బ్యాలెన్స్ తప్పినా కష్టమే. ఇంతకుముందు ఇలాంటి క్యారెక్టర్ చేయలేదు. ఆడియన్స్ చుస్తున్నప్పుడు జాలి పుట్టే క్యారెక్టర్. కాస్త శ్రుతిమించిన ఓవర్ డోస్ అయిపోతుంది. భాగ్యం పాత్రని అర్థం చేసుకోవడానికి నాకు పదిరోజులు పట్టింది. వెంకీ ఎమోషన్స్ అన్నీ నేచురల్‌గా వుంటాయి. ఆయన టైమింగ్ అద్భుతం. అయితే ఆయన చాలా ఎంకరేజ్ చేసేవారు. భాగ్యం క్యారెక్టర్ లో అదరగొడుతున్నావ్ అని మెచ్చుకునే వారు. కానీ డైలాగులు ఇచ్చేటప్పుడు టెన్షన్ వచ్చేసేది. చేతులు వణికేవి. ఒకసారి ఫీవర్ కూడా వచ్చింది (నవ్వుతూ). వెంకీ, అనిల్ సపోర్ట్ మర్చిపోలేను. వెంకీ గారు చాలా పాజిటివ్‌గా వుంటారు.

**మీనాక్షి చౌదరితో యాక్ట్ చేయడం గురించి ?**

**ఐశ్వర్య :** మీనాక్షి చాలా సింపుల్. తనకి నాకు దగ్గర పోలికలు. డాక్టర్ చదువుకుంది. కష్టపడి పైకి వచ్చింది. తను చాలా స్వీట్. తనకి నాకు మంచి ఫ్రెండ్షిప్ ఏర్పడింది. మీను సాంగ్ లో తప్పితే.. వెంకటేష్ నేను మీనాక్షి.. ముగ్గురూ సినిమా అంతా ట్రావెల్ అవుతాం. మా ముగ్గురిని చూడాల్సిందే. ఇందులో వెంకీ గారిది మా ఇద్దరి మధ్య నలిగిపోయే క్యారెక్టర్.

**దిల్ రాజు నిర్మాణంలో చేయడం ఎలా అనిపించింది ?**

**ఐశ్వర్య రాజేష్ :** దిల్ రాజు, శిరీష్ బ్యానర్ లో వర్క్ చేయడం నైస్ ఎక్స్ పీరియన్స్.

**మీ కథల ఎంపిక ఎలా వుంటుంది ?**

**ఐశ్వర్య రాజేష్ :** సినిమాలో చేసే అవకాశం అందరికీ రాదు. అదొక అదృష్టం. భిన్నమైన కథలు చెప్పడానికి సినిమా గొప్ప వేదిక. నా వరకూ డిఫరెంట్ రోల్స్ చేయడానికి ఇష్టపడతాను. ఏ పాత్ర చేసినా సోషల్ రెస్పాన్స్ బిలిలిటీ వుండాలని కోరుకుంటాను.



## అది షష్టిపూర్తి చెబుతుంది

### - రాజేంద్ర ప్రసాద్



రూపేష్ కథానాయకుడిగా మా ఆయి (MAA AAI) ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించిన సినిమా 'షష్టి పూర్తి'. నట కిరీటి డా. రాజేంద్ర ప్రసాద్, రెండు సార్లు జాతీయ ఉత్తమ నటి పురస్కారం గెలుచుకున్న అర్చన ఇందులో ప్రధాన తారాగణం. క్లాసిక్ ఫిల్మ్ 'లేడీస్ టైలర్' విడుదలైన 38 ఏళ్ళ తర్వాత వాళ్ళిద్దరూ కలిసి నటిస్తున్న చిత్రమిది. ఆకాంక్షా సింగ్ ఇందులో రూపేష్ సరసన కథానాయికగా నటించారు. పవన్ ప్రభ దర్శకుడు. రూపేష్ చౌదరి నిర్మాత. ఈ చిత్ర గ్లింప్స్‌ని హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో టీమ్ విడుదల చేసింది. ఈ సందర్భంగా నట కిరీటీ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. ''షష్టిపూర్తి.. ఈ అదృష్టం నా ఒక్కడికేనా.. లేదంటే ఇంకెవరికైనా ఉందా? మీడియా వాళ్లని మీడియా మిత్రులు అని అనను. దాదాపు వారు కూడా నాతో పాటు 40, 30 సంవత్సరాలుగా ట్రావెల్ చేస్తున్నారు. అందుకే మీడియా సోదరులు అని అంటాను. ఆ భగవంతుడు నాకిచ్చిన అదృష్టం అని అనుకుంటాను. అదృష్టం ఏమిటని అనుకుంటున్నారా? వయసుకు తగినట్లుగా పాత్రలు. రాజేంద్ర ప్రసాద్‌కు షష్టి పూర్తి. నిజ జీవితంలో నాకు అరవై దాటిన తర్వాత షష్టిపూర్తి పెట్టకుండా తప్పించుకున్నాను. కానీ భగవంతుడు ఇలా షష్టి పూర్తి చేశాడు. ఇది సినిమా కాదు.. జీవితం. మీ అందరి ఇళ్లలోని వస్తువును అయిపోయాను నేను. ఇంట్లో కంచం ఉంటాది.. మంచం ఉంటాది.. ప్రసాదు ఉంటాడు అని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు అని అనేవారని గుర్తు చేసుకున్నారు. నిజంగా నేను 'ఆ నలుగురు' తర్వాత చేసిన సినిమాలు భగవంతుడు వేసిన భిక్ష అనే అనుకోవాలి. ఇది అందరూ కూడా గర్వపడే సినిమా. ఒకప్పుడు నా సినిమాల గురించి ఏం మాట్లాడుకునే వారంటే.. ఇది రాజేంద్రపసాద్ సినిమానా? అయితే కారు పెట్టడానికి ప్లేస్ ఉండదండి. ఫ్యామిలీల ఫ్యామిలీలు సినిమాలకు వస్తారనేవారు. ఒక టికెట్ తెగే దగ్గర 10, 12 టికెట్లు తెగేవని అనేవారు. నిజంగా అది నిజమైతే.. ఈ సినిమాను అందరూ థియేటర్లలో చూడాలి. తల్లిదండ్రుల పెళ్లి చూసే అవకాశం బిడ్డలకు ఉండదు. కానీ పిల్లలు చూడగలిగిన పెళ్లి ఏదైనా ఉందీ అంటే అది షష్టిపూర్తి ఒక్కటే. ప్రతి మనిషికి షష్టిపూర్తి చాలా ముఖ్యం. ఒక అద్భుతమైన సినిమా చేసే అవకాశాన్ని నాకు కల్పించాడు దర్శకుడు పవన్. ఇళయరాజా, కీరవాణి, చైతన్యప్రసాద్ ఇలాంటి వారంతా ఈ సినిమాకు పనిచేశారంటే.. నిర్మాతగా అతను ఎంత బాగా చూసుకున్నాడో అర్థం చేసుకోవచ్చు. హీరోగా రూపేష్ చాలా చక్కగా నటించాడు. ఆకాంక్ష నాతో ఇంతకు ముందు నా కుమార్తెగా నటించింది. అర్చన.. 'లేడీస్ టైలర్' సినిమా అప్పటికే ఆమె మెచ్యూర్డ్ నటి. నన్ను వంశీ ఎంతో భయపెట్టేవాడు. అన్ని సంవత్సరాల క్రితం నటించిన మేము.. మళ్లీ ఇలా కలుసుకోవడం నిజంగా సంతోషంగా ఉంది. షష్టిపూర్తి ఒక మంచికథ. తెలుగు వారి సంప్రదాయం, సంస్కృతిని ఇష్టపడేవారు.. ఇలాంటి సినిమాలను ఎంకరేజ్ చేయాలని కోరుకుంటున్నాను. మన ఇళ్లలో ఏం ఉంటే సంతోషంగా ఉంటామనేది ఈ సినిమా చెబుతుంది.'' అని అన్నారు.



### హనీరోజ్‌పై లైంగిక వేధింపుల కేసులో

## బిజినెస్‌మ్యాన్ అరెస్ట్!

మలయాళ సినీ నటి హనీ రోజ్‌పై వేధింపుల కేసులో కేరళకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త బాబీ చెమ్మనూర్‌ను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అదుపులోకి తీసుకుంది. సామాజిక మాధ్యమాల్లో తనపై అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారని నటి హనీ రోజ్ చేసిన ఫిర్యాదు మేరకు ఆయనను అరెస్టు చేసినట్లు అధికారులు చెప్పారు. అతడిపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. వయనాడ్‌లో బాబీని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

ఇప్పుడు తనకెంతో ప్రశాంతంగా ఉందంటూ బాబీని అరెస్ట్‌పై హనీ రోజ్ స్పందించారు. ఈ కేసు విషయం గురించి ఇప్పటికే ముఖ్యమంత్రి పినరయి విజయన్ దృష్టికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం మాటిచ్చారని తెలిపారు.

కొంతకాలంగా సోషల్ మీడియాలో తనపై ఓ వ్యాపారవేత్త అసభ్యకర పోస్టులు పెడుతూ వేధింపులకు గురి చేస్తున్నారని హనీరోజ్ ఆరోపించారు. వ్యక్తిగతంగా అవమానించేలా కామెంట్లు పెడుతున్నారని ఆరోపిస్తూ ఎర్నాకుళం పోలీస్ స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు చేశారు. ఇప్పటికే 30మందిపై కేసు నమోదు చేసిన పోలీసులు షాజీ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. ఈ కేసును దర్యాప్తు చేయడానికి సిట్‌ను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా మంగళవారం మరోసారి తనను వేధించిన వ్యక్తి వివరాలు బయటపెడుతూ హనీరోజ్ ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు. ఆ వివరాలు మేరకు ప్రస్తుతం ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సిట్, వ్యాపారవేత్త బాబీని అదుపులోకి తీసుకుంది. నిందితుడు గతంలో కొన్ని కార్యక్రమాలకు తనను ఆహ్వానించాడని, కొన్ని కారణాల వల్ల వెళ్లలేకపోయినట్లు హనీ రోజ్ చెప్పారు. అందుకు ప్రతీకారంగా కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం ప్రారంభించాడని ఆవేదన వ్యక్తం చేశారు.

### పెళ్లి తర్వాత

## ప్రణీత అందాల విందు

చక్కటి అభినయం, క్యూట్ లుక్స్ తో ఉండే ప్రణీత టాలీవుడ్ సూపర్ హిట్ సినిమా పోకిరి కన్నడ రీమేక్ లో నటించి సూపర్ హిట్ అందుకుంది. ఆ తర్వాత కన్నడతో పాటు తెలుగు, తమిళ్ లో అనేక సినిమాల్లో నటించింది ప్రణీత సుభాష్.

ఏం పిల్లో.. ఏం పిల్లడో సినిమాతో 2010లో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ప్రణీతా.. ఆ తర్వాత అత్తారింటికి దారేది సినిమాతో ఫేమస్ అయ్యిందీ కన్నడ భామ. తర్వాత పాండవులు, పాండవులు తుమ్మెద, రభస, డైనమెట్, హలో గురు ప్రేమకోసమే.. తదితర చిత్రాల్లో నటించిందీ భామ. హంగామా 2 చిత్రంలో ఆమె నటన ఆమెకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. ఈ చిత్రం 2021లో విడుదలైంది. ప్రియదర్శన్ దర్శకత్వం వహించిన రొమాంటిక్ కామెడీ సినిమా ఇది. 2003 చిత్రం హంగామాకు సీక్వెల్ ఈ మూవీ. ప్రణీత వివాహం బెంగళూరుకు చెందిన వ్యాపారవేత్త నితిన్ రాజుతో 2021 మే 30న జరిగింది. ఆమె 2022 జూన్ 10న పండంటి ఆడశిశువుకు జన్మనిచ్చింది. ప్రస్తుతం ప్రణీత సోషల్ మీడియాలో బిజీగా గడుపుతోంది. ఫొటో షూట్స్ చేస్తోంది. తన అందాలు ఆరబోస్తూ.. ఇన్ స్టా వేదికగా అభిమానులను పలకరిస్తోంది.

ఇటీవల బ్లాక్ డ్రెస్ లో హొయలు పోతూ, సెక్సీ లుక్స్ తో హాట్ హాట్ గా ఫొటోస్ ను సోషల్ మీడియాలో షేర్ చేసింది ప్రణీత. ఈ ఫొటోలను చూసిన అభిమానులు బ్లాక్ డ్రెస్ వేసుకున్న బ్యూటీ సినిమాల్లోకి మరల ఎప్పుడు ని ఎంట్రీ అని కామెంట్స్ చేస్తున్నరు. పెళ్లి తర్వాత సినిమాలు దూరంగా ఉన్న ఈ కన్నడ భామా నితిన్ రాజ్ తో పెళ్లి లైఫ్ ను సక్సెస్ ఫుల్ గా లీడ్ చేస్తుంది. పెళ్ళి అయి పాపకు జన్మ నిచ్చిన ప్రణీత సినిమాల్లోకి రీఎంట్రీ ఇస్తుందేమో చూడాలి.

## రాచరికం

### ట్రైలర్ విడుదల

అప్సరా రాణి, విజయ్ శంకర్, వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కనున్న చిత్రం 'రాచరికం'. ఈశ్వర్ నిర్మాతగా చిల్ బ్రోస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ఈ మూవీని నిర్మించారు. సురేశ్ లంకలపల్లి, ఈశ్వర్ వాసె ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన కంటెంట్, పాటలు, పోస్టర్లతో అందరిలోనూ అంచనాలను పెంచింది. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ను స్టార్ డైరెక్టర్ మారుతి రిలీజ్ చేశారు.

ప్రస్తుతం ఈ ట్రైలర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ఇందులో అప్సరా రాణి, విజయ్ శంకర్, వరుణ్ సందేశ్ కనిపించిన తీరు, డిఫరెంట్ లుక్స్, నటించిన విధానం చాలా కొత్తగా ఉంది. విలేజ్ పొలిటికల్ రివేంజ్ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రం ట్రైలర్ చూస్తే రోమాలు నిక్కబొడుచుకుంటాయి. "రాచకొండ ఒక అడవి లాంటిదబ్బా.. ఈడ బలంతో పోరాడే పులులు, బలగంతో పోరాడే ఏనుగులు, ఎత్తుకు పై ఎత్తు వేసే గుంట నక్కలు, కాసుకుని కాటేసే విష సర్పాలు ఉంటాయి.. వాటి మధ్య జరిగే పోరులో రక్త పాతాలే తప్పా రక్త సంబంధాలు ఉండవు" అంటూ సాగిన ఈ ట్రైలర్ ఆద్యంతం అద్భుతంగా ఉంది. విజువల్స్, యాక్షన్, బీజీఎం ఇలా అన్నీ నెక్స్ట్ లెవెల్లో ఉన్నాయి.

మ్యూజిక్ డైరెక్టర్ వేంగి, ఆర్య సాయి కృష్ణ కెమెరా వర్క్, రామ్ ప్రసాద్ మాటలు ఈ ట్రైలర్ కి ప్లస్ అయ్యాయి. ఈ సినిమాను ఫిబ్రవరి 1న విడుదల చేయనున్నారు.

అప్సర రాణి, విజయ్ శంకర్, వరుణ్ సందేశ్, హైపర్ ఆది, రంగస్థలం మహేష్, విజయ రామరాజు, శ్రీకాంత్ అయ్యంగార్, మహబూబ్ బాష, రూపేష్ మర్రాపు, ప్రాచీ థాకర్, లత, ఈశ్వర్ తదితరులు నటిస్తున్నారు.




# డాకు మహారాజ్

## ఒక పూర్తి ప్యాకేజ్: కథానాయిక శ్రద్ధా శ్రీనాథ్

నందమూరి అభిమానులతో పాటు, తెలుగు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'డాకు మహారాజ్'. వరుస ఘన విజయాలతో దూసుకుపోతున్న గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు ఉన్నాయి. బ్లాక్ బస్టర్ దర్శకుడు బాబీ కొల్లి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో శ్రద్ధా శ్రీనాథ్, ప్రగ్యా జైస్వాల్ కథానాయికలు. సంక్రాంతి కానుకగా జనవరి 12న 'డాకు మహారాజ్' చిత్రం ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. ఈ క్రమంలో తాజాగా మీడియాతో ముచ్చటించిన కథానాయిక శ్రద్ధా శ్రీనాథ్, సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**బాలకృష్ణ గారి గురించి?**

**శ్రద్ధా శ్రీనాథ్ :** ఎన్నో ఏళ్ళ నుంచి సినీ పరిశ్రమలో ఉన్నాను, నేనొక బిగ్ స్టార్ ని అనే అహం బాలకృష్ణలో కొంచెం కూడా ఉండదు. సెట్స్ లో అందరితో సరదాగా ఉంటారు. తనకంటే చిన్నా పెద్దా అని చూడకుండా దర్శకుడికి ఆయన ఎంతో గౌరవం ఇస్తారు. సినిమా కోసం దర్శకుడు ఏం చెప్తే అది చేయడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు.

**ఈ సినిమాలో నటించడం ఎలా ఉంది?**

**శ్రద్ధా శ్రీనాథ్ :** నేను ఇప్పటివరకు కొన్ని విభిన్న సినిమాలు చేశాను. అయితే ఈ చిత్రం మాత్రం ఒక పూర్తి ప్యాకేజ్ లా ఉంది. ఇలాంటి చిత్రం నేను ఇప్పటి వరకు చేయలేదు. కామెడీ, యాక్షన్, ఎమోషన్ అన్నీ ఉంటాయి. పైగా బాలకృష్ణ సినిమా అంటే ఎక్కువ మంది ప్రేక్షకులకు నా ప్రతిభను చూపించే అవకాశం ఉంటుంది.

**మీ పాత్ర ఎలా ఉండబోతుంది?**

**శ్రద్ధా శ్రీనాథ్ :** నా పాత్ర పేరు నందిని. చాలా సాఫ్ట్ గా ఉంటుంది. ఎంతో ఓపిక ఉంటుంది. అదే సమయంలో ఎప్పుడూ మాట్లాడాలో స్పష్టంగా తెలుసు. నా పాత్రలో ఎంతో డెప్త్ ఉంటుంది. నటనకు కూడా ఎంతో ఆస్కారముంది.

**'డాకు మహారాజ్' మీ సినీ కెరీర్‌పై ఎలాంటి ప్రభావం చూపనుంది?**

**శ్రద్ధా శ్రీనాథ్ :** ఈ సినిమాపైనా, ఇందులో నేను పోషించిన నందిని పాత్ర పైనా ఎంతో నమ్మకంగా ఉన్నాను. నందిని పాత్రతో ప్రేక్షకులకు మరింత చేరువ కానున్నాను.

**ఈ సినిమా ప్రయాణంలో మీకు ఛాలెంజింగ్ గా అనిపించింది ఏంటి?**

**శ్రద్ధా శ్రీనాథ్ :** నటిగా ఈ సినిమా నుంచి ఎంతో నేర్చుకున్నాను. ముఖ్యంగా ఇందులో డైలాగ్ లు కరెక్ట్ మెజర్ లో ఉంటాయి. డబ్బింగ్ చెప్పడానికి ఎక్కువ సమయం తీసుకున్నాను. ప్రతి డైలాగ్ మీద ఎంతో కేర్ తీసుకొని డబ్బింగ్ చెప్పించారు.

**మీ పాత్ర పరంగా 'జెర్సీ', 'డాకు మహారాజ్' సినిమాల్లో ఏది బెస్ట్ అంటే ఏం చెప్తారు?**

**శ్రద్ధా శ్రీనాథ్ :** రెండూ వేటికవే ప్రత్యేకం. జెర్సీలో నేను పోషించిన సారా పాత్ర నా మనసుకి బాగా నచ్చిన పాత్ర. ప్రేక్షకులు కూడా ఎంతో ఆదరించారు. ఇప్పుడు డాకు మహారాజ్ లోని నందిని పాత్ర కూడా ప్రేక్షకులకు ఆ స్థాయిలో చేరువ అవుతుందనే నమ్మకం ఉంది.

**సితార ఎంటర్టైన్మెంట్స్ గురించి?**

**శ్రద్ధా శ్రీనాథ్ :** సితార ఎంటర్టైన్మెంట్స్ నాకు జెర్సీ వంటి మెమరబుల్ ఫిల్మ్ ని ఇచ్చింది. నాపై నమ్మకం ఉంచి, ఇప్పుడు 'డాకు మహారాజ్'లో మరో మంచి పాత్ర ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉంది. సితార ఎన్నో మంచి మంచి సినిమాలను నిర్మిస్తూ ఉంటుంది. అలాంటి బ్యానర్ లో సినిమా చేయడం ఎప్పుడూ గౌరవంగానే భావిస్తాను.



**దర్శకుడు బాబీ గురించి?**

**శ్రద్ధా శ్రీనాథ్ :** బాబీ ప్రతిభగల దర్శకుడు. సినిమా ఆయనకు ఎంతో పాషన్. అలాగే బాబీలో మంచి నటుడు కూడా ఉన్నాడు. అద్భుతమైన సూచనలు ఇస్తూ, నటీనటుల నుంచి మంచి నటనను రాబట్టుకుంటారు.

**మీకు ఎలాంటి సినిమాలు, పాత్రలు చేయాలని ఉంది ?**

**శ్రద్ధా శ్రీనాథ్ :** అన్ని రకాల సినిమాలు చేయాలని ఉంది. నిజ జీవితానికి దగ్గరగా ఉండే పాత్రలు పోషించడానికి ఎక్కువ ఇష్టపడతాను.

Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com